ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-11-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 282, పేజీలు : 10+4 వెల : 6.50



రాజస్థాన్‌లో అతిచిన్న పోలింగ్ బూత్: 35 మంది ఓటర్లు 5లో

పగిలిన తాటిపూడి పైప్‌లైన్.. గ్యాలన్ల మంచినీరు వృధా 6లో


## గ్రామీణ సహకార వ్యవస్థలో
# వినూత్న సంస్కరణలు



### పారదర్శకంగా సహకార సంఘాల నిర్వహణ
### కంప్యూటీకరణ, ఇంటర్నెట్ సదుపాయం: సీఎం జగన్

**విజయవాడ.నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ సహకార సంఘ వ్యవస్థలో వినూత్న మార్పులు రైతుల మన్ననలను అందుకుంటున్నాయని సీఎం జగన్ స్పష్టం చేసారు. వ్యవసాయరంగానికి ఉపకరించు రీతిలో సహకార రంగంలో అనేక సంస్కరణలు చేసామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ వ్యవసాయ పరపతి సంఘాలు, ఇతర సహకార వ్యవస్థలపై సీఎం ప్రజలకు ప్రత్యేకంగా సందేశం పంపారు. ఈ సందర్భంలో ఆయా సభల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు సీఎం సందేశాన్ని, రంగాల వారీగా చేపట్టిన అభివృద్ధిని వివరిస్తున్నారు. రైతులకు సహకార వ్యవస్థ ఆర్థికంగా వెన్నుదన్ను నిలవాలన్న సిఎం ఆకాంక్షకు అనుగుణంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల నుంచి జిల్లా కేంద్ర సహకారబ్యాంకుల వరకు అనేక నూతన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. గ్రామీణసహకార వ్యవస్థ పటిష్టానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ పెట్టింది. నష్టాల బాటలో ఉన్న సహకార సంఘాలను ఆర్థికంగా పరిపుష్టం చేస్తోంది. ఇప్పటికే గ్రామీణ సహకార వ్యవస్థల్లో పలు సంస్కరణలను తీసుకుని వచ్చింది. వాణిజ్య బ్యాంకుల తరహాలో సహకార బ్యాంకింగ్ రంగంలో కంప్యూటీకరణతో పాటుగా పూర్తి స్థాయిలో ఇంటర్నెట్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. నిర్వీర్యంగా మారిన గ్రామీణ సహకార వ్యవస్థకు పూర్వవైభవాన్ని తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అత్యంత

≫2

# రాజేష్‌ను హతమార్చే కుట్ర

### హైదరాబాద్‌లో ఎపి పోలీసులు రెక్కీ
### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య సంచలన వ్యాఖ్యలు




**అమరావతి, నవంబరు10, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్ష పార్టీ నాయకులను భౌతికంగా ఇబ్బందులు పెట్టడం లేదా భౌతికంగా లేకుండా చేయాలని పోలీసుల సహకారంతో జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్‌లో ఉన్న కిలారు రాజేష్‌పై కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు రెక్కీ నిర్వహించటాన్ని ఆయన తప్పుబట్టారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో రామయ్య మీడియాతో మాట్లాడుతూ పలు విషయాలను ప్రస్తావించారు. టిడిపి ముఖ్య నాయకులను పోలీసుల సహకారంతో అడ్డు తొలగించుకుని రాబోయే ఎన్నికల్లో గెలవాలని జగన్‌రెడ్డి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే మా పార్టీ ముఖ్యనాయకుడు కిలారు రాజేష్‌పై ఎపి పోలీసులు హైదరాబాద్‌లో రెక్కీ చేపట్టారని ధ్వజమెత్తారు. రెక్కీచేపట్టిన వారిలో కౌంటర్ ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులను హైదరాబాద్ పోలీసులు గుర్తించారని రామయ్య వెల్లడించారు. అతనితోపాటు ఉన్న మరోముగ్గురు ఎవరు? పులివెందుల రౌడీ బ్యాచా? లేక కిరాయి హంతకులా?వాళ్లు ఎవరో డిజిపి సమాధానం చెప్పాలన్నారు. మా పార్టీ నాయకుడు కిలారు రాజేష్‌ను వెంబడించి ఫొటోలు తీయాల్సిన అవసరం ఏమటని రామయ్య ప్రశ్నించారు. ముఖ్యనాయకులను అందరినీ చంపేసి, ఎన్నికలు చేసుకుంటారా? అంటూ నిలదీశారు. తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు కొందరు హైదరాబాద్‌లో ఉన్నారని, తరచూ వెళ్లి వచ్చే వారి కదలికలను గమనించటానికి ఎన్ని షాడో పార్టీలు వెంటాడుతున్నాయో ఎపి డిజిపి, సిఎం సమాధానం చెప్పాలన్నారు. మీకు ఏం హక్కు ఉందని, మా నాయకుల స్వేచ్ఛకు భంగం కల్గిస్తున్నారంటూ రామయ్య నిలదీశారు. ఇది రాజ్యాంగ విరుద్ధమే అవుతుందన్నారు. కిలారు రాజేష్‌ను చంపేయటానికి రెక్కీ నిర్వహించటం, కదలికలను గమనించటం వంటివి

≫2

## చంద్రబాబు స్కిల్‌స్కాం కేసు
# విచారణ 15కు వాయిదా

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో ఏపీ అసెంబ్లీలో విపక్షనేత చంద్రబాబు ప్రధాన బెయిల్ పిటిషన్ విచారణ ఈ నెల15కి వాయిదా పడింది. విచారణకు అదనపు ఏపీ హాజరు కాలేకపోతున్నట్లు సీఐడీ ప్రత్యేక పీపీ వివేకానంద కోర్టుకు తెలిపారు. ఈ అంశంలో సీఐడీ వాదనలు విన్పించడానికి మరింత సమయంగా అవసరమని ఆయన హైకోర్టును అభ్యర్థించారు. తొలుత విచారణను ఈనెల 22కి వాయిదావేయాలని ఏపీ హైకోర్టును ప్రత్యేక పీపీ వివేకానంద అభ్యర్థించగా హైకోర్టు అంగీకరించలేదు. మరో వారంపాటు గడువు పెంచాలంటే సాధ్యం కాదని స్పష్టం చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు ప్రస్తుతం నాలుగువారాల మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు. ఈ నెల 24వ తేదీతో ఈ బెయిల్ గడువు ముగుస్తుంది. ఇటీవలే చంద్రబాబు హైద రాబాద్ లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రిలో ఐవోఎల్ నేత్ర శస్త్ర చికిత్సను చేయించుకున్నారు. ప్రస్తుతం ఆయన అక్కడి తన నివాస గృహంలో



ఉన్నారు. మధ్యంతర బెయిల్ పిటిషన్ నిబంధనలను అనుసరించి ఆయన మీడియాతో రాజకీయాంశాలు మాట్లాడకూడదు.

≫2

# నిప్పుతో చెలగాటమా?

### బిల్లులలో గవర్నర్లు చేస్తున్న జాప్యంపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్య

**న్యూఢిల్లీ,నవంబరు10 :** పంజాబ్ ప్రభుత్వం, ఆ రాష్ట్ర గవర్నర్ మధ్య నెలకొన్న ప్రతిష్టంభన తీవ్ర ఆందోళన కలిగించే అంశమని భారత సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. అసెంబ్లీ తీర్మానించి పంపిన బిల్లులకు ఆమోదం తెలపడంలో గవర్నర్లు ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారంటూ కొన్నిరాష్ట్రాలు ఆరోపిస్తున్న తరుణంలో భారత సర్వోన్నత న్యాయస్థానం మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ విషయంలో పంజాబ్ ప్రభుత్వం, ఆరాష్ట్ర గవర్నర్‌మధ్య నెలకొన్న ప్రతిష్టంభన తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొంది. ఈ వ్యవహారంపై అసంతృప్తిగా ఉన్నామని తెలిపి ఈ క్రమంలో నిప్పుతో ఆడుతున్నారని పంజాబ్ గవర్నర్‌ను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించిన సుప్రీం ధర్మాసనం బిల్లును ఆలస్యం చేయవద్దని సూచించింది. అసెంబ్లీ తీర్మానించిన బిల్లుఉ గవర్నర్ వద్ద పెండింగులో ఉన్న అంశంపై పంజాబ్ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై భారత ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్

≫2



## అక్రమంగా నిర్బంధం
# హక్కుల ఉల్లంఘనే

### హైకోర్టు వ్యాఖ్య

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** అక్రమంగా నిర్బంధించడం మానవహక్కుల ఉల్లంఘనేనని నెల్లూరుజిల్లా వేదాయపాలెం సీఐ. ఎస్ఐలపై ఏపీ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. వేదాయపాలెంలో చీటింగ్ కేసును సంబంధించి వడ్లపల్లి విజయ్‌కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. అక్టోబరు 25న తీసుకెళ్ళి, నవంబరు 8న మధ్యాహ్నం కేసు నమోదు చేసారని విజయ్ భార్య హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసారు. నిందితుడు పోలీసుల అదుపులో ఉన్న ఫోటోను కుడా కోర్టుకు సమర్పించారు. భర్త ఆచూకీ చెప్పాలని రోజుల తరబడి పోలీసు స్టేషన్ చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు.

చీటింగ్ కేసులో అదుపులోకి తీసు కున్న వ్యక్తిని రోజుల తరబడి అ క్రమ నిర్బం దంలో ఎందుకు ఉంచాల్సి స వచ్చిందని ధర్మాసనం విచారణ సందర్భంగా ప్రశ్నించింది. భార్య,పిల్లలు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీసులపై చర్యలు,పరిహారం ఇప్పించేందుకు తగిన ఫోరాన్ని ఆశ్రయించాలని పిటిషనర్‌కు ధర్మాసనం వెసులుబాటు కల్పించింది.

### సిఐడి పిటిషన్‌పై విచారణ వాయిదా

రాజధాని ప్రాంతంలో అసైన్డ్ భూముల కేసులో సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టులో విచారణ వాయిదా పడింది. అసైన్డ్ భూముల కొనుగోలు వ్యవహారంలో అవతకవలు జరిగాయనే ఆరోపణలతో మాజీ మంత్రి నారాయణ సహా పలువురిపై సీఐడీ కేసు నమోదు చేసింది. ఆ కేసును కొట్టి వేయాలని కోరుతూ గతంలో నారాయణ క్వాష్ పిటిషన్ దాఖలు చేసారు. క్వాష్ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పును గతంలో రిజర్వు చేసింది. అయితే ఈ కేసులో తాజాగా మరో నలుగురిని నిందితులుగా చేర్చామని సీఐడీ హైకోర్టుఉ తెలిపింది. కేసును పూర్తి స్థాయిలో మళ్లీ విచారించాలని సీఐడీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కేసును పూర్తి స్థాయిలో మళ్లీ విచారించాలని సీఐడీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. నేడు సీఐడీ దాఖలు చేసిన వ్యాజ్యంపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం ఈ నెల 22కు వాయిదా వేసింది.

# ఆ రూ.10వేల కోట్లు ఎవరి జేబుల్లోకి?



### టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు తెలియకుండానే బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన ప్రభుత్వం
### పేదలైన లబ్దిదారులకే నేరుగా బ్యాంకు నోటీసులు
### తక్షణమే విచారణ జరపాలి: టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమ డిమాడ్

**అమరావతి, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** 2014-15 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం పేదలకు శాశ్వతంగా ఒక ఆస్తిని ఇవ్వాలనే సదుద్దేశ్యంతో వారి సొంతింటి కలను చంద్రబాబు నిజంచేస్తే, ఇపుడు జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల అధికారంలో ఉండి వారి కల్ని కలలుగానే ఉంచారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఆరోపించారు. టిడిపి హయాంలో షీర్ వాల్ టెక్నాలజీతో పేదలకోసం నిర్మించిన 3.13 లక్షల ఇళ్లను,జగన్‌రెడ్డి బ్యాంకుల్లో తనఖాపెట్టి అప్పులు తీసుకోవటం, ఆయన సిగ్గుమాలిన తనానికి నిదర్శనమన్నారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పేదలకు తెలియకుండా 10వేల కోట్ల రుణం తెచ్చిన జగన్‌రెడ్డి నిర్వాకంతో బ్యాంకులు లబ్దిదారులపై పడ్డాయన్నారు. చాలాచోట్ల లబ్దిదారులను ఎన్‌పిఏ జాబితాలో చేర్చాయన్నారు. 2014-19 మధ్యన టిడిపి ప్రభుత్వం నిర్మించిన ఇళ్లుదాదాపు 90శాతం వరకు పూర్తయ్యాయని, కొన్నిచోట్ల మొత్తం నిర్మాణమే పూర్తయిందన్నారు. అధికారంలోకి వచ్చా ఆ ఇళ్లకు తనపార్టీ రంగులేసి తానే కట్టించినట్టుగా జగన్‌రెడ్డి ప్రచారం చేసుకున్నారన్నారు. చంద్రబాబు పేదలకోసం నిర్మించిన టిడ్కో ఇళ్లను వారికి కేటాయించకుండా, 30లక్షల ఇళ్లపట్టాలు పేదలకు పంచుతున్నట్టునాటకాలాడిన జగన్‌రెడ్డి అతని ప్రభుత్వం రూ.7వేల కోట్లు కొట్టేసిందన్నారు. చాలీ చాలని ఇంటి జాగాలు, నివాసయోగ్యంకాని ప్రాంతాల్లో పేదలకు ఇచ్చి, వారిని ఉద్ధరించినట్టు జగన్‌రెడ్డి, అతని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందని అన్నారు. టిడిపి ప్రభుత్వం గతంలో పేదలకోసం కట్టించిన ఇళ్లను వారికి ఇవ్వని జగన్‌రెడ్డి,ఆ ఇళ్లను బ్యాంకుల్లో తాకట్టుపెట్టి, లబ్దిదారులకే తెలియకుండా రూ.10వేల కోట్లు రుణం తీసుకొచ్చారని అన్నారు. రుణం పొందటం కోసం లబ్దిదారులకు ఇళ్లు ఇస్తున్నామని, వాటికి సంబంధించి కొద్దోగొప్పో పనులు పూర్తి చేయాల్సి ఉందని, బ్యాంకులకు చెప్పి జగన్ ప్రభుత్వం రుణాలు పొందిందని తెలిపారు. అలా తీసుకున్న రుణాలకు ఈ ప్రభుత్వం రెండేళ్ల కాల పరిమితి అడిగిందన్నారు. రెండేళ్లు అయినా బ్యాంకుల్లోఅప్పు తీసుకున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం పూర్తిచేయలేదని ధ్వజమెత్తారు.. దీంతో బ్యాంకులు నేరుగా లబ్దిదారులకే నోటీసులు పంపాయన్నారు.. అంతటితో ఆగ కుండా చివరకు ఇళ్ల లబ్దిదారులకు మరే బ్యాంకులో రుణం పుట్ట కుండా వారిని ఎన్‌పిఏ (నాన్ పెర్ఫామెన్స్ అకౌంట్స్) జాబితాలో చేర్చాయన్నారు. బ్యాంకుల నుంచి ఒత్తిడి రావటం , ఇళ్లు వేలం వేస్తామని చెప్పటంతో రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల లబ్దిదారులు లబోదిబోమంటున్నారని బొండా పేర్కొన్నారు. బ్యాంకులు ఎన్‌పిఎలుగా ప్రకటించిన పేదల్ని తిరిగి రెగ్యులర్ స్టేటస్‌లోపెట్టేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.. రాష్ట్రంలో జరుగుతున్న జగనన్న కాలనీల నిర్మాణంపై తక్షణమే విచారణ జరిపించాలని, టిడిపి ప్రభుత్వంలో అసంపూర్తిగా నిలిచిపోయిన టిడ్కో ఇళ్లను వెంటనే పూర్తి చేసి వెంటనే అర్హులకు కేటాయించాలని సిఎంను డిమాండ్ చేస్తున్నామని అన్నారు

**వన్‌టైమ్ సెటిల్‌మెంట్ స్కీమ్ పేరుతో 15,20 ఏళ్లక్రితం పేదలకు ప్రభుత్వాలిచ్చిన ఇళ్ల లబ్దిదారుల నుంచి కూడ డబ్బులు గుంజేశారు:** టిడిపి ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చి ఉంటే. పేదలకోసం గతంలో నిర్మించిన 3.13 లక్షల ఇళ్లకు తోడు రాష్ట్రంలోని ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చేదని తెలిపారు. నేడు బ్యాంకుల వారు పేదలపై పడి తీసుకున్న రుణం చెల్లించాలని అడిగే పరిస్థితి కూడ ఉండేది కాదనానరు. గతంలో టిడిపి ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఇళ్లతో పాటు, అంతకు ముందు ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వాలు 15,20 ఏళ్లక్రితం పేదలకు ఇచ్చిన ఇళ్లపై కూడ జగన్‌రెడ్డి ప్రభుత్వం వన్‌టైమ్ సెటిల్‌మెంట్ స్కీమ్ కింద ప్రజల నుంచి డబ్బులు వసూలుచేసింద న్నారు. అదో రకమైన దోపిడీకి పాల్పడిందని విమర్శించారు. ఆ దోపిడీపై ప్రతిపక్షాలు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయటంతో సెంటు పట్టాల పేరుతో పేద లకు ఇళ్లస్థలాలు ఇచ్చి ఊళ్లకు ఊళ్లే నిర్మిస్తున్నట్టు జగన్ ప్రభుత్వం డబ్బాలుకొట్టుకుందన్నారు. చివరకు నాలుగేళ్ల 8 నెలల పాలనలో జగన్‌రెడ్డి, అతని చేతగానిప్రభుత్వం సాధించిన ఘనత ఏమిటంటే పేదల ఇళ్లను వారికే తెలియకుండా తాకట్టుపెట్టి బ్యాంకులు రుణాలు పొందటమే జరిగిందన్నారు. రాష్ట్రాన్ని లూఠీ చేసిన జగన్‌రెడ్డి మరలా సిఎం కావటానికి ప్రభుత్వ సొమ్ముతో 'వై ఎపీ నీడ్స్ జగన్' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అయితే,ప్రజలంతా ముక్తకంఠంతో 'ఎపి హేట్స్ జగన్' అని అంటున్నారన్నారు. టిడ్కో ఇళ్ల లబ్దిదారులకు తెలియకుండా ఇళ్లు తాకట్టుపెట్టి తీసుకొచ్చిన రూ.10వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో సిఎం సమాధానం చెప్పాలన్నారు. జగనన్న కాలనీల ముసుగులో పేదలకు కేటాయించిన సెంటు పట్టా తూతూమంత్రంగా జరుగుతున్న ఇళ్ల నిర్మాణం అంతా ఈ ప్రభుత్వ అవినీతిలో భాగంగా జరిగిందేనన్నారు. గత ప్రభుత్వం పేదలకోసం నిర్మించిన ఇళ్లకు నేడు బ్యాంకు అధికారులకు నోటీసులివ్వటం కూడ జగన్‌రెడ్డి అవినీతిలో భాగమే అని అన్నారు. ప్రజలు ఇప్పటికైనా గ్రహించాలని బొండా విజ్ఞప్తి చేశారు.

## బాణా సంచా విక్రయాలపై నిఘా
# అనుమతిలేని కేంద్రాలపై చర్యలు: డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** దీపావళి పండుగ రోజులను దృష్టిలో ఉంచుకుని అనుమతిలేని బాణాసంచా విక్రయ, తయారీ కేంద్రాలపై పూర్తి స్థాయిలో పోలీసు నిఘాను పెట్టాలని ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా ఏస్పీలు,పోలీసు కమిషనర్ లకు ఆయన శుక్రవారం కీలకాదేశాలు జారీ చేసారు. పండుగను ప్రశాంతంగా జరుపుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గతంలో దీపావళి సందర్భంగా జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది బాణా సంచా దుకాణాల నిర్వాహకులు,తయారీ దారులతో సమావేశాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు, ఎవరైనా అనుమతి లేకుండా బాణా సంచా/టపాసులను ఇళ్ళలో,షాపులలో జన సముదాయాల మధ్య గిడ్డంగుల్లో అనుమతి లేకుండా నిల్వ చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు,లెసెన్సు లేకుండా అనధికార విక్రయాలను జరిపినా చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులు ఉండి. నియమనిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. గోదావరి జిల్లాలో స్దానికంగా లభించేఏ దీపావళి మందు గుండు సామాగ్రి తయారీ,నిల్వ గిడ్డంగులు అమ్మకాలు జరిగే ప్రదేశాలపైన ఇప్పటికే నిఘా ఏర్పాటు చేయడంతో పాటు ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా అక్రమంగా మందు గుండు సామాగ్రి తయారు చేసినా, విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే డైయిల్ 100/112కిగాని, దగ్గరలోని స్దానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఇక రాష్ట్రంలో మందు గుండు సామాగ్రి నిల్వకు 239 గిడ్డంగులకు లైసెన్సులు జారీ చేసినట్లు తెలిపారు. 3856 మందు గుండు సామానుల విక్రయశాలలకు అనుమతినిచ్చామన్నారు. ఇప్పటి వరక లైసెన్సులు పొంది నిబంధనలు అతిక్రమించిన కాకినాడకు చెందిన ఇద్దరిపైన, నంద్యాలలో ఒకరిపైన కేసులు నమోదు చేసామన్నారు.

ఇప్పటి వరకు రాష్ట్ర వా ్యప్తంగా అక్రమంగా బాణా సంచా నిల్వ చేసిన,తయారీ, విక్రయాలకు సంబంధించి 44 ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సం దర్భంగా 60 కేసులు నమోదు చేసామన్నారు. గతంలో జరిగిన ఘటనల్లో ప్రమేయం ఉన్న వ్యక్తులను గుర్తించి ఇప్పటి వరకు 1223 మందిన బైండోవర్ చేయడంతో పాటుగా, 429మందికి నోటీసులు ఇచ్చామన్నారు. ఇప్పటి వరకు రూ. 42,36,400ల విలువైన మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. దీపావళి టపాసుల విక్రయానికి సంబంధించి అధికారులు సూచించిన సమయాల్లోనే అమ్మకాలు జరపాలన్నారు. సాయంత్రం ఐదుగంటలు దాటిన తరువాత బాణా సంచా విక్రయాలు జరిపితే చర్యలు తప్పవన్నారు,అగ్నిమాపక దళ సిబ్బంది ఎక్కడిక్కడ అప్రమత్తంగా ఉండాలన్నారు.






శుక్రవారం బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా కామేశ్వరరావు ప్రమాణ స్వీకార సభలో మాట్లాడుతున్న మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్

## బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా పేరి కామేశ్వరరావు నియామకం

**విజయవాడ, నవంబర్ 10, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్‌గా పేరి కామేశ్వరరావును నియమించారు. గొల్లపూడిలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ భవనంలో శుక్రవారం పేరి కామేశ్వరరావు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా అర్చకులు, పరిచారికలను ఆశ్చర్యపరిచే విధంగా బ్రాహ్మణ సామాజిక వర్గ అభివృద్ధికి నిధులు కేటాయించారన్నారు. కార్యక్రమానికి అతిథులుగా ప్లానింగ్ కమిషన్ చైర్మన్ మరియు సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మంత్రులు పినిపె విశ్వరూప్, జోగి రమేష్, చెల్లుబోయిన వేణుగోపాల్, 33వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణి మూర్తి, విఆర్వో ఉద్యోగసంఘ నాయకుడు వాస దివాకర్ తదితర పార్టీ శ్రేణులు, అధికారులు పాల్గొన్నారు.



శుక్రవారం డెహ్రాడూన్‌లో ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీసు కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# వినూత్న సంస్కరణలు

≫ప్రాధాన్యత కూడుకున్నదని సీఎం భావిస్తున్నారు.ఈ క్రమంలో పెట్టుబడి అవసరాలతో పాటుగా ఆర్థికంగా సమృద్ధి సాధించే దిశలో సహకార వ్యవస్థను తీర్చిదిద్దుతుంది.సహకార వ్యవస్థ, ఏపీ సమాచార,పౌరసంబంధాల వర్గాల సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు సహకార సంఘాలకు సంబంధించి పలు మార్గదర్శకాలు జారీ చేసారు.సహకార వ్యవస్థ సంబంధించి సీఎం జగన్ అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు.సహకార సంఘాలు పంట రుణాలకు మాత్రమే పరిమితమయ్యే స్థితి నుంచి అన్ని రకాల అడ్వాన్సులు ఇచ్చే దిశకు తీసుకుని రావాలన్నారు. కోపరేటివ్ వ్యవస్థలో వోటు చేసుకున్న అవినీతి,అలసత్వంవంటి పరిస్థితుల్లో పూర్తి మార్పును తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.గత ప్రభుత్వాలు తమ ప్రయోజనాల కోసం సహకార వ్యవస్థను బలహీన పర్చిందన్నారు.మన ప్రభుత్వం ఈ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తోంది.ఆప్కాబ్‌ను రైతులకు అత్యంత ప్రయోజనం కలిగించే దిశలో పటిష్ట పరచాలన్నారు.లాభాల్లో ఉన్న జిల్లా సహకార బ్యాంకులు అనుసరిస్తున్న విధానాలపై సహ్యాల్లో వున్న డీసీసీబీలకు అవగాహన కలిగించాలన్నారు. బ్యాంకింగ్ రంగంపై రైతులకుండి వచ్చే ఫిర్యాదులు, సలహాలు,సూచనలు కూడా స్వీకరించి దానిపై తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు.ఆర్బీకెల్లో కియోస్కులను సమర్థవంతంగా వాడుకోవాలన్నారు.బ్యాంకింగ్ కార్యకలాపాల్లో కియోస్కుల ద్వారా అప్‌లోడ్ చేసే సదుపాయకుండా ఉండాలన్నారు. రైతులకు సంబంధించి డాక్యుమెంట్లను కియోస్కుల ద్వారా అప్‌లోడ్ చేసే సదుపాయకుండా ఉండాలన్నారు.అందుకు అనుగుణంగా కియోస్కుల్లో మార్పులు,చేర్పులు చేయాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో విప్లవాత్మక మార్పు దిశగా ప్రభుత్వ తీసుకువస్తున్న సంస్కరణల్లో భాగంగా మల్టీ పర్పస్ సెంటర్ల నిర్మాణంపైన సీఎం జగన్ తన సందేశంలో ప్రస్తావిస్తూ గిడ్డంగుల నిర్మాణం వేగవంతంగా జరుగుతుందన్నారు, నిర్మిత వ్యవధిలో నిర్మాణాలు పూర్తికి కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు.ప్రతి ఆర్బీకే పరిధిలోను మల్టీపర్పస్ సెంటర్లు ఏర్పాటు కావాలన్నారు.వీటిలో గిడ్డంగులు,డ్రైయింగ్ యార్డులు,కోల్డురూమ్‌లు,వంటల స్వీకరణ కేంద్రాలు,ఇతర వ్యవసాయ పరికరాలు,సామాగ్రి ఉండాలన్నారు.పాలవెల్లువ కార్యక్రమం రైతాంగ ప్రయోజనానికి ఉద్దేశించిందన్నారు.వ్యవసాయంలో అంతర్భాగంగానే పాడిపరిశ్రమను గుర్తించాలన్నారు. సహకార బ్యాంకింగ్ రంగాల్లోను,సంఘాల్లోను పాతుకుని పోయిన అవినీతిని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమగ్రమైన బ్యాంకు సేవల కోసం ఆప్కాబ్, డీసీసీబీలనుంచి పీఏసీఎస్‌ల వరకు కంప్యూటీకరణ చేయాలన్నారు.మల్టీ పర్పస్ కేంద్రాల్లో నిర్దేశిత సేవల కోసం రూ.12వేలకోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.సహకార రంగం పునర్ వ్యవస్థీకరణపైన, పాలవెల్లువ,రైతుభరోసా కేంద్రాల పరిధిలో మల్టీపర్పస్ కేంద్రాలపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలోడీసీసీబీ (జిల్లా కేంద్ర సహకారబ్యాంకులు) సమర్థత పెరగాలన్నారు.మంచి యాజమాన్య పద్ధతులు రావాలన్నారు.పీఏసీఎస్‌లలో నిర్దిష్ట సమయంలోగా కంప్యూటీకరణ చేయాలన్నారు. ఇందుకు వీలుగా కంప్యూటీకరణకు ప్రణాళికను రూపొందించాలన్నారు,వచ్చే ఆర్థిక సంవత్సరంలోగా స్థిరీకరణ చేయాలన్నారు.డక్కర్ కర్మాగారాల్లో ఇథనాల్ ఉత్పత్తిపై దృష్టి సారించాలన్నారు. బ్యాంకింగ్ రంగంలో వాణిజ్యబ్యాంకులు పోటీని తట్టుకునే స్థితిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, సహకార సంఘాలుండాలన్నారు. నాణ్యమైన రుణ సదుపాయం ఉంటే బ్యాంకులు బాగా వృద్ధి చెందుతాయన్నారు.మంచి ఎస్టీటేబుల ద్వారా పాటించే విధంగా చర్యలు తీసుకున్నాం,.డీసీసీబీలు ఆర్థిక పరిపుష్టంగా ఉండటంతో పాటుగా తగిన రీతిలో అడ్వాన్సులు ఇవ్వాలి,.రాబట్టుకునే దిశలో చర్యలు చేపట్టాలి.డీసీసీబీలు పటిష్టంగా ఉంటే, రైతులు మేలు పొందుతున్నారన్నారు.రుణాలపై కల్తీతమైన భద్రత ఉన్నందున మంచి మేలు జరుగు తుంది. డీసీసీబీలు లాభాల బాట పట్టేలా కార్యచరణ చేసాం.బంగారంపై రుణాలపై కచ్చితంగా సహకార బ్యాంకుల్లో భద్రత ఉంటుందనే నమ్మకం రైతుల్లో ఉండేవిధంగా చర్యలు చేపట్టాం.రైతులు,సహకార బ్యాంకులు పరస్పరం సమన్వయంతో వ్యవహరించే విధంగా చర్యలు చేపట్టాం.రైతులు సహకార బ్యాంకులను ఓన్‌చేసుకుంటే అవి లాభాలు సాధిస్తాయన్నారు,రైతులకు మంచి అండగా ఉంటాయన్నారు.బంగారం రుణాలు తీసుకునే లోన్లను వ్యవసాయ అవసరాలకు తీసుకునే రైతులకు సహకార బ్యాంకులు ఇవ్వాలన్నారు.తక్కువ వడ్డీకి బంగారు రుణాలు,గ్యారంటీ ఇస్తే రైతులు తమ ఇళ్లకు అందుబాటులో ఉండే సహకార బ్యాంకులనే వినియోగించుకుంటారన్నారు. వ్యవసాయ రంగంలో మనం విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.వీటి ద్వారా రైతులకు గతంలో ఎన్నడు లేనిరీతిలో ప్రయోజనం జరుగుతుందన్నారు.

## చంద్రబాబు స్కిల్‌స్కాం కేసు విచారణ 15కు వాయిదా

≫తనపై స్కామ్ అభి యోగంపైన వ్యాఖ్యానించకూడదు.ఆయన ఈ కేసులో పూర్తిస్థాయి బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్‌పై వచ్చే బుధవారానికి కోర్టు వాయిదా వేసింది

**ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబుపై పిటి వారెంట్‌పై విచారణ డిసెంబర్1వతేదికి వాయిదా:** ఏపీ ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబుపై సీఐడీ దాఖలు చేసిన పిటి వారెంట్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణను డిసెంబర్1వతేదికి వాయిదా వేసింది. శుక్రవారం ఈ కేసుపై సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది.దీనిపై శుక్రవారం విచారణ జరిగింది.ఏసీబీ కోర్టులో విచారణ సందర్భంగా ఈ కేసులో ఈ నెల 30వ తేది వరకు చంద్రబాబును అరెస్ట్ చేయవద్దని సుప్రీం కోర్టు ఇటీవల ఆదేశించిన విషయాన్ని బాబు న్యాయవాదులు ప్రస్తావనకు తీసుకుని వచ్చారు. సీఐడీ తరపు న్యాయవాదులు సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరిస్తామని స్పష్టం చేసారు.

**స్కిల్ కేసులో ఏపీ హైకోర్టును ఆశ్రయించిన లోకేష్ సన్నిహితుడు కిలారు రాజేష్:** స్కిల్‌స్కామ్ కేసులో టీడీపీ నేత నారా లోకేష్ సన్నిహితుడు కిలారు రాజేష్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. స్కిల్ స్కామ్‌లో సీఐడీ అధికారులు తనకు సెక్షన్ 160 కింద నోటీసులు ఇవ్వారని రాజేష్ ఆరోపిస్తూ హైకోర్టులో తన న్యాయవాదుల ద్వారా పిటిషన్ దాఖలు చేసారు.విచారణ పేరుతో తనను సీఐడీ బెదిరించిందని ఆరోపించారు. శుక్రవారం ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది.ఈ సందర్భంగా స్కిల్ కేసులో కిలారు రాజేష్‌ను ఎక్కడా నిందితునిగా పేర్కొనలేదని సీఐడీ తరపు న్యాయవాదులు న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్లారు.రాజేష్ అభియోగాలను ఖండించారు. హైకోర్టులో ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు సీఐడీని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల17కు వాయిదా వేసింది.


# నిప్పుతో చెలగాటమా?

≫ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం మరోసారి విచారించింది. ఎన్నో ఏళ్లుగా మనదేశం సంప్రదాయాల ప్రకారం నడుస్తోంది. వాటిని అనుసరించాల్సిన అవసరం ఉంది. అని సుప్రీం ధర్మాసనం అభిప్రాయ డింది. ఈ సందర్భంగా బిల్లులకు ఆమోదం తెలపకపోవడంపై పంజాబ్ గవర్నర్‌ను ఉద్దేశిస్తూ మీరు నిప్పుతో ఆడుతున్నారంటూ వ్యాఖ్యానించింది. అంతేకాకుండా అసెంబ్లీ సమావేశం రాజ్యాంగ విరుద్ధమని గవర్నర్ పేర్కొనడాన్ని తప్పుపట్టింది. ఇదే సమయంలో ప్రొరోగ్ చేయకుండా అసెంబ్లీ ఎందుకు వాయిదా వేశారంటూ పంజాబ్ ప్రభుత్వాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. ఇదిలా ఉంటే, బిల్లు పెండింగ్ విషయంపై ఇటీవల జరిగిన వాదనలు సమయంలో గవర్నర్ జాప్యంపై సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులం కాదనే వాస్తవాన్ని గవర్నర్లు విస్మరించరాదని న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయంపై గవర్నర్లు తమ పనితీరుపై చిన్నపాటి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం కనిపిస్తోందని అభిప్రాయపడింది. గవర్నర్ల తీరుపై అసంతృప్తిని వ్యక్తంచేస్తూ వ్యాఖ్యానించింది.

| SINGAM KUIL ORANGE FRIDAY DrawDate on:10/11/23 | | ROSA DEAR GOLD FRIDAY DrawDate on:10/11/23 | |
|---|---|---|---|
| DAY - SINGAM SERIES Dr No:212 | DAY - KUIL SERIES Dr No:212 | DAY - ROSA SERIES Dr No:212 | DAY - DEAR SERIES Dr No:212 |
| 1st Prize Rs.100000/- 621948 | 1st Prize Rs.100000/- 334455 | 1st Prize Rs.100000/- 272630 | 1st Prize Rs.100000/- 957712 |
| 2nd Prize Rs.7000/- 51892 | 2nd Prize Rs.7000/- 35112 | 2nd Prize Rs.7000/- 87665 | 2nd Prize Rs.7000/- 06238 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09930 16485 31330 35751 38074 | 11368 13588 13875 23747 56522 | 11046 14997 16561 26726 38494 | 16514 29435 42409 49461 54751 |
| 43882 67806 74568 76860 82890 | 59299 67202 87962 96775 97986 | 43565 48760 50249 58394 96660 | 61974 70380 79398 80258 92241 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0678 0843 2520 2593 3819 4717 7004 | 1304 2154 2363 3219 3491 5461 5838 | 0485 0669 2359 3437 4152 4495 4580 | 0006 0893 1939 4561 5370 6886 7936 |
| 7605 8000 8084 | 7228 9282 9366 | 4725 5885 8615 | 8094 8395 9480 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0217 1818 4950 5645 5973 6647 6669 | 0584 2706 2891 3434 6002 6098 6872 | 2089 2151 2646 3454 4767 5180 8115 | 0652 1839 2213 3547 3659 5729 7016 |
| 6873 8423 9612 | 7528 8736 9230 | 8189 8196 9101 | 8361 8517 9175 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0137 1887 2853 4123 5444 7304 8839 | 0014 1167 2649 4302 5824 6796 8966 | 0325 2324 3567 4942 6960 8005 9349 | 0004 1197 2705 3999 5483 6890 8615 |
| 0218 1989 2869 4180 5488 7512 8894 | 0069 1179 2655 4324 5827 6862 9035 | 0524 2368 3580 5100 7173 8246 9419 | 0031 1363 2791 4083 5513 7013 8633 |
| 0281 2003 2986 4209 5596 7719 9009 | 0101 1354 2738 4466 5840 6890 9083 | 0813 2452 3592 5171 7182 8268 9499 | 0130 1639 3142 4220 5543 7122 9372 |
| 0331 2009 3002 4516 5776 7886 9366 | 0114 1717 2744 4656 5877 6960 9114 | 0824 2477 3607 5183 7226 8410 9532 | 0209 1927 3245 4248 5759 7209 9407 |
| 0774 2014 3014 4646 5793 7902 9513 | 0138 1723 3436 5027 6061 7020 9197 | 1227 2523 3824 5266 7289 8413 9550 | 0312 1975 3363 4272 5861 7244 9436 |
| 0799 2275 3237 4747 5797 7984 9521 | 0247 1867 3455 5128 6156 7282 9210 | 1233 2656 4008 5375 7320 8497 9627 | 0322 2015 3364 4469 5905 7337 9573 |
| 1157 2292 3341 4759 6004 8136 9752 | 0263 2006 3558 5185 6303 7615 9374 | 1287 2705 4034 5590 7335 8526 9708 | 0422 2037 3403 4494 5941 7472 9621 |
| 1333 2300 3378 4843 6090 8150 9802 | 0634 2028 3623 5214 6405 7869 9411 | 1632 2996 4066 5670 7367 8543 9840 | 0518 2072 3419 4496 5946 7524 9641 |
| 1428 2313 3384 4853 6134 8310 9956 | 0683 2062 3690 5231 6414 7908 9671 | 1636 3137 4174 5703 7401 8898 9841 | 0645 2085 3421 4580 6182 7706 9713 |
| 1523 2395 3488 5023 6160 8528 9966 | 0947 2207 3839 5328 6719 8006 9906 | 1678 3162 4247 5707 7416 9023 9902 | 0737 2442 3617 4642 6287 7828 9847 |
| 1583 2539 3503 5169 6317 8548 | 0990 2224 4009 5340 6743 8358 | 1739 3239 4474 6244 7446 9128 | 0924 2522 3773 4724 6412 7840 |
| 1774 2541 3817 5189 6476 8664 | 1056 2287 4045 5495 6764 8399 | 1806 3307 4690 6523 7457 9152 | 0983 2547 3779 4876 6440 7930 |
| 1824 2688 3836 5272 6713 8760 | 1063 2357 4107 5535 6769 8457 | 2003 3332 4697 6604 7633 9155 | 1008 2590 3855 5079 6488 8064 |
| 1826 2808 3868 5358 6984 8811 | 1092 2435 4119 5681 6776 8580 | 2163 3404 4756 6605 7859 9177 | 1103 2595 3862 5183 6533 8111 |
| 1838 2824 3931 5406 7261 8814 | 1152 2499 4275 5813 6788 8851 | 2301 3510 4812 6641 7958 9192 | 1149 2701 3938 5286 6851 8413 |

| THANGAM VAIRAM CHARM FRIDAY DrawDate on:10/11/23 | | NALLANERAM MANI CHARM FRIDAY DrawDate on:10/11/23 | |
|---|---|---|---|
| DAY - THANGAM SERIES Dr No:212 | DAY - VAIRAM SERIES Dr No:71 | DAY - NALLANERAM SERIES Dr No:212 | DAY - MANI SERIES Dr No:71 |
| 1st Prize Rs.100000/- 591201 | 1st Prize Rs.50000/- 386156 | 1st Prize Rs.50000/- 413605 | 1st Prize Rs.50000/- 153529 |
| 2nd Prize Rs.7000/- 81622 | 2nd Prize Rs.7000/- 06473 | 2nd Prize Rs.7000/- 77101 | 2nd Prize Rs.7000/- 96608 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12629 48308 59253 62050 62560 | 14679 38707 40931 46321 52592 | 08034 24682 30319 42081 60831 | 03804 19414 26938 28456 28623 |
| 67089 69694 76749 79110 96916 | 57688 58435 71731 82982 88369 | 61410 68370 72569 85758 95232 | 34960 52364 57348 88840 96548 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0224 0767 1867 2371 3897 3900 7141 | 0077 0526 0872 0933 1005 4345 7250 | 0983 1261 2814 4022 6453 7013 7018 | 0270 1476 3931 5218 6351 6657 7192 |
| 7292 9618 9960 | 8442 8999 9113 | 7291 7718 9832 | 7324 9466 9752 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0040 0926 1161 1800 2239 4306 5337 | 1658 2904 3193 3987 4216 4922 5668 | 0242 0349 2797 4231 4891 7420 8187 | 0460 0998 1041 1915 2788 3408 4186 |
| 5409 6268 6463 | 6322 8394 8480 | 8936 8954 9483 | 4246 5073 8516 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0046 1785 2990 4230 5828 7162 9070 | 0035 1812 2795 3915 5230 7953 9197 | 0016 1397 3325 5329 6427 8151 9485 | 0121 0867 2924 4817 6555 8109 9415 |
| 0058 1848 3122 4382 5837 7333 9127 | 0141 1815 3019 3955 5422 8164 9198 | 0274 1481 3376 5353 6564 8193 9500 | 0136 0912 2937 4941 6745 8113 9467 |
| 0237 1933 3123 4563 5932 7814 9130 | 0143 1818 3048 4010 5505 8223 9276 | 0573 1513 3718 5413 6805 8290 9631 | 0162 1034 3197 5036 6891 8268 9683 |
| 0373 2076 3135 4629 6048 7825 9421 | 0230 1959 3073 4229 5899 8225 9478 | 0590 1569 3810 5472 6916 8521 9672 | 0168 1084 3358 5250 6896 8342 9747 |
| 0500 2116 3248 4661 6051 7839 9461 | 0289 2002 3127 4310 6054 8236 9521 | 0653 1651 4567 5494 6953 8694 9704 | 0173 1154 3683 5299 6906 8346 9764 |
| 0658 2134 3312 4741 6196 7901 9518 | 0376 2003 3280 4463 6235 8265 9527 | 0782 1913 4581 5527 6966 8804 9728 | 0186 1300 3884 5503 7008 8359 9836 |
| 0705 2188 3414 4971 6333 7927 9606 | 0412 2026 3284 4678 6308 8336 9570 | 0828 2207 4822 5581 7003 8805 9767 | 0408 1339 4192 5759 7064 8766 9915 |
| 0832 2431 3465 5375 6386 8173 9656 | 0572 2111 3369 4684 6348 8469 9644 | 0846 2259 5077 5634 7072 8819 9780 | 0418 1396 4256 5943 7067 8809 9972 |
| 0864 2602 3596 5380 6390 8205 9897 | 0627 2186 3407 4700 6612 8636 9645 | 0847 2422 5109 5663 7520 8865 9954 | 0458 1444 4397 6077 7100 9088 9996 |
| 0873 2710 3612 5441 6583 8312 9976 | 1137 2263 3410 4750 6875 8776 9960 | 0894 2671 5212 5674 7652 8905 9957 | 0471 1594 4454 6082 7529 9148 9999 |
| 0883 2716 3754 5505 6694 8513 | 1151 2317 3503 4805 7394 8875 | 0974 2677 5221 6079 7714 8974 | 0481 1669 4461 6093 7562 9208 |
| 1135 2845 3875 5596 6815 8700 | 1214 2362 3557 4845 7568 8901 | 1096 2856 5239 6094 7863 8977 | 0540 1893 4536 6483 7714 9228 |
| 1232 2922 3949 5641 6880 8712 | 1284 2365 3594 4887 7641 8945 | 1196 2963 5251 6112 7899 8998 | 0636 1973 4666 6487 7794 9282 |
| 1349 2935 3959 5667 6989 8829 | 1370 2404 3636 5131 7786 9127 | 1212 3016 5281 6144 7909 9088 | 0810 2435 4702 6523 7821 9330 |
| 1586 2944 4191 5744 7114 8843 | 1385 2446 3735 5140 7921 9156 | 1368 3030 5314 6223 8000 9142 | 0861 2910 4751 6547 8070 9390 |

| KUMARAN VISHNU STORM FRIDAY DrawDate on:10/11/23 | | SWARNALAXMI LION DIAMOND FRIDAY DrawDate on:10/11/23 | |
|---|---|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:212 | DAY - VISHNU SERIES Dr No:212 | SWARNALAXMI SERIES Dr No:212 | DAY - LION SERIES Dr No:71 |
| 1st Prize Rs.50000/- 524764 | 1st Prize Rs.50000/- 574323 | 1st Prize Rs.50000/- 843467 | 1st Prize Rs.50000/- 742827 |
| 2nd Prize Rs.7000/- 79318 | 2nd Prize Rs.7000/- 54236 | 2nd Prize Rs.7000/- 65442 | 2nd Prize Rs.7000/- 31640 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19705 39391 47784 49493 67084 | 03589 06738 13837 18059 47106 | 19494 21237 32349 43209 54600 | 18557 29761 42180 53141 53584 |
| 71817 73445 77340 84195 97170 | 54226 63685 70815 72338 98541 | 65959 76141 76833 87714 98588 | 64263 64738 75270 86973 97772 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0773 0821 4446 5464 5914 6106 6746 | 2604 3145 4512 4923 6470 7749 7937 | 1352 1560 3032 4399 4803 5126 5346 | 0610 1667 2109 5109 5517 7077 7816 |
| 8666 8714 8827 | 8157 8298 9249 | 6287 9350 9633 | 8552 9644 9758 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0003 0397 1078 3371 4294 5979 7183 | 0875 1281 3351 5396 6163 6238 6335 | 1291 1893 1962 2033 2253 3150 3729 | 2260 2880 2970 3834 6217 7250 7635 |
| 8428 9506 9706 | 8142 9363 9941 | 6407 7557 7715 | 7675 8034 8647 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0172 1363 3187 5014 6315 7159 8892 | 0025 1067 2494 3670 5170 7118 8992 | 0116 1455 3055 4745 6312 7491 9029 | 0024 0926 2286 3677 5171 7604 9524 |
| 0252 1703 3203 5039 6385 7200 8899 | 0232 1216 2540 3675 5255 7286 9032 | 0198 1518 3078 4815 6345 7827 9076 | 0035 0992 2386 3783 5789 7618 9601 |
| 0278 1821 3486 5078 6398 7281 8985 | 0246 1260 2719 3782 5371 7294 9259 | 0212 1550 3141 5275 6354 7852 9180 | 0072 1043 2403 3949 5800 8012 9602 |
| 0337 1826 3509 5201 6428 7426 9167 | 0359 1358 2787 3918 5710 7391 9292 | 0256 1581 3163 5503 6362 7905 9182 | 0092 1052 2456 4153 5858 8029 9607 |
| 0349 1922 3737 5219 6585 7468 9253 | 0368 1359 2819 3956 5719 7440 9390 | 0467 1809 3427 5569 6395 8031 9466 | 0241 1406 2544 4170 5883 8068 9621 |
| 0401 2055 3875 5220 6606 7533 9474 | 0467 1422 2837 4002 5846 7752 9465 | 0488 1948 3465 5643 6573 8157 9513 | 0354 1611 2550 4184 6060 8155 9678 |
| 0458 2142 3990 5326 6625 7610 9655 | 0505 1523 3016 4265 6160 7807 9611 | 0515 2010 3512 5692 6694 8319 9532 | 0426 1643 2785 4388 6127 8451 9697 |
| 0612 2154 4069 5364 6729 7959 9733 | 0518 1562 3352 4440 6294 7836 9759 | 0565 2144 3618 5707 6978 8361 9807 | 0485 1720 2820 4438 6229 8524 9719 |
| 0672 2168 4094 5414 6830 8073 9817 | 0570 1666 3369 4536 6445 8062 9886 | 0597 2207 3792 5743 6980 8461 9903 | 0512 1903 2878 4532 6399 8567 9763 |
| 0701 2327 4163 5453 6851 8226 9897 | 0580 1727 3409 4706 6554 8079 9900 | 0734 2453 4162 5877 7072 8494 9933 | 0540 1948 2969 4611 6567 8620 9910 |
| 0732 2486 4342 5517 6925 8237 | 0722 1728 3444 4787 6572 8200 | 0824 2592 4355 5913 7208 8521 | 0582 2082 3013 4660 7189 8750 |
| 0963 2523 4775 5686 7088 8389 | 0745 2049 3484 4878 6629 8296 | 0989 2604 4384 5921 7254 8557 | 0639 2181 3234 4672 7312 8783 |
| 1143 2701 4820 5852 7121 8690 | 0879 2060 3524 4947 6643 8529 | 1027 2758 4404 6047 7402 8637 | 0644 2230 3236 4715 7334 8895 |
| 1145 3120 4899 6040 7133 8811 | 0884 2099 3534 5007 6677 8761 | 1063 2931 4471 6097 7427 8702 | 0838 2233 3417 4783 7392 9326 |
| 1203 3174 4902 6157 7134 8864 | 1002 2192 3583 5077 6994 8851 | 1199 3005 4566 6142 7442 8776 | 0924 2253 3527 4971 7550 9492 |



భారత్, అమెరికా 2+2 సమావేశం సందర్భంగా శుక్రవారం న్యూఢిల్లీలో భేటీ అయిన రక్షణమంత్రి రాజ్‌నాథ్, విదేశాంగ మంత్రి జైశంకర్, అమెరికా విదేశాంగమంత్రి బ్లింకెన్ తదితరులు

# రాజేష్‌ను హతమార్చే కుట్ర

≫ చేస్తున్నారా? అంటూ ప్రశ్నించారు. రాజకీయ పదవులు శాశ్వతం కాదని, కానీ అధికారులు శాశ్వతం అన్నారు.. జగన్‌రెడ్డికి భజన చేయటం డిజీపి ఆపాలన్నారు. జగన్‌రెడ్డి సిఎం అయినప్పటి నుంచి పోలీసులు వారి విధివిధానాలను మర్చిపోయారన్నారు. పోలీసు వ్యవస్థ క్రైమ్ మీటింగ్‌లు కానీ, డ్యూటీ మీట్‌లు కానీ, వార్షిక తనిఖీలు కానీ చేయకుండా, కేవలం జగన్ సేవలో తరించటం క్షంతవ్యం కాదన్నారు.. తెదేపాకు చెందిన వందలాది మందిపై కేసులు పెట్టి, అరెస్టు చేశారన్నారు. కానీ ఒక్క కేసులో పూర్తిస్థాయి చార్జిషీట్‌లు లేవని అన్నారు. సోషల్‌మీడియాలో పోస్టింగ్‌లపై తాను 45 ఫిర్యాదులు ఇచ్చానని, కానీ అవి ఏం అయ్యాయో తెలియదన్నారు. పోలీసుల నుంచి స్పందన లేదన్నారు. కిలారు రాజేష్‌తోపాటు మా నాయకులపై ఎన్ని షాడో పార్టీలు పనిచేస్తున్నాయో డిజిపికి శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా? అని ప్రశ్నించారు.. హైదరాబాద్ పోలీసులు కేసు నమోదుచేసి కేసును తీవ్రంగా పరిగణించి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. టెర్రరిస్టులు, మావోయిస్టులు, జాతీయ-అంతర్జాతీయ విద్రోహ శక్తుల కదలికలను గమనించాల్సిన కౌంటర్ ఇంటెలిజెన్స్‌లను తెలుదేశం నాయకులపై ప్రయోగించటం చట్ట వ్యతిరేకమన్నారు. కిలారు రాజేష్‌ను వెంబడించిన ఆ నలుగురిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తున్నామన్నారు.కిలారు రాజేష్‌పై రెక్కీ నిర్వహించటం పౌరహక్కులకు భంగం కలిగించటమేనని వర్ల రామయ్య వ్యాఖ్యానించారు.

# పొంగులేటి ఇంటిలో కీలక పత్రాలు స్వాధీనం?!

**హైదరాబాద్,నవంబర్11,ప్రభాతవార్త:** పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసం నుంచి ఆదాయపన్ను శాఖ అధికారులు కీలకమై డాక్యుమెంట్లు తీసుకొని వెళ్లినట్లు విశ్వసనీయంగా తెలిసింది. గురువారం తెల్లవారు జాము నుంచి ఐటీ సోదాలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబందించిన 33 ప్రదేశాల్లో చెన్నై, బెంగుళూర్ వంటి మహానగరాలతో పాటు నారాయణపూర్ అనే కుగ్రామం వరకు అనేక వూళ్ళలో జరిగాయి. శుక్రవారం జూబ్లిహిల్స్‌లోని పొంగులేటి ఇంటిలో రెండు బృందాలు తనిఖీలు చేశారు. నివాసంలోని ఒక గదలో అధికారులు చాలా సేపు ఉన్నారు. ఆఖరి ఆ గదిలో నుంచి మూడు బ్యాగులు బ్రీఫ్‌కేసు ప్రింటర్,కీలక డాక్యుమెంట్లు తమ వెంట ఐటి అధికారులు తీసుకెళ్ళినట్లు తెలిసింది. మరోవైపు బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10లో రాఘవా ఫ్రైడ్ ఆఫీసులో ఐటి అధికారులు తనిఖీఉ చేశారు. జూబ్లిహిల్స్, బంజారాహిల్స్,సికిందరాబాద్, లాంకోహిల్స్,రాయదుర్గం, బషీర్‌బాగ్, ప్రాంతాలతో పాటు ఖమ్మం నగరం ఖమ్మం రూరల్ పాలేరు స్వగ్రామం కల్లూరు మండంలోని నారాయణపురంలో సోదాలు రెండో రోజు కూడా జరిగాయి. అంతే కాకుండా బెంగుళూర్ చెన్నైయిలో కూడా చేశారు.

# తెలంగాణ భవిష్యత్తుకు దారి కామారెడ్డి
## కెసిఆర్ పాలనకు చరమగీతం ప్రారంభం
### నామినేషన్ అనంతరం టిపిసిసి చీఫ్ రేవంత్ వ్యాఖ్యలు

**హైదరాబాద్, నవంబర్10,ప్రభాతవార్త:** తెలంగాణ భవిష్యత్ కామారెడ్డి ప్రజలు నిర్ణయించబోతున్నారని, బిఆర్‌ఎస్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్దంగా వున్నారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం కామారెడ్డిలో నామినేషన్ సమర్పించి అనంతరం జరిగిన బిసి డిక్లరేషన్ సభలో ఆయన ప్రసంగించారు. దేశం మొత్తం ఇవ్వాల కామారెడ్డి ప్రజలు ఇచ్చేతీర్పుపై ఆసక్తితో ఎదురు చూస్తున్నదని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కావాలనుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కడైనా నన్ను గెలిపిస్తారు కానీ కెసిఆర్‌ను ఓడించేందుకు కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నాను అని రేవంత్‌రెడ్డి అన్నారు. గజ్వేల్‌లో 10ఏళ్ళ పాటు మోసం చేశారు. కామారెడ్డి భూములపై కెసిఆర్ కన్నుపడింది అందుకే ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారు. కెసిఆర్ సచివాలయానికి రారు ప్రజాసమస్యలు పరిష్కరించరు అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. 2015లో లింబయ్య అనే రైతు సెక్రటేరియట్ ఎదుట ఉరేసుకున్నాడు. దాన్యం విక్రయానికి తీసుకొచ్చి బీరయ్య అనే రైతు కుప్పల వద్ద పదిహేను రోజులు పడిగాపులు కాసి చివరకు గుండెపోటుతో ప్రాణం పోయింది ఇదే జిల్లాలో. కోనాపూర్ నీతల్లిగారి వూరని చెబుతున్నావ్ ఆత్మహత్య చేసుకున్న రైతులను ఎందుకు ఆదుకోలేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు,. కామారెడ్డిని బంగారు తునక చేస్తా అంటున్నా నువ్వు గజ్వేల్‌లో ఏం చేసినవు? గజ్వేల్ ఎర్రవెల్లి రైతులకు నువ్వు ఏం చేశారు.గజ్వేల్ రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడినావు గజ్వేల్ ప్రజలు నీకు అండగా వుంటే కామారెడ్డికి ఎందుకు వచ్చినవ్, గజ్వేల్ రైతుల ప్రాణాలతో చెలగాటమాడిన నువ్వు ఇప్పుడు కామారెడ్డి రైతుల ప్రాణాలతో చెలగాటమాడటానికి వస్తున్నావా? కామారెడ్డి మాస్టర్ ప్లాన్ తో భూములు కొల్లగొట్టడానికి వస్తున్నావు అని రేవంత్ ఘాటుగా విమర్శలు చేశారు. రైతులు తిరగబడటంతో కొడుకును పంపి మాస్టర్‌ప్లాన్ రద్దు చేసినవ్ రద్దుకావాల్సింది మాస్టర్ ప్లాన్‌కాదు మీ పాలన రద్దుకావాలి అని ఆయన డిమాండ్ చేశారు. ఒక బిసి గంపగోవర్ధన్ సీటు కెసిఆర్ గుంజుకున్నడు. గంపగోవర్ధన్ గంపకింద కమ్మినట్లు కామారెడ్డి ప్రజలను కూడా గంపకింద కమ్మాలని చూస్తున్నడు కెసిఆర్ కామారెడ్డి ప్రజలు చూస్తూ వూర్కొంటారా? అని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ పోటీ చేయాలనుకుంటే సిద్దిపేట, సిరిసిల్ల లేవా రేవంత్ ప్రశ్నించారు. కామారెడ్డి ప్రజలు కెసిఆర్‌ను బండకేసి కొట్టుడు ఖాయం అని జోస్యం చెప్పారు. కెసిఆర్‌ను రెండుసార్లు ముఖ్యమంత్రిని చేస్తే లక్షకోట్లు సంపాదించారు మూడోసారి గెలిపించుమని కోరుతున్నారు. తెలంగాణలో కెసిఆర్ కుటుంబానికే పదవులు వచ్చాయన్నారు. మీకు పదవులు అనుభవించేందుకు విద్యార్థులు ఆతహత్య చేసుకున్నారు ఆర్టిసి కార్మికులు ఉద్యోగులు ఉద్యమాలు చేశారు కానీ వారి సమస్యలు పరిష్కరించడంలో ఉదాసీనత వ్యక్తం చేశావు. కెసిఆర్‌ను రాజకీయంగాబొందపెట్టడానికి కామారెడ్డిని ఎంచుకున్నాను ప్రజలు దీవించాలి. కెసిఆర్‌కు బుద్ధి చెప్పాలని షబ్బీర్ అలికి నాకు ప్రత్యేకంగా చెప్పారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యేలను కొనడానికి పోయిన రేవంత్‌రెడ్డిని మీరు ఎమ్మెల్యే చేయొద్దని అంటున్నారు కదా 40మంది ఎమ్మెల్యేలను 12మంది ఎమ్మెల్సీలను ఇద్దరు ఎంపిలను కొన్నది నీవు కదా గంప ఏపార్టీవాడు ఆయన్ను టిడిపి నుంచి కొన్నది నువ్వుకాదా అని ప్రశ్నించారు. ఆలుగడ్డ శ్రీను సబితమ్మ ఏపార్టీనుంచి గెలిచారు ఏపార్టీలో మంత్రి పదవులు అనుభవిస్తున్నారని నిలదీశారు. టిడిపి కాంగ్రెస్,కమ్యూనిస్టు పార్టీల నుంచి ఎమ్మెల్యేలను, జడ్పీటిసిలను ఎంపిటిసిలను కొనుగోలు చేసింది మీరు కాదా అని రేవంత్ బిఆర్‌ఎస్ అధినేతలు కెసిఆర్‌ను, కెటిఆర్‌ను హరీష్‌రావులను ఉద్దేశించి ప్రశ్నించారు,. రాష్ట్రాన్ని అమ్మకాలుకొనుగోలు కేంద్రంగా మార్చిందిమీరు కాదా అని ప్రశ్నించారు. ఎంపిలు,ఎమ్మెల్యేలు, జడ్పీటిసిలు ఎంపిపిల కొనుగోలుపై సిబిఐ విచారణకు కెసిఆర్ కెటిఆర్ సిద్దమా సూటిగా అడిగే ఈ ప్రశ్నకు సమాధనం చెప్పాలని డిమాండ్ చేశారు. నువ్వు సిద్ధమైతే సిబిఐకి ఉత్తరం రాయాలే రేవంత్ సవాల్ విసిరారు. కామారెడ్డిప్రజలకు న్యాయం జరుగాలంటే కాంగ్రెస్ గెలవాలి ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి అని ఆయనఅన్నారు.మూడోసారి ముఖ్యమంత్రిగా దోచుకోవడానికి వస్తున్నాడు. బూచోడు వచ్చి మీ భూములు గుంజుకుంటాడు మీకు కనబడడు మీకు వినబడడు అని అన్నారు.

# తెలంగాణలో 19 చోట్ల సిపిఎం, కొత్తగూడెంలో సిపిఐ నామినేషన్లు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం 19 స్థానాలకు పోటీచేస్తున్న నేపథ్యంలో శుక్రవారం నామినేషన్ల గడువు ముగిసే సరికి 19 మంది తమ నామినేషన్లను దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీతో పొత్తు లేకపోవడంతో స్వతంత్రంగానే సీపీఎం 19 స్థానాల్లో పోటీ చేస్తుంది. కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ సైతం సీపీఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరితో మాట్లాడినప్పటికీ తెలంగాణ రాష్ట్ర పార్టీ ససెమిరా అనడంతో కాంగ్రెస్‌తో పొత్తు లేకుండా స్వతంత్రంగానే పోటీ చేస్తుంది. అయితే సీపీఐ పోటీచేసే స్థానంలో తాము పోటీ చేయబోమని ప్రకటించిన నేపథ్యంలో కొత్తగూడెంలో సీపీఎం తరపున పోటీ చేయలేదు.

రాష్ట్రంలోని 19 నియోజకవర్గాల్లో సీపీఎం పోటీ చేస్తుంది. భద్రాచలం, అశ్వారావుపేట, ఇల్లందు, పాలేరు, మధిర, వైరా, ఖమ్మం, సత్తుపల్లి, మిర్యాలగూడెం, నకిరేకల్, నల్గొండ, మునుగోడు, భువనగిరి, హుజూర్‌నగర్, కోదాడ, జనగాం, ఇబ్రహీంపట్నం, పటాన్‌చెరు, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో సీపీఎం స్వతంత్రంగా పోటీ చేస్తుంది. కాంగ్రెస్ పార్టీతో సీపీఐ పొత్తు ఉన్నందున రాష్ట్రంలో కేవలం ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గంలో మాత్రమే పోటీ చేస్తోంది.

సీపీఐతో తమకు అవగాహన ఉన్న నేపథ్యంలోనే కొత్తగూడెంలో తాము పోటీ చేయడం లేదని సీపీఎం ప్రకటించిన విషయం తెలిసిందే. సీపీఎంకు ఓటేసి బూర్జువా పార్టీలను ఓడించాలని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాజకీయ దళారీలకు, ప్రజా పోరాటాలకు మధ్య పోటీ జరుగుతుందని ఎవరిని గెలిపించాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు.

బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లకు చిత్తశుద్ధి లేదన్నారు. బీజేపీని ఓడించే శక్తి సీపీఎం ఒక్కటేనని.. బీజేపీకి భయపడే బీఆర్‌ఎస్ పొత్తు పెట్టుకోలేదని బీవీ రాఘవులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతి పార్టీ కాదని.. హ్యాండిచ్చే పార్టీ అని రాఘవులు మండిపడ్డారు.

## వారం - వర్జ్యం

తేది : 11-11-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
త్రయోదశి మ.1.58
చిత్త రా.1.46, వ.ఉ.8.41-10.23
దు.ఉ.6.09-6.55
శుభసమయం ఉ.7.40-8.10
స్వాతి కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఎదుటివారు చెప్పేది ఆసాంతం విని ప్రత్యుత్తరం ఇవ్వండి. వాహన యోగ సూచన.

**వృషభం :** నూతన వస్తు వస్త్రాలను కొనుగోలు చేస్తారు. సాంకేతిక రంగంలోని వారికి అనుకూలం.

**మిథునం :** నమ్మిన సిద్ధాంతాల కోసం కొన్ని త్యాగాలు చేయవలసి వస్తుంది. స్వల్ప ధనలాభ సూచన.

**కర్కాటకం :** అవసరాలకు అనుకూలమైనంత ధనాన్ని కలిగి ఉంటారు. ప్రచారాలలో పాల్గొంటారు.

**సింహం :** ఓర్పులేని వారి వలన కొంత ఇబ్బందులను ఎదుర్కొంటారు. సమన్యాయంతో వ్యవహరిస్తారు.

**కన్య :** చేతి వృత్తి పనివారికి, ప్రింటింగ్ స్టేషనరీ వ్యాపారస్తులకు సానుకూలంగా ఉంటుంది.

**తుల :** మీ శక్తి సామర్థ్యాలు గుర్తింపదగినవిగా ఉంటాయి. అసహనాన్ని కలిగి ఉంటారు.

**వృశ్చికం :** అన్యభాషలు నేర్చుకోవాలనుకునే మీ కోరిక నెరవేరే సూచనలు గోచరిస్తున్నాయి.

**ధనుస్సు :** వృత్తి, ఉద్యోగాల పరంగా మీ ప్రతిభాపాటవాలు వెలుగుచూస్తాయి. ధనలాభం.

**మకరం :** అసహనాన్ని ఏమాత్రం దరిచేరనీయరు. స్వయం కృతాపరాధాలు చోటు చేసుకుంటాయి.

**కుంభం :** ఆర్థికపరమైన వ్యవహారాలు ఆశించిన స్థాయిలో ఉంటాయి. సభలలో పాల్గొంటారు.

**మీనం :** విదేశీయాన వ్యవహారాలలో ఏర్పడిన సాంకేతిక లోపాలు సద్దుమణుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# శివయ్య సన్నిధిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి పూజలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 10 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంటుంది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చిన ముఖ్యమంత్రి ఏక్‌నాధ్‌షిండే ఇక్కడ నిర్వహించే కాలసర్పదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. వెంటనే అదికారులు ఆలయంలోని సహస్రలింగేశ్వరస్వామి ఆలయం వద్ద వేదపండితులచే ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించారు.



మహారాష్ట్ర ముఖ్యమంత్రి షిండే దంపతులకు మెమొంటో అందిస్తున్న ఎంఎల్‌ఏ ఇఓ

శుక్రవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏకనాధ్ షిండే కుటుంబసమేతంగా మహిమాన్వితమైన కాలసర్పదోష నివారణ పూజలను జరిపించుకున్నారు. వారు ఆలయానికి రాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ కె వి సాగర్‌బాబు వేదపండితులచే స్వాగతం పలికారు. ప్రోటోకాల్‌మేరకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయానికి

**ఎంఎల్‌ఏచే ప్రత్యేక ఏర్పాట్లు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భారత దేశ నలుమూలల నుంచి రాజకీయ నాయకులు, అధికారులు వచ్చినపుడు ఆలయాధికారులతో పాటు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి హాజరై వారికి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఆయనే ఓ గైడ్‌లా ఆలయానికి సంబంధించిన చరిత్ర, ఆలయాభివృద్ధికి వైకాపా ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ, ఆలయంలో తాను అందించిన వితరణలను వివరిస్తున్నారు. అంతేకాక చారిత్రత్మకమైన ఆలయంకు సంబంధించిన సమాచారాన్ని ఆయా రాష్ట్రాల టూరిజంలో పొందుపరచాలని కోరుతున్నారు. శుక్రవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాధ్ షిండే రాగా ఆయనతో పాటు శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి ఆలయంలోని పూజలు, పూజల ప్రాధాన్యత ఇక్కడ ప్రధానాంశాలను వివరించారు. స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనాలు ఏర్పాటు చేసి మూల విరాట్టుకు సంబంధించిన వివరాలను మహారాష్ట్రముఖ్యమంత్రికి వివరించారు. షిండే ఆలయంలో గోపూజలు నిర్వహించారు. గోవులకు ప్రత్యేకంగా దాణ తినిపించారు.

శివయ్యసేవలో అతిదుల తాకిడి:

**పంచభూత లింగాల్లో వాయులింగేశ్వ**రుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. ఇక్కడకు తమిళనాడు, కర్నాటకల నుంచే కాకుండా దేశ, విదేశీభక్తులు హాజరై రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్నారు. వారికి సత్పలితాలు రావటంతో మళ్ళీ మళ్ళీ ఇక్కడ పూజలు జరిపించుకొనుటకు వస్తున్నారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత రెండు సార్లు ఇక్కడ రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. 2014 ఎన్నికల ముందు బిజెపి నాయకుడుగా నరేంద్రమోదీ, నారాచంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్‌లు ఈ ఆలయాన్ని సందర్శించుకున్నారు. నరేంద్రమోదీ రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ఆలయానికి నిత్యం కర్నాటక కు చెందిన దేవేగౌడ్ ప్రధాని హోదాలో ఇక్కడ దర్శించుకున్నారు. తన జన్మదిన వేడుకలను జరిపించుకున్నారు. నిత్యాన్నదాన పథకంలో భోజనం చేసారు. కాగా ఈ ఆలయాన్ని దేశాన్ని పరిపాలించిన ప్రముఖులు ఇందిరాగాంధీ, పివి నరసింహారావు, ముఖ్యమంత్రులుగా పని చేసిన జలగం వెంగళరావు, జనార్ధన్‌రెడ్డి, మర్రిచెన్నారెడ్డి, ఎన్‌టిరామారావు, నాదేండ్ల భాస్కర్‌రావులుస్వామి అమ్మవార్లను దర్శించు కున్నారు. వారందరూ బిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశించి పూజలు జరిపించుకున్నారు.

**గట్టి బందోబస్తు:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏకనాధ్ షిండే కుటుంబసమేతంగారాగా వారికి ఆలయాధికారులతో పాటు ఎంఎల్‌ఏ మధుసూధనరెడ్డి పర్యవేక్షించారు. ఇఓ కెవి సాగర్‌బాబు, డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎఇఓలు ధనపాల్, సతీష్‌మాలిక్, ఎపి మల్లికార్జున్ ప్రసాద్, సూపరింటెండెంట్ నాగభూషణం నాయక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్‌లు పర్యవేక్షించారు. పూజలు జరిపించుకున్న షిండేకు ఆలయం తరఫున, ఎంఎల్‌ఏ ప్రత్యేకంగా స్వామి అమ్మవార్ల చిత్రపటాలు, కలంకారి కళాఖండాలను అందించారు. డివైయస్‌పి భీమారావు, సిఐవిక్రమ్ వారి సిబ్బంది బందోబస్తును ట్రాఫిక్‌ను నియంత్రించారు. ముఖ్యమంత్రి సాయంత్రం 4 గంటల వరకు ఆలయంలోనే సేద తీరారు.

# చంద్రబాబు కేసులపై సిబిఐ విచారణకు డిమాండ్

### - సిబిఐకి అప్పగించటానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేకుంటే అఫిడవిట్ చేయాలని ఆదేశం

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విపక్ష నేత చంద్రబాబుపై స్కిల్ స్కామ్ కేసుతో ఆయన ప్రమేయం ఉన్న పలు కేసులను సీబీఐకి అప్పగించాలని మాజీ ఎంపీ, న్యాయవాది ఉండవల్లి అరుణ్‌కుమార్ ఏపీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో తాము బాధ్యులుగా పేర్కొన్న పలువురికి నోటీసులు జారీ చేయడంలో తీవ్ర జాప్యం జరిగిందని ఉండవల్లి తరపు న్యాయవాది ఏపీ హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. నోటీసులు జారీ చేయడంలో జరిగిన ఆలస్యంపై విచారణ జరపాలని హైకోర్టు రిజిస్ట్రీని కోరింది. నోటీసులు ఆలస్యం కావడానికి బాధ్యులప చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ కేసు పరిధిలో ఉండవల్లి లేవనెత్తిన అనేకంశాలను చంద్రబాబు తరపు న్యాయవాదులు తీవ్ర అభ్యంతరకరంశాలుగా పేర్కొన్నారు. కేసు అసత్య అభియోగాలతో, ఆధారాలు లేకుండా నమోదు చేసినప్పుడు, ఇంకా సీబిఐ విచారణ ఏమిటని ప్రశ్నించారు. ఈ కేసుపై సమగ్ర విచారణ జరగాల్సిందేనని ఉండవల్లి తరపు న్యాయవాదులు వాదించారు.

ఈ కేసు ప్రభుత్వ వైఖరిని న్యాయస్ధానం ప్రశ్నించింది. కేసును సీబిఐకి అప్పగించడానికి తమకు అభ్యంతరం లేదని ప్రభుత్వం తరపున ఏజీ శ్రీరామ్ కోర్టుకు తెలిపారు. ఇదే విషయాన్ని అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని న్యాయస్ధానం ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# అంగన్‌వాడీ సిబ్బందికి జీతాలివ్వని ప్రభుత్వం

### - జగన్ సర్కారు కక్షసాధింపు చర్యలపై న్యాయపోరాటం - టిడిపి

### అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత

**అమరావతి, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌రెడ్డి చెప్పేదానికి, చేసేవాటికి ఎక్కడా పొంతన ఉండదని, ప్రజల ముందుకొచ్చిన ప్రతిసారి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వటం, నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలు అని కపటప్రేమను ఒలకబోయటం తప్ప కనీసం పేద మహిళలు, చిన్నారుల కడుపు నింపే అంగన్‌వాడీ కేంద్రాలను కూడ సమర్ధంగా నిర్వహించలేని చేతగాని, సిఎంగా చరిత్రే సిగ్గుపడేలా పనిచేస్తున్నారని టిడిపి అంగన్‌వాడీ , డ్వాక్రా సాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత ఎద్దేవా చేశారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలోఆమెమీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోఅంగన్‌వాడీ కేంద్రాలు ఎంత అధ్వానంగా ఉన్నాయో చూస్తూనే ఉన్నామని అన్నారు. ఆయా కేంద్రాల్లో సరఫరా చేసే బియ్యం, చిక్కీల్లో పురుగులు, ఖర్జూర ప్యాకెట్లలో పాము కళేబరాలు, కాలపరిమితి ముగిసిన పాలప్యాకెట్లు సరఫరా ఘటనలు విదితమే అన్నారు. వాస్తవంగా క్షేత్రస్థాయిలో జరిగే తప్పిదాలు, లోపాలను కూడ సరిచేయలేని అసమర్ధ సిఎం ఊరికే ఉపన్యాసాల్లో ప్రజలపై ఎక్కడా లేని ప్రేమ చూపటం జగన్‌రెడ్డి నయవంచన విద్యల్లో ఒకటనే చెప్పాలన్నారు.. అంగన్‌వాడీ కేంద్రాల్లో పేదల పిల్లలు తినే ఆహారాన్ని జగన్‌రెడ్డో, ఆయన సతీమణి భారతిరెడ్డో ఒకసారి తింటే పిల్లలు ఎంత ఇబ్బంది పడుతున్నారో తెలుస్తోందన్నారు. వేలకోట్ల ప్రజల సొమ్ముతో నిర్మించుకున్న ప్యాలెస్‌ల్లో రాజభోగాలు అనుభవిస్తున్న జగన్‌రెడ్డికి, అంగన్‌వాడీ సిబ్బంది జీతాలు పెంచటానికి మాత్రం మనసు రాదన్నారు.



ఎన్నికలకు ముందు అంగన్‌వాడీ కేంద్రాలను బ్రహ్మాండగా పునరుద్దరిస్తానని , ఆయా కేంద్రాల్లోని సిబ్బంది జీతభత్యాలు పెంచుతానని, , మహిళలు, పిల్లలకు మంచి నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తానని ఇలా జగన్‌రెడ్డి అనేక ప్రగల్భాలు పలికారన్నారు. తీరా అధికారంలోకి వచ్చాక, అంగన్‌వాడీ కేంద్రాలను అనాథ కేంద్రాలుగా గాలికొదిలేశారని దుయ్యబట్టారు. గతంలో జగన్ ఇచ్చిన హామీ నెరవేర్చాలనిడిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ సిబ్బంది ఛలో విజయవాడకు పిలుపునిస్తే వారిని పోలీసులు ఉక్కుపాదంతో దారుణంగా అణచివేశారన్నారు. తన చుట్టూ 40 మందికిపైగా సలహాదారుల్ని నియమించుకుని, వేలకోట్ల విలువైన ప్యాలెస్‌ల్లో రాజభోగాలు అనుభవిస్తున్న జగన్‌రెడ్డి, అంగన్‌వాడీ సిబ్బందికి జీతాలు పెంచటానికి మాత్రంమనసు రాదన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది జీతాలు విశాఖపట్నంలో రుషికొండపై జగన్‌రెడ్డి నిర్మించుకుంటున్న భారీ భవనంలోని బాత్‌రూమ్ ఖరీదు కూడ చేయవా? అని ఎద్దేవా చేశారు. రాత్రిపగలు తేడా లేకుండా పనిచేసూనత, పేదలపిల్లల కడుపు నింపుతున్న అంగన్‌వాడీ సిబ్బందిపై కక్షసాధింపులకు పాల్పడటం ఈ సిఎంకే చెల్లిందన్నారు. ఏం తప్పుచేశారని కుప్పంలోని 86 అంగన్‌వాడీ సిబ్బందికి మెమోలు ఇచ్చి, ఇద్దరిని సస్పెండ్ చేశారో సిఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్సీ ని కలిసి తమ బాధలు చెప్పుకోవటమే వారి నేరమా? అని ప్రశ్నించారు. కుప్పం వైకాపా ఎమ్మెల్సీ భరత్ తన కార్యక్రమాలకు, ఆయన సతీమణినిర్వహిస్తున్న జగనన్నతో జనం-భరతన్నతోమనం ..అనే కార్యక్రమంలోఅంగన్‌వాడీ సిబ్బందిని వినియోగిస్తుంటే ప్రభుత్వం ఎందుకు స్పందించదు అని నిలదీశారు.. ఎలాంటి విచారణ లేకుండా కనీసం సిబ్బందిని సంప్రదించకుండా అన్యాయంగా 85 మంది సిబ్బంది జీతాలు ఆపేసి, వారి కడుపులపై కొడతారా? అని ప్రశ్నించారు. అంగన్‌వాడీ సిబ్బందికి జీతాలే ఇవ్వని సిఎం, బహిరంగవేదికలపై మాత్రం వారిని ఉద్ధరిస్తున్నాని , తనది పేదల ప్రభుత్వమని సిగ్గులేకుండాగొప్పలు చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. కుప్పంలో అంగన్‌వాడీ సిబ్బందిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలపై న్యాయపోరాటం చేస్తామని, ప్రభుత్వం తక్షణమే వారికి ఇచ్చిన మెమోలు వెనక్కి తీసుకుని, సస్పెండ్ చేసిన ఇద్దరిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సునీత డిమాండ్ చేశారు.



# విజయవాడలో సూపర్ స్టార్ కృష్ణ విగ్రహం ఆవిష్కరించిన కమల్‌హాసన్

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుచలన చిత్రాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చిన ఘనత నటుడు, నిర్మాత, దర్శకుడు సూపర్ స్టార్ కృష్ణకు దక్కుతుందని విలక్షణ నటుడు కమల్ హాసన్ అన్నారు. జెమ్స్ బాండ్, చారిత్రక, పౌరణాకి, సాంఘిక చిత్రాల్లో చిరస్ధాయి నిలిచి ఉండే పాత్రలను ఆయన పోషించారన్నారు. విజయవాడ గురునానక్ కాలనీలో కేడీజీవో పార్కులో ఏర్పాటు చేసిన నటశేఖర శేఖర కృష్ణ విగ్రహాన్ని కమల్ హాసన్, తూర్పు నియోజకవర్గ వైకాంగ్రెస్ ఇన్‌చార్జీ దేవినేని అవినాష్‌తో కలిసి ఆవిష్కరించారు. కళారంగంలోను, జీవితంలోను ఆయన సాహస వంతుడన్నారు. దక్షిణ భారత దేశంలో సినిమా స్కోప్, 70ఎంఎంతో పాటు మారుతున్న టెక్నాలజీ లకు అనుగుణంగా ఆయన చిత్రాలు నిర్మించారన్నారు. ఆయన చిత్రాలు అంతర్జాతీయ భాషల్లోకి డబ్ కావడం అపూర్వమన్నారు. ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం తనకు రావడం సంతోషంగా ఉందన్నారు. కృష్ణ ఏ పాత్రలో నటిస్తే ఆ పాత్రలో ఒదిగిపోయే వారన్నారు. నూతనత్వాన్ని ప్రేక్షకులకు అందించడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. విజయవాడ నగరం, పరిసరాలు చలనచిత్రాల చిత్రీకరణకు ఎంతో అనువుగా ఉన్నాయన్నారు. శంకర్ దర్శకత్వంలో నిర్మితమవుతున్న ఇండియన్(భారతీయుడు)-2ను ఇక్కడ చిత్రీకరిస్తున్నామని తెలిపారు. దేవినేని అవినాష్ మాట్లాడుతూ సూపర్‌స్టార్ కృష్ణ, మహేష్‌బాబు అభిమానులు ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసారన్నారు. ఇందుకు కేవలం 10 రోజుల వ్యవధిలో సహయ సహకారాలను అందించిన సీఎం జగన్‌కు సభాపూర్వకంగా కృతజ్ఞతలను తెలుపుతున్నామన్నారు. అల్లూరి సీతారామరాజుగా, క్రీస్తుగా, అర్జుననిగా కృష్ణ నట విశ్వరూపం మరువలేదన్నారు, ఆయన దర్శకత్వం వహించిన సింహాసనం తెలుగు, హిందీ భాషల్లో రికార్డులు సృష్టించిందన్నారు. కృష్ణ విగ్రహ ఉన్న ప్రపాంతాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామన్నారు. విజయవాడ నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టిడిపి ఇన్‌చార్జిల నియామకం

**అమరావతి, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు దేశం పార్టీ పలు నియోజకవర్గాల్లోపార్టీ ఇన్‌చార్జిలను నియమించింది.. వివరాలిలా ఉన్నాయి.. టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు విజయవాడ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా సొంగా సంజయ్ వర్మ (విజయవాడ తూర్పు నియోజకవర్గం)ను నియమించటం జరిగిందని ఎపి టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటన విడుదల చేశారు. అదేవిధంగా బద్వేల్ (ఎస్సీ) నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జిగా బొజ్జ రోషన్నను నియమించటం జరిగిందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# పద్మావతి అమ్మవారికి ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి పట్టువస్త్రాల సమర్పణ



**తిరుపతి,నవంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం తరపున తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం తన పూర్వజన్మసుకృతమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి కె.నారాయణస్వామి తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల కోసం టిటిడి అన్ని వసతులు కల్పించిందన్నారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి సస్యశ్యామలంగా ఉండాలని, రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్ధించినట్లు ఆయన తెలిపారు. అంతకుముందు నారాయణస్వామి దంపతులు, కుటుంబసభ్యులు పట్టువస్త్రాలతో అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలుఅందుకున్నారు.

# జ్ఞానప్రసూనాంబకు బంగారు పుష్పాలతో అభిషేకం

**శ్రీకాళహస్తి,నవంబర్ 10 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయం కార్తీక మాసానికి ముస్తాబు చేస్తున్నారు. ఆలయ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయాధికారి కెవి సాగర్‌బాబు వారి సిబ్బంది యుద్ద ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాధ్ షిండే గడిపారు. కార్తీక మాసం మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకాక ఈ నెల 13న ఉదయం 7గంటలకు ఆలయంలో సామూహిక కేదార గౌరీ వ్రతానికి వేయికాళ్ళ మండపాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఏర్పాట్లును ఆలయ ఇఓ కెవి సాగర్‌బాబు పర్యవేక్షిస్తున్నారు.

**అమ్మవారికి నిత్యోత్సవం:** శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి.



కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీత మౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది. ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారు పుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు ప్రచారం చేయలేదు.

# తిరుమల సమాచారం



## చిన్నశేషునిపై సిరులతల్లి అభయం

### అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం

**తిరుపతి,నవంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పట్టపురాణి తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు శుక్రవారం రాత్రి ఐదుతలల చిన్నశేషుని వాహనంగా చేసుకుని అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. సాయంత్రం నిత్యకైంకార్యలు ముగించుకున్న ఉత్సవమూర్తి పద్మావతిని విశేషాభరణాలం కృతుల్ని చేసి చిన్నశేషవాహనంపై అధిరోహింపజేశారు. అమ్మవారు గజ, అశ్వ, కళాబృందాల నడుమ మంగళవాయిద్యాలతో ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతూ భక్తుల కర్పూర నీరాజనాలు అందుకున్నారు. భక్తులు పద్మావతి దేవీ నమోనమ: అంటూ నామస్మరణలతో తిరుచానూరు మాఢవీధులు భక్తితో నిండిపోయాయి. ఈ వాహనసేవలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజులు, వివిఎస్ఒ బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, కంకణభట్టార్ మణికంఠస్వామి, అర్చకులు బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి ,భక్తులు పాల్గొన్నారు. తిరుచానూరు పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహించారు. ఉదయం అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలు జరిపించారు. అనంతరం నాలుగుమాఢవీధుల్లో తిరుచ్చి ఉత్సవంతో ధ్వజస్తంభంపైకి గరుత్మంతుని చిత్రం ఉన్న ధ్వజపటాన్ని ఆరోహణం చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజులు, వివిఎస్ఒ బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, కంకణభట్టార్ మణికంఠస్వామి, అర్చకులు బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి పాల్గొన్నారు.

## 14న టిటిడి బోర్డు సమావేశం

### వైకుంఠ ద్వార దర్శనాలపై సమీక్ష



**తిరుమల,నవంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ధర్మకర్తలమండలి మూడవసమావేశం ఈనెల 14వతేదీ మంగళవారం తిరుమలలో జరగనుంది. టిటిడి బోర్డు ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలోని సభ్యులు మూడవసారి సమావేశం కానున్నారు. ఈసమావేశంలో డిసెంబర్ 23నుండి 2024 జనవరి 1వరకు పదిరోజుల పాటు తెరచివుంచే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సామాన్యభక్తులకు దర్శనాలుకల్పించడం, విఐపిల దర్శనాలు, సౌకర్యాలుపై సమీక్షించనున్నారు. అలాగే రానున్న నాలుగునెలల కాలానికి అవసరమైన ముడిసరుకులు, ఆహారపదార్థాలు కొనుగోళ్ళకు ప్రాధాన్యత నిచ్చి చర్చించనున్నారు. కొన్ని మరమ్మతులకు నోచుకోని కాటేజీల గదులు, అభివృద్ధి పనులకు సంబంధించి చర్చించే సూచనలు కనిపిస్తున్నాయి.

# అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్ష మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే

**తిరుమల,నవంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** అఃలాండకోటిబ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే అంతా మంచి జరుగుతుందని, మహారాష్ట్ర ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని ఆకాంక్షిస్తూ స్వామివారిని ప్రార్ధించినట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్నాధ్ షిండే తెలిపారు. నవీముంబైలో టిటిడి నిర్మిస్తున్న శ్రీవారి ఆలయం పనులు జోరుగా సాగుతున్నాయన్నారు. దేవుని ఆశీస్సులతో ఆలయం పూర్తయి స్వామివారి సేవలను మహారాష్ట్ర ప్రజలకు మరింత చేరవగా అందిస్తామన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో షిండే కుటుంబంతో కలసి శుక్రవారం వేకువజామున ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికారు. వేకువజామున స్వామివారి అభిషేకసేవలో పాల్గొని తన్మయులయ్యారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, వివిఎస్ఒ నందకిశోర్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపలకు వచ్చిన షిండే దంపతులు ఎదురుగా ఉన్న అఃలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. వీరివెంట మహారాష్ట్రకు చెందిన టిటిడి పాలకమండలిసభ్యులు సౌరభ్‌బోరా, మిలింద్‌నర్వేకర్ ఉన్నారు. ఆలయం వెలుపల బిజెపి నాయకులు గుండాల గోపీనాధరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి స్వామివారి చిత్రపటం బహుకరించారు.

# ఓటమి భయంతోనే వైఎస్సార్సీ టిడిపి నేతలపై దాడులు చేస్తున్నది: లోకేష్

**అమరావతి, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేతలు ఓటమి భయంతో టిడిపి నేతలపై దాడులకు తెగబడుతున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఆరోపించారు.. చంద్రగిరి మండలం భీమవరం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మునిరత్నం నాయుడుపై వైకాపానేత కొటాల చంద్రశేఖర్‌రెడ్డి అనుచరులు హత్యాయత్నం చేయటం దారుణమన్నారు.. మునిరత్నం నాయుడు పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోందని పేర్కొన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలన్నారు. ఆయనకు అన్నివిధాలా పార్టీ అండగా ఉంటుందన్నారు వైకాపా ఫ్యాక్షన్ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని లోకేష్ పేర్కొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంకు ...విశ్వాసానికి మరో పేరు! punjab national bank ...the name you can BANK upon!
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
క్రెడిట్ డిపార్ట్‌మెంట్, 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీ-కా-పూల్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్-500004. ఈ-మెయిల్: zohydcredit@pnb.co.in ఫోన్: 040-23235212, 24475158
కార్పొరేట్ రుణగ్రహీతల డ్యూ డిలిజెన్స్ కోసం సి.ఎ./సి.ఎస్./ కాస్ట్ అకౌంటెంట్ యొక్క ఎంప్యానెల్‌మెంట్
పంజాబ్ నేషనల్ బ్యాంక్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్, కార్పొరేట్ రుణగ్రహీతల డ్యూ డిలిజెన్స్ కోసం సి.ఎ./సి.ఎస్./కాస్ట్ అకౌంటెంట్ ఎంపానెలింగ్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
పూర్తి వివరాలు మరియు దరఖాస్తు ఫారమ్‌ను బ్యాంక్ వెబ్‌సైట్ www.pnbindia.in (డౌన్‌లోడ్ ఫారమ్‌లు - థర్డ్ పార్టీ సంస్థల ఎంప్యానెల్‌మెంట్) నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తు ఫారమ్‌లను సమర్పించడానికి చివరి తేదీ 28-11-2023 సాయంత్రం 5.00.
ఈ ప్రకటనకు సంబంధించి ఏదైనా సవరణ/వివరణ ఉన్నచో బ్యాంక్ వెబ్‌సైట్‌లో మాత్రమే తెలియజేయబడతాయి. భవిష్యత్ సవరణ/వివరణ కోసం తరచుగా ఈ వెబ్ సైట్ సందర్శించగలరు: https://www.pnbindia.in. బ్యాంకర్లు/ఇంతకు ముందున్న యజమానుల నుండి సంతృప్తికరమైన సూచన నివేదికలు దరఖాస్తు ఫారమ్ మరియు సపోర్టింగ్ డాక్యుమెంట్‌లతో పాటు జతచేయబడతాయి.
సం/-, అసిస్టెంట్ జనరల్ మేనేజర్

వార్త

ఉపయోగపడని శాంతికంటే, ఉపయోగకరమైన సంఘర్షణ మేలు.

-గోర్కీ

# మాటల్లోనే వ్యవ'సాయం'

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడపదాటలేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దంపడుతున్నది. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతోపాటు,రైతుల సంక్షేమంకోసం మరెన్నో పథకాలు, కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల జీవన విధానంలో ఆశించిన మార్పురావడం లేదు. ఎవరుఎన్ని మాట్లాడినా, ఎంత చేశామని చెప్పుకున్నా రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా, కారణాలు ఏవైనా దేశంలో రైతులు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నారు. ఈ దుస్థితికి ఎంతోమంది, మరెన్నో విభాగాలతోపాటు ప్రకృతి చేస్తున్న విన్యాసాలు కూడా కారణాలవుతున్నాయి. ప్రకృతి ఎందుకోఏమోకానీ పగబట్టి, పంతంబూని రైతులపై దెబ్బమీద దెబ్బ వేస్తున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టితో దేశంలోని రైతాంగం అల్లాడిపోతున్నది. కొన్ని రాష్ట్రాలు అతివృష్టితో వరదల బీభత్సాలతో అల్లాడిపోతుంటే మరికొన్ని చుక్కనీటి కోసం అర్రులు చాస్తున్నాయి. ఒకే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు అతివృష్టి, కుంభవృష్టిలతో వరుణదేవుడు విరుచుకుపడుతుంటే మరికొన్ని ప్రాంతాల్లో సాగునీటి సంగతి దేవుడెరుగు తాగునీటికి కటకటలాడాల్సిన దురదృష్టపు పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఈసారి దేశవ్యాప్తంగా ఐదువందల జిల్లాల్లోపైగా కరవు ఛాయలు కన్పిస్తున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వార్తలు అందుతున్నాయి. అయితే గత రెండు,మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు కొన్ని ప్రాంతాల రైతులకు ఊరట కల్పిస్తున్నాయి. మొత్తం మీద దేశవ్యాప్తంగా చూస్తే ఈసారి కరవు ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయరంగ నిపుణులే అంచనా వేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు కావాల్సింది మాటలు, వాగ్దానాలు కాదు. ఎవరి దయాదాక్షిణ్యాల మీదనో బతకాలని దేశంలోని ఏ రైతూ కోరుకోవడం లేదు. కోరుకోరు కూడా. వారికి న్యాయబద్ధంగా కావాల్సింది, రావాల్సింది సకాలంలో అందిస్తే చాలు. ఆ బాధ్యతలను నిర్వహించడంలో పాలకులు విఫలమవుతుండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఆ వైఫల్యాలే అన్నదాతల ఆత్మహత్యలకు, వ్యవసాయరంగం కుదేలుకు కారణమవుతున్నాయి. ఈ విషయాన్ని విస్మరించి ఏదో చేస్తామని, ఐదేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పడం ఎంతవరకు న్యాయమో ఆలోచించాలి. విత్తేదగ్గర నుంచి విక్రయించే వరకు రైతులకు అన్ని కష్టాలే. ప్రతిస్థాయిలోనూ దళారుల దోపిడీకి గురవుతున్నారు. మొత్తం వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధర. అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత ప్రధానమైనవి. నాణ్యమైన విత్తనాలు, సరసమైన ధరలకు సకాలంలో రైతులకు అందించే విషయంలోపాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. గత రెండు,మూడు దశాబ్దాలుగా పాలకులు చెప్తూనే ఉన్నా అవి మాటలకే పరిమితమవుతున్నాయి. నాసిరకం,నకిలీ విత్తనాలు దేశమంతా సరఫరా అవుతున్నాయి. గత నెలలో ఈ నకిలీ విత్తనాల విషయంలో ఒక లేఖకు స్పందించి తెలంగాణ హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. విత్తనాల కోసం రైతులు ప్రైవేట్ వ్యాపారులపై ఆధారపడాల్సివస్తున్నదని, వారిపై ప్రభుత్వ నియంత్రణ లేదం టూ అందిన ఒక లేఖను రాష్ట్ర హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యంగా తీసుకొని రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి,వ్యవసాయరంగ ముఖ్యకార్యదర్శి రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్‌తోపాటు మరికొందరు ఉన్నతాధికారులకు నోటీసులుఇచ్చింది. వాస్తవానికి నకిలీ,నాసిరకం విత్తనాల సమస్యలు రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి మొత్తం పెట్టుబడి పెట్టి శ్రమంతా చేసిన తర్వాత కోతకువచ్చే సమయంలో అవి నాసిరకమో, నకిలీవనో తేలితే రైతులు కుప్పకూలిపోతున్నారు. మళ్లీపెట్టుబడికి అప్పుతెచ్చేమార్గం లేక ఆత్మాభిమానం చంపుకొని అప్పులవాళ్ల ముందు తలవంచుకోలేక అన్నదాతలు బలవన్మరణాలకు గురవుతున్నారు. ఒకరుకాదు ఇద్దరుకాదు. దేశవ్యాప్తంగా వేలాది మంది నేలతల్లిని నమ్ముకున్న హాలికులే అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు. ఇదేదోఇప్పుడు ఈ ప్రభుత్వా లు వచ్చిన తర్వాత మొదలు కాలేదు. గత రెండు,మూడు దశాబ్దాలుగా జరుగుతూ వస్తున్నది. రానురాను పెరిగిపోతున్నది. వ్యవసాయాన్ని ఇంతగా సంక్షోభంలోకి నెడుతున్న నకిలీ విత్తనాలను నిర్మూలించేందుకు ఎంతోకాలంగా ప్రయత్నాలు జరుగుతున్నా, కేసులుపెడుతున్నా అవి ఆగడంలేదు. చట్టంలోనే లోపం ఉంది. విత్తన చట్టం అన్నదాతల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉందనే ఆరోపణలను కొట్టివేయలేం. ఇక అన్నింటికంటే ముఖ్యమైంది, మూలమైంది గిట్టుబాటు ధర. వ్యవసాయరంగంలో పెట్టుబడికి అవసరమైన ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇక పెరిగిన డీజిల్ ధర వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. కూలీల రేట్లు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. గ్రామీణ ఉపాధి హామీపథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయరంగాన్ని కోలుకోలేకుండా చేస్తున్నది. దీంతో సాగుచేస్తేనే నష్టం వస్తుందనే ఆలోచనతో కొందరు రైతులు వ్యవసాయానికి మంగళం పాడుతున్నారు. కాడి కింద పెడుతున్నారు. ఇది విస్తరిస్తే ఏమవుతుందో పాలక పెద్దలు ఒక్కసారి ఆలోచించాలి. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన ఆహారోత్పత్తులు వారి 'చెమట' పుణ్యమేననే విషయాన్ని విస్మరించరాదు.

# నేరచరితులతో పెరుగుతున్న రాజకీయ కాలుష్యం!

**ఈ విషయంలో రాజ్యాంగ నిపుణులు, మేధావులు, న్యాయకోవిదులు సుదీర్ఘంగా ఆలోచించి మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు మనసుపెట్టి ఆలోచించాల్సిన తరుణమిది. కొత్త చట్టాలు, సవరణలు అటుంచి ఉన్న చట్టాలను త్రికరణశుద్ధితో వేగవంతంగా దర్యాప్తులు జరిపి తీర్పులిస్తే ప్రజాస్వామ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలాగే కొనసాగితే నేరచరితులు విజృంభించి రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకుంటారు. ప్రజాస్వామ్యం అపహాస్యమై అరాచకం ప్రబలిపోతుంది.**

దామెర్ల సాయిబాబ

ఎన్నో సమస్యలు ప్రభుత్వ విధానాలు కూలంకషంగా చర్చించి నిర్ణయాలు తీసుకొని దేశప్రజలకు దిశ,దశ నిర్దేశించాల్సిన ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలుగా, రాజ్యాంగానికి పుట్టినిల్లుగా భావిస్తున్న ప్రజాప్రతినిధుల సభల్లో నేరచరితులు ప్రవేశిస్తుండడం పట్ల ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ విషయంలో న్యాయస్థానాలు కూడా జోక్యంచేసుకొని కొన్ని సూచనలతోపాటు,ఆదేశాలు ఇచ్చాయి. కేసుల విచారణ దర్యాప్తులో జరుగుతున్న జాప్యం కొందరికివరంగా మారుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఎమ్మెల్యేలు,ఎంపిలు, ఎమ్మెల్సీలు లాంటి ప్రజాప్రతినిధులు నిందితులుగా ఉన్న క్రిమినల్ కేసుల్లో విచారణలను వేగవంతం చేసేందుకు సుప్రీంకోర్టు గురువారం అత్యంత కీలకమైనతీర్పు వెలువరించింది. సంవత్సరాల తరబడి పెండింగులో ఉంటున్న కేసులు భారత రాజకీయ ప్రజాస్వామ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నదని ఓ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. వీటిసత్వర పరిష్కారానికి హైకోర్టులో జిల్లాజడ్జిలు, ప్రత్యేక న్యాయస్థానాలకు గురువారం దేశఅత్యున్నత న్యాయస్థానం నిర్దిష్టమైన సూచనలు చేసింది. ముఖ్యంగా విచారణలో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు హైకోర్టుల్లో ప్రత్యేక ధర్మాసనాలు ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీచేసింది. ప్రజాప్రతినిధులపై కేసులు వేగవంతంగా విచారణ పూర్తిచేయాలని, శిక్షపడ్డ దోషులపై జీవితకాలం నిషేధం విధించాలంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పు ఇస్తూ విచారణలో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించడంపై మార్గనిర్దేశాలు ఇచ్చింది. అయితే జీవితకాలం నిషేధం విధించాలన్న పిటిషనర్ విజ్ఞప్తి విచారణను పెండింగ్‌లో పెట్టింది. దేశంలో ఏళ్లతరబడి ప్రజాప్రతినిధు లపై ఉన్నకేసులు పెండింగ్‌లో ఉంటున్నాయి. ఎన్నికై ఐదేళ్లకాలం పూర్తయిన తర్వాతకూడా ఈకేసులు విచారణ జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా ఐదేళ్లకు పైబడి దాదాపు 2116 కేసులు విచారణలో ఉన్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఇక మొత్తం దేశవ్యా ప్తంగా కేసులు 5,175పెండింగ్‌లో ఉన్నాయి. ఎన్నికల ఎన్నికలకు కేసులు పెరిగిపోతున్నాయి. నేరచరితుల విషయంలో దేశఅత్యున్నత న్యాయస్థానం కల్పించుకొని ఆదేశాలు ఇవ్వడం ఇది మొదటిసారి కాదు. నాలుగేళ్ల క్రితం కూడా సుప్రీంకోర్టు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కొన్ని మార్గదర్శకాలు సూచించింది. తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో అభియోగాలు ఎదుర్కొంటున్న వారిని పోటీకి అనర్హులను చేసే విషయంలో పార్లమెంటే చట్టంచేయాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. భారతదేశంలో నేరమయ రాజకీయాల సమస్య ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారకముందే పార్లమెంటుచట్టం తెస్తుందనే విశ్వాసం తమకు ఉందని సుప్రీం వెల్లడించింది. క్రిమినల్ కేసుల్లో అభియోగాలు నమోదైన దశలోనే అనర్హతవేటువేయాలని, ఇంట్రెస్టెడ్ ఫౌండేషన్ సంస్థ మరో రాజకీయ నాయకుడు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను విచారిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం నాలుగేళ్లక్రితమే ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు సందర్భంగా తీర్పు చెబుతూ నేరస్తులు రాజకీయాల్లోకి ప్రవేశించకుండా కొత్తచట్టం కోసం భారత ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని ప్రజాస్వామ్యదేశంలో రాజ్యాంగబద్ధమైన పాలనలో జీవించాలన్నఆకాంక్షతో సమాజం ఎంతోఆశతో ఎదురుచూస్తున్నదని, ఐదుగురుసభ్యులతో కూడిన ధర్మాసనం ఆనాడే వ్యాఖ్యానించింది. అంతే కాదు రాజకీయాల్లో నేరమయం కావడం ప్రజాస్వామ్యవెన్నుల్లో వణుకుపుట్టిస్తుందని, రాజ్యాంగపరమైన ఆదేశాలను దెబ్బతీస్తుందని, చివరకు ప్రభుత్వ మూలాలపై కూడా దాడిచేస్తుందని నేరచరితులను రాజకీయాల్లో నిషేధించడం ద్వారా దీనికిఅడ్డుకట్ట వేయవచ్చునని అభిప్రాయపడింది. అర్థబలం, అంగబలం అన్నింటికంటే గొప్ప శక్తులుగా మారినప్పుడు దేశం నష్టపోతుందంటూ ఈ విషయంలో చట్టం చేయాల్సిన బాధ్యత పార్లమెంటుకే వదిలిపెట్టింది. ఈసందర్భంగా కొన్ని మార్గదర్శకాలను కూడా సుప్రీం జారీచేసింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాల్లో తమపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలను పేర్కొనడమేకాక, ఎలక్ట్రానిక్ మీడియా, దినపత్రికల ద్వారా ప్రజలకు తెలియచేయాలని సూచనలు ఇచ్చింది. ఈ నిబంధనలను కొంతమేరకు అమలు చేస్తున్నా శతకోటి దరిద్రాలకు


## ఒక్క మాట

అనంతకోటి ఉపాయాలన్నట్లు అవి విస్తృతంగా ప్రచారం కాకుండా కొందరు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అందుకే ఈ నేరచరితులు రాజకీ యాల్లోకి ప్రవేశించడంతో పెద్దమార్పు కన్పించడం లేదు. అన్నిటికంటే ముఖ్యంగా కేసువిచారణలో జరుగుతున్న జాప్యం కారణంగా ప్రజాప్రతినిధులు పూర్తికాలం కొనసాగి,మళ్లీ ఎన్నికవుతున్నారు. న్యాయస్థానాలేకాదు ప్రజాస్వామ్యవాదులు, స్వచ్ఛందసంస్థలు ఏనాటి నుంచో నేరస్తులను రాజకీయాలకు దూరంగా ఉంచాలని ఎలుగెత్తిచాటుతూనే ఉన్నాయి. మనసులో ఎలావున్నా నేరచరితులపట్ల వ్యతిరేకత ఉన్నట్లు పార్టీల నేతలు కన్పిస్తున్నారు. కానీ ఆచరణకు వచ్చేసరికి త్రికరణశుద్ధిగా నేరచరితులను అడ్డుకునేందుకు ప్రయత్నం చేయకపోగా కొన్ని పార్టీలు రెడ్‌కార్పెట్ వేసి స్వాగతం పలుకుతున్నాయి. అందుకే నేరచరితులు అవకాశాలను బట్టి పరిస్థితులకు అనుగుణంగా ఆయా పార్టీల్లో చేరి ప్రజాప్రతినిధులుగా ఎన్నికై మంత్రిపదవులు వెలగబెడుతున్న వారెందరో ఉన్నారు. దేశంలో ప్రస్తుతం సిట్టింగ్ ఎంపిల్లో నలభై శాతం వరకు క్రిమినల్ కేసులు నమోదైనట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్ (ఏడీఆర్) నేషనల్ ఎలక్షన్‌వాచ్ విశ్లేషించాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 763సిట్టింగ్ ఎంపిలు పోటీచేసే ముందు సమర్పించిన అఫిడవిట్‌లను విశ్లేషించడం,అందులో 300లకుపైగా సిట్టింగ్ ఎంపిలపై క్రిమినల్ కేసులున్నట్లు ఆసంస్థలు వెల్లడిం చాయి. అందులో 194మందిపై దాదాపు 25శాతం హత్య, హత్యాయత్నం,కిడ్నాప్,మహిళలపై నేరాలువంటి క్రిమినల్ కేసులు ఉన్నట్లు కూడా పేర్కొంది. ఈ రాష్ట్రమని, ఆ రాష్ట్రమని కాదు. అన్నిరాష్ట్రాల్లో హెచ్చుతగ్గులుగా క్రిమినల్ కేసులు తేటతెల్లమైనట్లు ఎడిఆర్ పేర్కొంది. వాస్తవంగా ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయా లకు నేరచరితులను దూరం చేయాలనే నినాదం చాలా కాలంగా వినిపిస్తూనే ఉన్నది. అయితే 1960 దశకంలో నేరచరితులను పక్కన కూర్చోబెట్టడానికి ప్రజలు ఏమనుకుంటారోననే జంకు, భయం ఉండేది. కాలంతోపాటు పరిస్థితులు మారాయి. నేరచరితులు నేరుగా రాజకీయాల్లోకి దిగే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఇది ఎంతో కాలంగా గౌరవప్రదంగా రాజకీయమే జీవనంగా సాగించేకొందరు నేతల మనోవేదనగా మారింది. అప్పుడప్పుడు ఆ వేదన కట్టలుతెంచుకొని బయటకువస్తున్నది. గతంలో నేరచరితులను దూరంగాపెట్టాలనే విషయం అప్పటిఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్నిరాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. కొన్ని స్వచ్ఛందసంస్థలు వివిధ పార్టీలకు చెందిన పలువురు నేరచరితుల పేర్లను కేసుల రికార్డులతోసహా బయటపెట్టాయి. కానీ ఆయాపార్టీల వారికి టిక్కెట్లు ఇవ్వకుండా ఉండలేకపోయాయి. గతంలో ఒకసారి ఈవిషయం ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు విచిత్రమైన అనుభవం ఎదురైంది. కరీంనగర్‌లో ఎన్నికలప్రచారంలోపాల్గొంటూ నేరచరితులకు, సారా కాంట్రాక్టర్లకు టిక్కెట్లు ఇవ్వరాదని తమ పార్టీ నిర్ణయించిందని బహిరంగంగానే ప్రకటించారు. ఆ తర్వాత ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన విలేకరుల సమావేశంలో అలా ప్రకటించారు కదా అలాంటివారికి మీరెందుకు టిక్కెట్లు ఇచ్చారని ఒక విలేకరి ప్రశ్నించాడు. దానికి ఆయనవెంటనే స్పందిస్తూ 'ఏం చేయమంటావు బ్రదర్ వజ్రాన్నివజ్రంతోనే కోయాలి,దుష్టుడిని దుష్టుడితోనే కొట్టాలి' అని జవాబు ఇచ్చారు. ప్రత్యర్థులు దుష్టులు అవునో కాదోకానీ తమ పార్టీతరపున పోటీచేసేవారిలో దుష్టులు ఉన్నారని తేల్చేశారు. ఇది అక్కడున్న ఆనాటి తెలుగుదేశం నేతలకు చాలా ఇబ్బంది కలిగించింది. వాస్తవంగా చూస్తే ఎన్టీఆర్ అన్నది నూటికి నూరుపాళ్లు నిజం. ఇలా ఒకరిని చూసి మరొకరు నేరచరితులను రంగంలోకి దింపుతున్నారు. విజయమే లక్ష్యంగా గెలుపుగుర్రాలను ఎన్నుకుంటున్నారు తప్ప వారి నేరచరిత గురించి పట్టించుకోవడం లేదు. ఏయేనేరాల్లో శిక్షపడిన వారు ఎంతకాలం పోటీకి అనర్హులో స్పష్టంగా నిబంధనలున్నాయి. ఇప్పుడు తాజాగా అభియోగదశనుండే (చార్జ్‌షీట్)అనర్హతవేటు వేయాలనే అభ్యర్థనను కొందరు ప్రజాస్వామ్యవాదులు వాదన లేవనెత్తారు. పోలీసువ్యవస్థ ఎంతటి పతనఅవస్థకు చేరిందో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. అధికారంలో ఉన్నరాజకీయ నేతలను ఎదిరించి పనిచేయలేని దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ దురదృష్టపు పరిస్థితుల్లో అధికారంలో ఉన్నవారు తమ ప్రత్యర్థిపార్టీలకు చెందినవారిపై ఎప్పుడైనా, ఎలాగైనా కేసులు పెట్టించడం పెద్దకష్టం కాకపోవచ్చు. ఒకవేళ చార్జ్‌షీట్‌తోనే అనర్హతవేటుపడే పరిస్థితులువస్తే ఎన్నివేలమంది నేతలుముఖ్యంగా అధికారపార్టీకి వ్యతిరేకంగా ఉన్నవారు అనర్హులవుతారో వేరే చెప్పక్కర్లేదు. ఈ విషయంలో రాజ్యాంగ నిపుణులు, మేధావులు, న్యాయ కోవిదులు సుదీర్ఘంగా ఆలోచించి మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరంఉంది. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు మనసుపెట్టి ఆలోచించాల్సిన తరుణమిది. కొత్త చట్టాలు, సవరణలు అటుంచి ఉన్న చట్టాలను త్రికరణశుద్ధితో వేగవంతంగా దర్యాప్తులుజరిపి తీర్పులిస్తే ప్రజాస్వామ్యానికి ఎంతోమేలు జరుగుతుంది. ఇలాగే కొనసాగితే నేరచరితులు విజృంభించి రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకుంటారు. ప్రజాస్వామ్యం అపహాస్యమై అరాచకం ప్రబలిపోతుంది. ●



దేశం కోసం తమ జీవితాలను అర్పించగల, సర్వత్యాగాలు చేయగల, సర్వసన్నద్ధులైన యువకులు నేడు కావాలి.

స్వామి వివేకానంద



మనిషి తన చిత్తంలోని ప్రవృత్తులను నియంత్రించుకొని, తన వశంలో ఉంచుకోవడమే యోగం.

పతంజలి

# ప్రజాసమస్యలను పరిష్కరించే నాయకులు రావాలి

మేకిరి దామోదర్

తెలంగాణ శాసనసభకు ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులంతా ఖరారు అయ్యారు. అన్ని పార్టీలు తమ జాబితాను వెల్లడించాయి. ఆ మేరకు అభ్యర్థులకు బి ఫారములు ఇచ్చింది. తమతమ స్థానాల్లో అభ్యర్థులు ప్రచార హోరును పెంచుతున్నారు. కీలకపోరు, ప్రచారహోరు ఊపందుకొని దూసుకుపోతున్నారు. ప్రజా పాలకులంటే? ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఎన్నికల్లో ఓట్లద్వారా ఎన్నుకోగా పాలకులుగా అధికారపీఠాన్ని అధిష్టిస్తారు. పాలకుల్ని ప్రజలు మోస్తున్నా ప్రజలందరినీ వారు మోయాలి. ప్రజల కష్టాలను తొలగించి సంక్షేమ, సమ్మిళిత, సమసమాజాన్ని నిర్మిస్తూ పాలితుల రక్షణ బాధ్యతలు చేపట్టాలి. కన్నతండ్రి ఎలాబాధ్యతతో ఉంటాడో అలా ఉంటూ ప్రజల ప్రీతి పాత్రుడవ్వాలి. బిడ్డ ఏడుపు విని తల్లి ఎలా పరిగెడుతుందో అలా ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు నాయకుడు అలా పరుగెత్తాలి. అలాంటి వారే నిజమైన ప్రజాసేవకులు. లీడర్ అంటే వైబ్రేషన్ దండును ముందుండి నడిపించేవాడు. మంచికై పరితపించడం, ముక్కుసూటితనం నిజమైన నాయకుడి నైజం. జనాన్ని తన వెంట నడిపించుకునే నైపుణ్య శీలి. ఆత్మస్థైర్యాన్ని కొండంత నింపుకొని ప్రజాఅనుగ్రహాన్ని పొందుతూ అభద్రతా భావం లేనివాడే నాయకుడు. ఎంత చదువు ఉన్నా మిడిసిపడకుండా వినయంగా ఉండాలి. ఎన్ని అభివృద్ధి పనులు చేసినా ఓర్పుకలిగి ఉండాలి. ఎలాంటి స్వార్థం లేకుండా మంచి పనులు చేయాలి. ప్రజాపాలనంటే కల్లబొల్లి మాటలు చెప్పడం కాదు. పారదర్శకమైన ఆచరణే ఆ నాయకున్ని రక్షిస్తుంది. లేకుంటే ఎంతటి నాయకుడైనా ఓటర్ల మన్నను పొందనప్పుడు అగాదంలో పడిపోకతప్పదు. ఈ ప్రశ్న పాతదైనా నేటికీ ఎప్పటికీ ప్రశ్నలు ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి. మన రాష్ట్రంలోఎన్నికల ప్రక్రియ పార్టీల బి ఫారములతో గుర్తింపుపొంది ప్రచారం ముమ్మరంగా సాగుతుంది. తుఫాన్ వేగంతో మేనిఫెస్టోలో హామీల జోరు, ప్రచార హోరును చూస్తున్నారు. భరిస్తున్నారు ప్రజలు నాయకులు ఎసిబంగ్లాలు, అట్టహాసాలు, ఆర్భాటాలు వైభోగాలు వదిలిపెట్టి ప్రజల ఇళ్లముందు ఓట్లకోసమై వాలుతున్నారు. ఎవరి గొప్పలు వారు సభలు,సమావేశాల్లో,ర్యాలీలో ఊదరగొడుతున్నారు. ప్రత్యర్థుల బలహీనతలను ఓటరు మహాశయుల చెవులు పగిలేలా ఢంకా బజాయిస్తూ దండోరా వేస్తున్నారు. రాజకీయ పార్టీలు ఈ ఎన్నికల్లో వేస్తున్న ఎత్తులు, జిత్తులన్నీ ప్రజలను ప్రలోభపెట్టి అమలు కాని హామీలతో అధికారపక్షం అధికారాన్ని నిలుపుకోవడానికి ప్రతిపక్షం ఏదోలా అధికారాన్ని చేపట్టడానికి ప్రజలపై వల్లమాలిన ప్రేమ ఒలకబోస్తున్నారు. నేడు జరుగుతున్న ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో ఇలాంటి అవకతవకలు వల్ల రాత్రికి రాత్రే పార్టీలుమారడం చూస్తున్నాం. ఎన్నికల ప్రచారంలో రాజకీయపక్షాలకు దేశం, రాష్ట్రం మీద గాని ప్రజల మీదగాని ఏమాత్రమైనా గౌరవభావం, ప్రేమ,భక్తి ఉంటే ఏరులైపారుతున్న నల్లధనాన్ని, మద్యాన్ని, ఆల్‌ఫ్రీ హామీలను నిరోధించేందుకు రాజకీయాల్లో విలువల కోసం చేతులు కలపాలి. రాజకీయ పార్టీలన్నీ ధనవంతులనే ప్రజాప్రతినిధులుగా చేయాలనుకునే దౌర్భాగ్య సంస్కృతికి చరమగీతం పాడాలి. జాతీయ,ప్రాంతీయ, పార్టీలు ఆ దిశగా రాజకీయాల్లో నైతికవిలువలు పెంపొందేలా చిత్తశుద్ధిని ప్రదర్శించాలి. డబ్బులతో ఓట్లు కొనుగోలు చేసే హీన సంస్కృతి క్షమించరాని నేరం. అన్ని పార్టీలు తరతమ భేదాలు లేకుండా యధేచ్ఛగా ఆ మహా అపరాదానికి ఒడిగడుతున్నాయి. ఇలా కాసుల మూటలతో జనాన్ని ప్రలోభపెట్టిపార్టీలు దండుకుంటున్న ఓట్లు దేశానికి తీవ్రంగాచేటుచేస్తున్నాయి. ప్రజాస్వామ్య పాలనలో అధికారం పొందడానికి ప్రజలకు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలి. గెలిచే పదవిలోకి వచ్చాకమాట తప్పి, మడమ తిప్పుతున్నారు. పార్టీలు ఓట్లేసినప్రజలను అలా నిలువునాముంచివేస్తున్నాయి. అందుకే గతంలోనే ఎన్నికల సంఘం మీరు చేయగలిగేవే చెప్పండి. ఇచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తారు? ఎంత కాలం పూర్తిచేస్తారో మేనిఫెస్టోలో స్పష్టంగా వివరించండి అని హితబోద చేసింది. వారి హితబోధలు పార్టీలకు రుచించడంలేదు. ఇలా ఆపద మొక్కులు మొక్కడంలో పార్టీలు పోటీపడుతున్నాయి. గడువులోగా హామీలను నెరవేర్చని పార్టీలు గద్దె దిగిపోయేలా మరో ప్రత్యేకచట్టాన్ని అమలులోకి తీసుకురావలసిఉంది. ●

# ప్రజావాక్కు

## పర్యావరణహితంగా దీపావళి

**దీపావళి** దేశవ్యాప్తంగా ఆనందోత్సవాలతో జరుపుకునే వెలుగుల పండుగ. చెడుపై నుంచి సాధించిన విజయానికి ప్రత్యేకంగా ప్రజలు ఈ పండుగను జరుపుకుంటారు. ఈ రోజున ఆనందంతో ప్రతిఇంటా సాయంత్రంవేళ దీపాలు వెలిగించడం, బాణాసంచా కాల్చడంఆనవాయితీ. అయితే బాణాసంచా తయారీకి ఉపయోగించే ప్రమాదకర బేరియం, మెగ్నీషియం, సీసం, సోడియం తదితర రసాయనాల కారణంగా వీటిని కాల్చడం ద్వారా కాలుష్యం అధిక మోతాదులో విడుదలవుతుంది. ఈ పొగను పీల్చడం ద్వారా ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, రక్తపోటు, నాడీమండల సమస్యలు తలెత్తుతున్నాయి. సుప్రీం కోర్టు కూడా ప్రమాదకర రసాయనాలు కలిసిన బాణాసంచాపై నిషేధం విధించింది. ధ్వని, వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు దీపావళి పండుగను హరిత టపాసులతో జరుపుకోవాలి.

-చల్లా చంద్రశేఖర్‌రావు, కలువాయి, నెల్లూరుజిల్లా

## ప్రవర్తనలో మార్పురావాలి

**సమాజం** చాలాత్వరగా మారిపోతుంది. మానవుల మనస్తత్వం కూడా మారిపోయి మనిషి జీవితం యాంత్రికం అయిపోయింది. విద్య ద్వారా సంస్కారాలు అబ్బి మనిషి సమాజానికి ఉపయోగపడతాడని చాలా మంది మేధావులు భావించారు. కానిచదువు స్వార్థాన్ని ఉపాధిని కోరుకుంటున్నాయి. ఏ చదువు చదివితే విదేశాలకు వెళ్లవచ్చు అని ప్రతివారు ఆలోచిస్తున్నారు. అన్యాయం జరిగితే ప్రశ్నించే 'ఆ నలుగురు' నేడు ఎక్కడా కనిపించరు. ఆనలుగురు స్వార్థపరులైపోయారు. కనుక మనిషిపై మనిషి నియంత్రణ లేదు. చదువు కేవలం ఉద్యోగం కోసమే. 'మేము మా కోసమే అనే ధోరణి మాత్రం రాబోవు తరాలకి చేటు తెస్తుంది. ఇది సమాజానికి ఎంతో నష్టం.

-వి. కనకమ్మ, విశాఖజిల్లా

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం

**తెలంగాణ** రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలకు జాతీయపార్టీలు, ప్రాంతీయ పార్టీలు కొన్ని మేనిఫెస్టోలను సిద్ధం చేశాయి. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం తమతమ రాజకీయ పార్టీలలో వారి సంక్షేమం కోసం, వారి జీవన విధానం కోసం ఆర్థిక, సామాజిక రాజకీయ అంశాలను క్షుణ్ణంగా పరీక్షించి తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని, వారి జీవితాలను మెరుగుపరచాలని ప్రతి తెలంగాణ ఉద్యమకారుడు కోరుకుంటున్నాడు.

-రాపాక రవీందర్, జనగాం

## రెడ్లు, కమ్మలు బిసిలే!

**ఇటీవల** కాలంలో మనదేశంలో కులాల కుమ్ములాటలు పెరిగిపోతున్నాయి. మన రెండు తెలుగు రాష్ట్రాల్లో అదే పరిస్థితి. ప్రాచీన కాలంలో మనదేశంలో వర్ణాలు నాలుగు మాత్రమే. బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ, శూద్ర కులాలు. అప్పటి పరిస్థితుల్లో శూద్రకులాలపై అగ్రవర్ణాల వారికి సేవలు చేయడం. కాని వారి దాష్టికం భరించలేక శూద్రకులాల నుంచి అగ్రవర్ణాల వారి ఆధిపత్యాన్నికి ఎదురు తిరిగిన కులాలు రెడ్లు, కమ్మలు. శూద్ర కులాలలో అనేక ఉపకులాలు ఉన్నాయి. ఆర్థికంగా ఎదిగిన బిసిలే రెడ్లు,కమ్మలు. ఈ రెండు కులాలు మన తెలుగు రాష్ట్రాల్లోనే ఉంటాయి. పూర్వకాలంలో గ్రామపెద్దను రెడ్డి అని పిలిచేవారు. కాలక్రమేణా అది కులంగా రూపాంతరం చెందింది. ఉత్తరప్రదేశ్‌లో యాదవులు అగ్రవర్ణాలవారు. మనరాష్ట్రంలో బిసిలు. అందువలన కులాల కుమ్ములాటలు వద్దు.

-సరికొండ రవిప్రకాశరాజు, సూర్యాపేట జిల్లా

## బస్ సౌకర్యం కల్పించాలి

**మహబుబాబాద్** జిల్లా నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండల కేంద్ర పరిధిలో ఉన్న కోమటిపల్లి, చుట్టుపక్కల గిరిజన తండాలకు బస్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అత్యవసర సమయాల్లో ప్రతి పనికి కేసముద్రం, మహబూబాబాద్ లాంటి టౌన్‌లకు వెళ్లాలంటే ఏకైక రవాణా సాధనం ప్రైవేట్ ఆటోలే శరణ్యం. ఈ ఆటోలో ప్రయాణించడం అంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకోవడం. ఓవర్‌లోడ్ వల్ల చాలాసార్లు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. కావున రవాణా శాఖ అధికారులు వెంటనే బస్ సౌకర్యం కల్పించాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## ప్రజా సమస్యలపై స్పందించాలి

**ఎలక్ట్రానిక్** మీడియా రంగంకాని, ప్రింట్ మీడియా రంగం కాని దశాబ్దాల కాలంక్రితం నాటితోపోలిస్తే ప్రస్తుతం చాలా వేగవంతంగా సమాచారాన్ని సేకరించగలుగుతోంది. ఒక పాతిక సంవత్సరాలక్రితం సమాచార వ్యవస్థ విస్తరించడానికి టెక్నాలజీ అందుబాటులో లేక చాలా అవరోధాలు ఉండేవి. కానీ నేడు టెక్నాలజీ పెరిగి అన్నిరంగాలతోపాటు సోషల్‌మీడియా విస్తృతంగా వాడకం పెరిగాక క్షణాల్లో ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగినా వెంటనే మీడియాకు అందుతోంది. కానీ ప్రస్తుతం గ్రామాల్లోను, చిన్న పట్టణాల్లోనూ జరుగుతున్న కష్టనష్టాలు, రైతులు, మహిళలు, విద్యార్థులు,ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు వెలుగులోకి రావడం లేదని ప్రజల భావన.

-జి.వేణుగోపాల్, హైదరాబాద్

# విద్యాహక్కు పరిరక్షణ అందరి బాధ్యత

ఎస్.రామకిష్టయ్య

ప్రతి సంవత్సరం నవంబరు 11న దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. దీన్నే రాష్ట్రీయ శిక్షా దివస్ అని కూడా పిలుస్తారు. దేశంలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును జాతీయ విద్యా దినోత్సవంగా పాటిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చాక మనదేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ పని చేశారు. 1947 నుంచి 1958 వరకు తన బాధ్యతల్ని సమర్థంగా నిర్వహించారు. భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా కూడా ఆయన సేవలందించారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని 2008 నుంచి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. విద్యను ప్రాథమిక హక్కుగా చేశారు. విద్యాహక్కు చట్టం హామీ ఇచ్చిన విధంగా పిల్లలను వాళ్ల వయసుకు తగిన తరగతిలో చేర్పించి విద్యనందించడము ఒక సవాలే. యునిసెఫ్ ప్రకారం దాదాపు సగం మంది, ప్రణాళిక సంఘం అంచనా ప్రకారం సుమారు 43 శాతం మంది బాలబాలికలు ఎనిమిదో తరగతిలోపే బడి మానివేస్తున్నారు. షెడ్యూల్డ్ కులాల్లో ఇది 55 శాతం, షెడ్యూల్డ్ తెగల్లో 63 శాతం దాకా ఉందని అంచనా. విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు. సరైన ఉపాధ్యాయుడి వద్ద విద్యను అభ్యసించడం కూడా హక్కే. కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యాయులను అధికంగా తయారు చేయలేకపోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్ని బోధి స్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపా ధ్యాయుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తిని అంది స్తాడు. గురువుల బోధనతోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసు కుంటారు. ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మనదేశంలోనే ఉన్నట్లు వెల్లడైంది. నాణ్యమైన విద్యనందించడం ద్వారా ప్రతి ఒక్కరూ అవసరమైన స్థాయిల్లో చదువు నేర్చుకుని, తర్వాతి తరగతిలోకి ప్రవేశించగలిగేలా చేయాల్సిన బాధ్యత పాఠశాలలపై ఉంటుందనీ చట్టం పేర్కొంటోంది. న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైనవారు ఆదర్శంగా నిలిచారు. విశ్వామిత్రుడు, సాందీపుడు, పరశురాముడు, ఆదిశంకరాచార్యులు, ద్రోణాచార్యులు, పరమహంసమొదలైన వారంతా పేరొందిన గురువులు.



విద్య అనే ఆస్తిని సమానంగా పంచగల శక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ,అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతో మంది ఉపాధ్యాయులు నాయకులయ్యారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారతదేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ఆయన పుట్టిన రోజును మనదేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటాం. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా పదవీకాలం ముగియగానే చెన్నైలోని అన్నా విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు. బోధన చేస్తూనే ఆయన తుదిశ్వాస విడిచారు. యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు. జ్ఞానసముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. నీతివంతమైన జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దగలగాలి. సమాజాలు మారొచ్చు. సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది. ఈ విషయాన్ని యువ ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలి. విద్యార్థుల భవిష్యత్‌పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని విద్యార్థులకు అందించవలసి ఉంటుందని కొఠారి కమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేక మంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖస్థానాన్ని ఏర్పరుచుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టేవారు తమ వృత్తిని ప్రేమించే లక్షణం కలిగి ఉండాలి. తాము భావి పౌరులను తీర్చిదిద్దుతు న్నామనే భావన ఉండాలి. విద్యార్థి ఎగిరే గాలిపటం అయితే దానికి ఆధారమైన దారం గురువు. ఉపాధ్యాయులు తమ మేధో సంపత్తిని పెంపొందించుకోవాలి. తమ జీవితకాలంలో కనీసం నాలుగు తరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. వృత్తినైపుణ్యాల పెంపు, కంప్యూటర్ వినియోగం, డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను నిర్వహించాలి. బాలబాలికల్లో విద్యాప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేయాలి. ఉపాధ్యాయ లోకం రిమోట్ లెర్నింగ్ అందించడానికి, వెనకబడుతున్న విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి, అభ్యాస అంతరాలను తగ్గించేలా ఉపాధ్యాయులు కృషిపరంగా ఇది చాలా కీలక సమయం. ఉపాధ్యాయుడు తన బోధనాపద్ధతుల్ని పునఃసమీక్షించుకొని తదనుగుణంగా విద్యార్థులను నవ సమాజానికి అందించాలి. ఒకప్పుడు గుమాస్తాలను తయారు చేసే విధంగా విద్యా లక్ష్యం ఉండేది. నేడు సామాజిక ప్రాధాన్యతలు మారిపోయాయి. దేశానికి పరిశోధకులు కావాలి. వ్యక్తుల స్వభావాన్ని, సామర్థ్యాన్ని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ప్రవచించిన అబ్దుల్ కలాం పలుకులకు సార్థకత చేకూర్చాలి. నేటి యువ ఉపాధ్యాయులు అందకు కంకణబద్ధులై వృత్తిని నిబద్ధతతో నిర్వర్తించాలి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉత్తర గాజాలో భీకరంగా భూతల పోరు


## హమాస్ కీలక కమాండర్ల హతం : ఐడిఎఫ్



**ఖాన్ యూనిస్, నవంబరు 10:** భూతల పోరులో కీలక దశకు చేరుకున్నామని ప్రకటించిన ఇజ్రాయెల్ దళాలు గాజా నగరంలో తీవ్ర పోరు సాగిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఉత్తర గాజాలో తమ గ్రౌండ్ ఫోర్సెస్ అనేక మంది హమాస్ ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) వెల్లడించింది. ఇందులో ఆ ముఠాకు చెందిన నఖ్బా విభాగంలో కీలక కమాండర్లు కూడా హతమైనట్లు తెలిపింది. గత నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన నరమేధంలో ఈ నఖ్బా దళాలు కీలకంగా పాల్గొన్నాయి. ఈ నేపథ్యంలో భూతల దాడుల్లో ఈ విభాగంపై ఐడిఎఫ్ నిఘా పెట్టింది. షిన్‌బెట్ సెక్యూరిటీ ఏజెన్సీ ఇచ్చిన నిఘా సమాచారంతో జబాలియా ప్రాంతంలో ఐడిఎఫ్ దళాలు భీకర దాడులు చేపట్టాయి. ఈ దాడుల్లో నఖ్బా కీలక కమాండర్లు అహ్మద్ మౌసా, అమర్ అల్హంది హతమైనట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. అక్టోబరు 7న ఇజ్రాయెల్ ఆర్మీ పోస్ట్, జికిమ్ బేస్‌పై దాడికి మౌసా నాయకత్వం వహించినట్లు ఐడిఎఫ్ తెలిపింది. మరోవైపు, ఉత్తర గాజాలో చాలా దూరం చొచ్చుకొచ్చిన ఐడిఎఫ్ దళాలు.. అతిపెద్ద అల్ షిఫా ఆస్పత్రి సమీపంలోకి చేరుకున్నాయి. ఈ ఆస్పత్రి కింద.. హమాస్ ప్రధాన కమాండ్ సెంటర్ ఉందని, దానిని గుర్తించామని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ప్రస్తుతం అక్కడ హమాస్ దళాలతో తీవ్రపోరు జరుగుతోందని తెలిపింది. ఈ పోరులో పలువురు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు తెలిపింది. మరోవైపు, ఈ ఆస్పత్రిపై ఇజ్రాయెల్ జరిపిన బాంబు దాడిలో 13 మృతి చెందినట్లు గాజా ఆరోగ్య శాఖ వెల్లడించింది.

**యుద్ధం విస్తరణ అనివార్యమే: ఇరాన్**

ఇదిలా ఉండగా.. గాజాలో ఇజ్రాయెల్ దాడులను ఇరాన్ మరోసారి తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల కారణంగా గాజాలో పౌరుల మరణాలు పెరుగుతున్నాయని, ఈ పరిస్థితులు చూస్తుంటే.. యుద్ధం మరిన్ని ప్రాంతాలకు విస్తరించడం ఖాయంగానే కన్పిస్తోందని ఇరాన్ విదేశాంత మంత్రి హోస్సేన్ అమిరబ్దుల్లా హెచ్చరించారు. 'గాజాలో పౌరుల నివాసాలపై ఇజ్రాయెల్ తమ దాడులను నానాటికీ విస్తరిస్తోంది. అటు అమెరికా దౌత్య ప్రయత్నాలు చేస్తూనే.. తమ నౌకాదళాన్ని తూర్పు మధ్యధరా సముద్రంలో మోహరిస్తోంది. ఇవన్నీ చూస్తుంటే యుద్ధం మరిన్ని ప్రాంతాలకు విస్తరించడం అనివార్యంగా కన్పిస్తోంది' అని ఇరాన్ మంత్రి వ్యాఖ్యానించారు.



## కాల్పుల విరమణ అంటే హమాస్‌కు లొంగిపోవడమే

### ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

**జెరూసలేం, నవంబరు 10:** తమ దేశంపై ఉగ్రదాడికి పాల్పడిన హమాస్ సంస్థను అంతమొందించే లక్ష్యంతో గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తోంది. ఈ సమయంలో కాల్పుల విరమణ అంటే హమాస్‌కు లొంగిపోవడమే అవుతుందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అన్నారు. తమ సైనిక ఘర్షణకు ఎటువంటి టైంటేబుల్ లేదని అంతర్జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ వెల్లడించారు. అలాగే అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు, తనకూ మధ్య ఎలాంటి విభేదాలు లేవని చెప్పారు. అయితే..యుద్ధంలో మానవతా విరామం ఇచ్చేందుకు ఆయన అనుకున్న దానికంటే ఆలస్యమైందన్నారు. మానవతా కారిడార్ల ద్వారా ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లడానికి, బందీల విడుదలకు ఉత్తర గాజాలో జరుపుతోన్న పోరుకు రోజూ నాలుగు గంటలు విరామం ఇవ్వడానికి ఇజ్రాయెల్ అంగీకరించింది. ఇదొక కీలక అడుగు అని శ్వేతసౌధ ప్రతినిధి జాన్ కిర్బీ అభివర్ణించారు. అయితే కాల్పుల విరమణకు మాత్రం ఇజ్రాయెల్ ససేమిరా అంది. 'హమాస్‌తో కాల్పుల విరమణ అంటే లొంగిపోడమే. సైన్యం యుద్ధంలో దూసుకుపోతోందని భావిస్తున్నారు. ఈ యుద్ధానికి ఎంత సమయం పట్టినా.. మా పని కొనసాగిస్తాం. అలాగే ఘర్షణ విషయంలో ఎలాంటి టైమ్‌టేబుల్ లేదు' అని బెంజమిన్ వెల్లడించారు. అలాగే గాజాలో సుదీర్ఘకాలం ఉండే ప్రణాళిక ఏదీ తమ వద్ద లేదని చెప్పారు. 'మేం గాజాను పాలించాలని అనుకోవడవం లేదు. దానికి ఆక్రమించుకోవాలని అనుకోవట్లేదు. ఎవరినీ తరలించం. కానీ ఆ ప్రాంతానికి మెరుగైన భవి ష్యత్తు ఇవ్వాలని కోరుకుంటున్నాం. పేదరికంలో ఉన్న ఆ నగరాన్ని పునర్నిర్మించాలి. అక్కడ ప్రజా ప్రభుత్వం రావాలి' అని తన ఆలోచనను తెలి పారు. అలాగే హంతకులను అంతమొందించేందుకు సైన్యం సిద్ధంగా ఉండాలన్నారు. దానివల్ల హమాస్ వంటి సంస్థలు తిరిగి పుట్టు కురాకుండా నిరోధించడం వీలవుతుందని చెప్పారు. గత నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ సృష్టించిన నరమేధంలో సుమారు 1400 మంది మృతిచెందారు. దానికి ప్రతీకారంగా గాజాపై జరుపు తోన్న దాడుల్లో ఇప్పటిదాకా 10,500 మంది పౌరులు మరణించారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.



## చెత్తకుప్పలో లభ్యమైన నకిలీ రూ.25కోట్లు

**బెంగళూరు,నవంబరు10:** ఓ చెత్తకుప్పలో లభ్యమైన రూ.25కోట్ల విలువైన అమెరికన్ కరెన్సీ నోట్లు నకిలేవని పోలీసులు వెల్లడించారు. కర్నాటక రాజధాని బెంగళూరు శివారులో చెత్త ఎరుకునే వ్యక్తికి అక్కడి చెత్తకుప్పలో రూ.25కోట్ల విలువైన అమెరికన్ డాలర్లు లభ్యమైందన్న విషయం తెలిసిందే. వాటిని క్షణ్ణంగా పరిశీలించగా ఆ నోట్లు నకిలీవిగా తేలాయి. పోలీసులు ఈ విషయాన్ని వెల్లడించారు. వాటిని రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బిఐకి పంపగా ఆనోట్లు ఫోటోకాపీ లేదా ప్రింట్ తీసినవిగా అధికారులు తెలిపారన్నారు. సల్మాన్ షేక్ అనే ఇటీవల బెంగళూరు శివారులో చెత్త ఏరుకుంటుండగా అమెరికన్ డాలర్లు కట్టలు 23 కనిపించాయి. అతడి యజమానికి సామాజిక కార్యకర్త ద్వారా ఈ వ్యవహారం బెంగళూరు పోలీసులవద్దకు చేరింది. ఈ మొత్తం 25కోట్లు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. ఈ నోట్లపై కొన్ని రకాల రసాయనాలను పూసినట్లు గుర్తించారు. బ్లాక్ డాలర్ స్కామ్‌కు పాల్పడుతున్న ముఠాకి చెందిన వారు ఈ కరెన్సీ నోట్లను అక్కడ వదిలేసి వెళ్లిపోయి ఉంటారని అనుమానించారు. డబ్బుతోపాటు ఐరాస ముద్రతో కూడిన ఓ లేఖ కూడా షేక్‌కు లభించింది. దక్షిణ సూడాన్‌లోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు సాయం కోసం ఐరాస భద్రతామండలి ఆమోదంతో ఎకనామిక్‌ఫైనాన్షియల్ కమిటీ ప్రకటించి ప్రత్యేక నిధి అని రాసి ఉంది. ఈ క్రమంలోనే అవి నిజమైన డాలర్లేనా? నకిలీవా? అని గుర్తించేందుకు వాటిని ఆర్బీఐకు పంపగా చివరకు నకిలీవిగా తేలాయి. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



కృత్రిమ వర్షానికి ముందే మోస్తరు వాన ..

## ఢిల్లీ వాసులకు కాలుష్యం నుంచి స్వల్పఊరట

**న్యూఢిల్లీ,నవంబరు10 :** అర్థరాత్రి కురిసిన వర్షంతో ఢిల్లీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఉదయం కాలుష్యం కాస్త తగ్గి గాలి నాణ్యత మెరుగుపడింది. తీవ్రవాయుకాలుష్యంతో అల్లాడిపోతున్న దేశ రాజధాని ఢిల్లీ వాసులకు శుక్రవారం కాస్త ఊరట లభించింది. గురువారం అర్థరాత్రి నుంచి కురిసిన ఓమోస్తరు వర్షంతో ఈ ఉదయం వాయు నాణ్యత స్వల్పంగా మెరుగుపడింది. నేడు కూడా వర్షం పడే అవకాశమున్నట్లు వాతావరణశాఖ అంచనావేయడంతో ఢిల్లీ ప్రజలకు కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు. పశ్చిమ గాలులు దిశవ వార్చుకోవడంతో వాయు భారతంలో కొన్ని చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలో కూడా నిన్నఅర్థరాత్రి నుంచి మోస్తరు వర్షం కురిసింది. దీంతో శుక్రవారం ఉదయం 7గంటల ప్రాంతంలో ఢిల్లీ సగటు గాలి నాణ్యత సూచీ 408కి తగ్గింది. నిన్న సాయంత్రం ఇది 437గా నమోదైంది. శుక్ర, శనివారాల్లో కూడా ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలో వర్షం కురిసే అవకాశముందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. దీంతో దీపావళి నాటికి ఢిల్లీలో వాయు కాలుష్యం మరింత తగ్గే అవకాశం ముందుందని ఐఎండీ పేర్కొంది. ఢిల్లీలో గత వారం రోజులుగా వాయునాణ్యత విపరీతంగా క్షీణించి ప్రమాదస్థాయికి పడిపోయింది. అంతటా విషపూరిత పొగమంచు కమ్మేసింది. ఈ నేపథ్యంలో కాలుష్యనియంత్రణకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం ఈ నెల 20నకృత్రిమ వర్షం కురిపించాలని యోచించింది. ఐఐటీ కాన్పూర్‌తో కలసి మేఘమథనం జరిపే అంశాన్ని కేంద్రం దృష్టికితీసుకెళ్లింది. ఈ లోగా వర్షం కురుస్తుండంతో కాస్త ఉపశమనం కల్పించింది. సరి-బేసితో రద్దీ తగ్గుతుంది. ఢిల్లీ వాయు కాలుష్యంపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు కాలుష్యనివారణకు చర్యలు చేపట్టాలని పొరుగురాష్ట్రాలను ఆదేశించింది. దీనిపై ఆప్ సర్కారు న్యాయస్థానానికి అపడవిట్ దాఖలు చేసింది. సరి-బేసివిధానం వల్ల రహదారులపై రద్దీ తగ్గుతుందని ఢిల్లీ ప్రభుత్వం పేర్కొంది. దీని ద్వారా రవాణా పెరగడంతోపాటు 15శాతం ఇంధనం తుగ్గతుంది. రోడ్లపై వాయుకాలుష్యం నియంత్రణ ఉంటుంది అని కోర్టుకు తెలియజేసింది.

# సంకీర్ణ దళాలపై నాలుగుసార్లు దాడులు!



**సిరియా,నవంబరు 10 :** పశ్చిమాసియాలో పరిస్థితి ఉద్రిక్తంగా మారుతోంది. తాజాగా అమెరికా, సంకీర్ణ దళాలపై దాడులు జరిగాయి. పశ్చిమాసియాలో ఉన్న అమెరికా దళాలపై బుధవారం సాయంత్రం నాలుగుసార్లు దాడులు జరిగాయి. సిరియాలోని ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ ఆయుధగారాన్ని అమెరికా పేల్చేసినప్పటి నుంచి ఈ దాడులు మొదలయ్యాయి. బుధవారం సాయంత్రం తూర్పు సిరియాలోని గ్రీన్ విలేజ్ వద్ద ఒమర్ చమరు క్షేత్రం సమీపంలోని అమెరికా సైనికులు గాయపడ్డారని పెంటగాన్ ప్రతినిధి సబ్రీనా సింగ్ గురువారం వెల్లడించారు. ఇక గురువారం ఇరాన్‌లోని అల్-అసద్ ఎయిర్ బేస్ వద్ద తమదళాలపై ఒక డ్రోన్ దాడికిదిగిందని చెప్పారు. అక్టోబర్ 17వ తేదీ నుంచి అమెరికా, సంకీర్ణ దళాలప ఇప్పటి వరకు మొత్తం 46సార్లు దాడులు జరిగాయి. వీటిలోలన మొత్తం 56 మంది సైనికులు గాయపడ్డారని సింగ్ వెల్లడించారు. ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ బలగాలపై అమెరికా బుధవారం రెండోసారి గగనతల దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో తొమ్మిది మంది మృతి చెందినట్లు సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స చీఫ్‌రమీ అబ్దెల్ రెహమాన్ వెల్లడించారు. ఇరాక్, సిరియాలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ మదద్దతున్న సాయుధ బలగాలు గత కొన్ని రోజుల్లో12సార్లు దాడి చేశాయి. వాటి ప్రతీకారంగానే అమెరికా ఈ దాడులు చేస్తోంది. ఇజ్రాయెల్‌లోని ఇలాట్ ప్రాంతంలో ఓ పాఠశాలపైశుక్రవారం డ్రోన్ దాడి చేసింది. దీనిని సిరియా నంఉచి ప్రయోగించినట్లు గుర్తించారు. దీంతో డ్రోన్ ప్రయోగించిన వారిపై తమ దళాలు ఎదురు దాడి చేసినట్లుఐడీఎఫ్ ఒక ప్రటటనలో వెల్లడించింది.

కాకపోతే ఈ ఘటన వెను ఎవరున్నారో మాత్రం వెల్లడించలేదు. వీటికి ఐడీఎఫ్ తీవ్రంగా ప్రతిస్పందిస్తుందని హెచ్చరించింది. దాడి జరిగిన సమయంలో ఆ పాఠశాలలో 40 మంది విద్యార్థులున్నట్లు సమాచారం.



## బరితెగించిన పాక్ రేంజర్స్

**శ్రీనగర్,నవంబరు10:** కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ పాకిస్తాన్ రేంజర్స్ జరిపిన కాల్పుల్లో సరిహద్దు భద్రతాదళం (బీఎస్ఎఫ్) హెడ్ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబా జిల్లాలోని రామ్‌గఢ్‌సెక్టార్‌లో భారత్-పాక్ సరిహద్దువెంట గురువారం ఈ ఘటన జరిగింది. సరిహద్దు ఔట్‌పోస్టువద్ద ఉన్న 50ఏళ్ల లాల్ ఫామ్ కీమాపై కాల్పులు జరపడంతో రక్తమోడుతున్న ఆయనను వెంటనే స్థానిక ఆస్పత్రికి, మెరుగైన చికిత్సకోసం జమ్మూలోని జీఎంసీ ఆస్పత్రికి తరలించినా ప్రాణాలు దక్కలేదని ఆర్మీ అధికారులు వెల్లడించారు. పాక్‌రేంజర్ల కాల్పులకు ధీటుగా బీఎస్ఎఫ్ బలగాలు కాల్పులమోత మోగించాయి. సమీపంలోని జెర్డా గ్రామంపైనా పాక్ రేంజర్లు కాల్పులు జరపారని ఆర్మీ ఒక ప్రకటనలో పేర్కొంది.

# విద్యుత్ తీగలు తెగి 20 మంది భక్తులకు షాక్!

## కర్ణాటకలోని హసనాంబ ఆలయంలో తొక్కిసలాట




**బెంగళూరు, నవంబరు 10:** కర్ణాటకలోని హసన్ జిల్లాలో ఉన్న ప్రఖ్యాత హసనాంబ ఆలయం వద్ద తొక్కిసలాట చోటుచేసుకుంది. విద్యుత్ తీగ తెగిపడటంతో కొంతమంది భక్తులు కరెంట్ షాక్‌కు గురయ్యారు. దీంతో అక్కడే ఉన్న ఇతర భక్తులు ఒక్కసారిగా భయాందోళనకు గురై పరుగులు పెట్టారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో కొందరికి తీవ్ర గాయాలయ్యాయి. హసనాంబ ఆలయం ఏడాదిలో వారం రోజుల మాత్రమే తెరిచి ఉంటుంది. ఏటా దీపావళికి ఏడు రోజులు ముందు ఆలయాన్ని తెరుస్తారు. ఈ సందర్భంగా అక్కడ ఉత్సవాలను నిర్వహిస్తారు. ఏటాలాగే ఈ యేడా కూడా ఆలయంలో నవంబర్ 2 నుంచి వార్షిక హసనాంబ జాతర మహోత్సవం జరుగుతోంది. ఈ ఉత్సవం నవంబర్ 14తో ముగియనుంది. దీంతో రాష్ట్ర నలుమూలల నుంచి వేల సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివస్తున్నారు. శుక్రవారం కూడా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయ సందర్శనకు పోటెత్తారు. అమ్మవారి దర్శనం కోసం మధ్యాహ్నం క్యూలో నిల్చున్న సమయంలో విద్యుత్‌తీగ తెగి పడటంతో 20 మంది భక్తులు కరెంట్ షాక్‌కు గురయ్యారు. దీంతో భయాందోళనకు గురైన భక్తులు క్యూ నుంచి బయటకు వచ్చేందుకు పరుగులు తీశారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాటచోటుచేసుకుంది. ఈ ఘటనలో కొందరికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన ఆలయ నిర్వాహకులు స్థానిక పోలీసులు క్షతగాత్రులను చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వారికి ఎలాంటి ప్రాణాపాయంలేదని హసన్ ఎస్పీ మహ్మద్ సుజిత తెలిపారు. ఈ హసనాంబ ఆలయానికి ఓ ప్రత్యేకత ఉంది. సంవత్సరం పొడవునా ఈ ఆలయం తెరిచి ఉండదు. యేడాదిలో వారంరోజులు మాత్రమే ఆలయం భక్తులకు అందుబాటులో ఉంటుంది. దీపావళికి ఏడు రోజుల ముందు ఈ దేవాలయం తలుపులను తీస్తారు. దీపావళి రోజున ఆలయాన్ని మూసివేస్తారు. ఆ సమయంలో అమ్మవారిని ఉదయం 7గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సందర్శించుకోవచ్చు. ఆలయాన్ని మూసే ముందు నెయ్యితో దీపం వెలిగిస్తారు. రెండు బస్తాల బియ్యం, నీరు పెట్టి ఆలయ తలుపుల్ని వేసేస్తారు. ఆ నెయ్యి దీపం తిరిగి ఆలయ తలుపులు తెరిచే వరకు వెలుగుతూనే ఉంటుందట. పువ్వుల కూడా వాడిపోవని, దేవత ముందు పెట్టిన రెండు బస్తాల అన్నం కూడా వేడిగానే ఉంటుందని స్థానికులు చెబుతారు. అది కూడా తినడానికి అనుకూలంగానే ఉంటుందని, ఆలయ తలుపులు తెరిచిన తర్వాత ఆ అన్నాన్ని భక్తులు ప్రసాదంగా తీసుకుంటారని చెబుతారు.

## ప్రపంచంలోనే మొట్టమొదటి చికన్‌గున్యా టీకాకు అమెరికా అనుమతి!



**న్యూఢిల్లీ, నవంబరు 10:** ప్రపంచంలోనే మొట్టమొదటి సారి చికున్‌గన్యా జ్వరాల నివారణకు తయారు చేసిన టీకాకు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఆమోదముద్ర వేసింది. దోమల కారణంగా వ్యాపించే ఈ వ్యాధితో జ్వరం, తీవ్రమైన కీళ్ల నొప్పులు వస్తాయి. శిశువులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. ఇటీవల కాలంలో దీని వ్యాప్తి కూడా తీవ్రమవుతోంది. ఈ నేపథ్యంలో టీకాకు ఎఫ్‌డిఎ అనుమతులు రావడంతో ప్రపంచ వ్యాప్తంగా దీనిని విడుదల చేయడానికి మార్గం సుగమమైంది. ఈ వ్యాక్సిన్‌కు ఇక్స్‌చిక్ అనే పేరు పెట్టారు. ఐరోపా కంపెనీ వాల్నెవా దీనిని తయారు చేసింది. దీనిని 18 ఏళ్లు ఆ పై వయసు వారు తీసుకోవాలి. సింగిల్ షాట్ అవసరమవుతుంది. ముఖ్యంగా ఈ గ్రూపు వయస్సు వారే గన్యా జ్వరాలకు గురవుతుంటారు. గన్యా తీవ్రమైన దీర్ఘకాల ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. ముఖ్యంగా పెద్దలు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారిలో ఇది ఎక్కువ సమస్యలు సృష్టిస్తుంది అని ఎఫ్‌డిఎ సీనియర్ అధికారి పీటర్ మార్క్స్ అన్నారు. ప్రస్తుతం ఈ వ్యాధి చికిత్సకు ఖచ్చితమైన ఔషధాలు లేవు. ముఖ్యంగా తేమ వాతావరణం ఎక్కువగా ఉండే దక్షిణ అమెరికా, ఆఫ్రికా, దక్షిణా సియా దేశాల్లో గన్యా జ్వరాల వ్యాప్తి తీవ్రంగా ఉంది. ఈ ప్రాంతంలో వైరస్ వ్యాప్తి ఆధారంగా అంతం చేయలేని వ్యాధిగా మారింది. గత 15 ఏళ్లలో ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాధి 50 లక్షల మందికి సోకి ఉంటుందని అంచనా. ముఖ్యంగా దురదలు, తల, కండరాల నొప్పులు, కొందరికి కీళ్ల నొప్పులు తీవ్రంగావస్తాయి. కీళ్లనొప్పులు తగ్గేందుకు నెలల నుంచి సంవత్సరాలు పట్టవచ్చని అమెరికా ఎఫ్‌డిఎ వెబ్‌సైట్ చెబుతోంది. రోగి సాధ్యమైనంత విశ్రాంతి నివ్వడం, ద్రవాలు ఎక్కించడం, ఒళ్లునొప్పులు, జ్వరానికి మందులు వాడతారు.

## కేజ్రీవాల్‌పై కాషాయ పాలకుల భారీ కుట్ర: ఆప్ నేత సంజయ్ సింగ్



**న్యూఢిల్లీ, నవంబరు 10:** ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను మద్యం కుంభకోణంలో ఇరికించేందుకు భారీ కుట్రకు కాషాయ పాలకులు తెరలేపారని ప్రస్తుతం జైలులో ఉన్న ఆప్ నేత సంజయ్ సింగ్ ఆరోపించారు. ఎక్సైజ్ పాలసీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సంజయ్‌సింగ్‌ను ఢిల్లీలోని రోజ్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ వీడియోను ఆప్ ట్విట్టర్‌లో షేర్ చేసింది. కేజ్రీవాల్‌ను ఇరికించేందుకు భారీ కుట్ర జరుగుతోంది. ఆయనను అరెస్ట్ చేయడమే కాదు కాషాయ పాలకులు ఆయనకు హాని తలపెట్టేందుకు పెద్ద స్కెచ్ వేస్తున్నారని సింగ్ ఈ వీడియోలో పేర్కొన్నారు. మద్యం స్కామ్‌కు సంబంధించి గత నెలలో ఇడి సంజయ్‌సింగ్‌ను ఆయన నివాసంలో సుదీర్ఘంగా ప్రశ్నించిన అనంతరం అదుపులోకి తీసుకుంది.

లిక్కర్ స్కామ్‌కు సంబంధించి మనీల్యాండరింగ్ కేసులో ప్రశ్నించేందుకు ఇడి కేజ్రీవాల్‌కు ఇటీవల సమన్లు జారీ చేసిన నేపథ్యంలో సంజయ్‌సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. బిజెపి కన్నుసన్నల్లోనే ఇడి తనకు సమన్లు జారీ చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. కాగా ఇదే కేసులో అరవింద్ కేజ్రీవాల్ సహచరులు మనీష్‌సిసోడియా, సంజయ్‌సింగ్‌లు ఇడి కస్టడీలో ఉన్నారు.



## పూరీ ఆలయంలో తొక్కిసలాట, 10 మంది భక్తులకు గాయాలు

**భువనేశ్వర్, నవంబరు 10:** ఒడిశాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పూరీజగన్నాథ ఆలయంలో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో సుమారు 10 మంది భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. పూరీ శ్రీమందిర్‌లో మంగళ హారతి సందర్భంగా ఈ తొక్కసలాట చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఒడిశాలో గత పౌర్ణమినుంచి కార్తీక మాసం ప్రారంభమయింది. ఈ నేపథ్యంలో కార్తీకమాసం శుక్రవారాన్ని పురస్కరించుకుని నేడు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయ సందర్శనకు వెళ్లారు. ఈ క్రమంలో ఉదయం ఆలయంలో మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనానికి అనుమతించారు. దీంతో ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో భక్తులుఆలయంలోకి నెట్టుకుంటూ వెళ్లడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో సుమారు 10మంది భక్తులకు తీవ్రగాయాలయ్యాయి. వారందరినీ పూరీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## రాజస్థాన్‌లో అతి చిన్న పోలింగ్ బూత్

### ఒకే కుటుంబంలో 35 మంది ఓటర్లు




**జైపూర్, నవంబరు 10:** రాజస్థాన్‌లో అతి చిన్న పోలింగ్ బూత్‌ను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఒకే కుటుంబానికి చెందిన 35మంది ఉన్న ఆ మారుమూల గ్రామంలో ఈ మేరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పాకిస్థాన్, భారత్ సరి హద్దు ప్రాంతమైన బార్మర్ జిల్లాలోని బాడ్మేర్ కాపార్‌లో ఒకే ఒక కుటుంబం నివసిస్తున్నది. 35మంది కుటుంబసభ్యులే ఆగ్రామ జనాభా. వీరిలో 18 మంది పురుషులు కాగా 17 మంది మహిళలు. ప్రతి ఎన్నికలపుడు ఓటు వేసేందుకు సుమారు 20 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వచ్చేది. దీంతో కేవలం మగవారు మాత్రమే అతి కష్టంమీద కాలినడకన లేదా ఒంటెలపై ఆ పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు వేసేవారు. మహిళలు, వృద్ధులు ఓటు హక్కు వినియోగించుకునేవారు కాదు. కాగా, ఈసారి బాడ్మేర్ కాపార్ గ్రామస్తుల కష్టాలు తీరనున్నాయి. ఒకే కుటుంబానికి చెందిన 35 మంది ఓటర్ల కోసం ఈ గ్రామంలో ప్రత్యేకంగా పోలింగ్ బూత్‌ను ఇసి ఏర్పాటు చేసింది. దీంతో గ్రామంలోని 35 మందితో కూడిన ఒకే ఒక కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. ఈసారి ఎన్నికల్లో ఓటు వేసేందుకు మగవారితో పాటు మహిళలు, వృద్ధులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# వైకుంఠద్వార దర్శన టిక్కెట్లకు అనూహ్యస్పందన

## 21నిమిషాల్లోనే 2.25లక్షలు ఎస్ఇడి టిక్కెట్లు బుకింగ్

## 20వేల శ్రీవాణి టిక్కెట్లకు అదే స్పందన

**తిరుమల,నవంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎంతో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠద్వార దర్శనమ్ కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఆన్‌లైన్‌లో విడుదల చేసిన 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల బుకింగ్‌కు భక్తుల నుండి అనూహ్యస్పందన లభించింది. శుక్రవారం ఉదయం 10గంటలకు




విడుదలచేసిన పదిరోజుల(డిసెంబర్ 23నుండి 2024జనవరి 1వరకు) వైకుంఠద్వారదర్శనాలకు 2.25లక్షల టిక్కెట్లను 21నిమిషాల్లోనే దేశవిదేశాల్లోని భక్తులు బుక్‌చేసుకున్నారు. ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు ఐటి విభాగం విడుదల చేసిన వెంటనే 14 నిమిషాల్లోనే 80శాతం టిక్కెట్లు బుక్‌చేసుకోవడం విశేషం. ఈ టిక్కెట్ల ద్వారా టిటిడికి 6.75కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. టిక్కెట్ల విక్రయాల సమయంలో పేమెంట్ గేట్‌వేలో రికార్డు స్థాయిలోలావాదేవీలు నమోదైంది. నిమిషానికి 2వేలుగా నమోదయ్యాయి. ఇప్పటివరకు జియో రూటర్లో నమోదైన అత్యధిక లావాదేవీలుగా ఐటి ఇంజనీర్లు పేర్కొన్నారు. ఇక మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేసిన శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలకు (వైకుంఠద్వారదర్శనం)కూడాఇదే రీతిలో భక్తుల నుండి స్పందన రావడం విశేషం. రోజుకు 2వేల టిక్కెట్లు లెక్కన పదిరోజులకు 20వేల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయడంతో దాతల నుంచి ముందస్తుగా బుకింగ్ చేసుకున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 23వతేదీ శనివారం నుండి 2024జనవరి 1సోమవారం వరకు పదిరోజులపాటు తిరుమల ఆలయంలో వైకుంఠద్వారాలు తెరచి ఉంచి భక్తులకు దర్శనం కల్పించనున్నారు. ఈ దర్శనాలకు గాను ఆన్‌లైన్‌లో శుక్రవారం విడుదల చేసిన టిక్కెట్లకు దేశవిదేశాల్లోని భక్తుల్లో విశేష స్పందన కనిపించింది. ఇప్పటికే తిరుమల ఆలయంలో డిసెంబర్ 23నుండి వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేపడుతున్నారు.

**-వైకుంఠద్వారదర్శనానికి విశేష ప్రాధాన్యత:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై అర్చనామూర్తిగా ఆవిర్భవించిన శ్రీవేంకటేశ్వరస్వామి సాక్షాత్తు దేవలోకంలోని వైకుంఠంలో శ్రీమహావిష్ణువు ప్రతిరూపమేనని పురాణాల కథనం. ఈ నేపథ్యంలో ఏడుకొండలపై అడుగుపెట్టిన స్వామివారు కొలువైన ఆలయంలో వైకుంఠ ద్వారాలను కూడా ఏర్పాటుచేసుకున్నారు. ప్రతి ఏడాది ధనుర్మాసంలో వచ్చే వైకుంఠ ఏకాదశి, ద్వాదవి ఘడియలకు అత్యంత పవిత్రత ఉంది. ఈ రోజుల్లో విష్ణుమూర్తిఅవతారమైన శ్రీవేంకటేశ్వరుని దర్శించుకుంటే కష్టాలు తొలగిపోయి మోక్షం కలుగుతుందని హిందూ భక్తుల విశ్వాసం. ఇదే నేపథ్యంలోనే వైష్ణవాలయాలలో వైకుంఠద్వారాలకు, ఉత్తర వైకుంఠద్వారాలకు అత్యంత పవిత్రత ఉంది. తిరుమలేశుని ఆలయంలో స్వామివారికి కుడివైపున వైకుంఠద్వారాలు ఉన్నాయి. అప్పట్లో వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల్లోమాత్రమే ఆలయంలో ఈ వైకుంఠద్వారాలు 48గంటలు పాటు (రెండు రోజులు మాత్రమే)తెరచివుంచి భక్తులకు దర్శనం కల్పించేవారు. ఆ తరువాత భక్తుల నుండి వస్తున్న అనూహ్యస్పందనతో శ్రీరంగంలోని రంగనాధస్వామి ఆలయం తరహాలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు తెరచి ఉంచి సామాన్యభక్తులకు మోక్షం కల్పిస్తున్నారు. ఈ ఏడాది కూడా డిసెంబర్ 23నుండి 2024 జనవరి 1వరకు ఈ వైకుంఠద్వారాలు తెరచి భక్తులకు దర్శనం కల్పించనున్నారు. ఇందుకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ వర్గాలు కృతనిశ్చయంతో ఉన్నారు.

# పగిలిన తాటిపూడి పైప్‌లైన్

## గ్యాలన్ల కొద్ది త్రాగు నీరు వృధా

## లోతట్టు ప్రాంతాలు జలమయం



**విశాఖపట్నం, నవంబరు 10:** నగరానికి త్రాగునీరందించే తాటిపూడి పైపులైను మరో మారు పగిలిపోయింది. వందల కొద్దీ గ్యాలన్ల నీరు వృధాగా మారింది. దిగువ ప్రాంతాలలోని వుడాకాలనీ, రైతుబజారు, ప్రభుత్వాసుపత్రి ప్రాంతాలు జలమయమయ్యాయి. పైపులైనుపై వెలసిన ఆక్రమణల వల్లే తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నా తూతూ మంత్రపు పనులతో సరిపెడుతున్న వైనంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడి పెట్రోల్‌బంకు దరి ప్రధాన రహదారిని ఆనుకుని వున్న తాటిపూడి పైపులైను శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో పగిలిపోయింది. నగరంలోని టిఎస్ఆర్ కాంప్లెక్స్ వద్ద నున్న జివిఎంసి సరఫరా కేంద్రానికి త్రాగునీటిని సరఫరా చేసే పైపులైను భారీగా దెబ్బతినడంతో వందల కొద్దీ గ్యాలన్ల నీరు వృధాగా ఏరులైపారింది. దిగువ ప్రాంతంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం, వుడాకాలనీ, రైతుబజారు, 30 పడకల ప్రభుత్వాసుపత్రిలో త్రాగునీరు సరస్సును తలపించే రీతిన పేరుకుపోయింది. పెద్ద శబ్దంతో పైపులైను ఒక్కసారిగా పగిలిపోవడంతో ఆ ప్రాంతంలో వున్న జనం భీతావాహులయ్యారు. ఏం జరుగిందో తెలుసుకునే లోగానే ఒక్క ఉదుటున నీరు పొంగిపొర్లింది. స్థానికులు సంబంధిత అధికారులకు సమాచారమందించడంతో నీటి సరఫరాను నిలిపివేయడంతో పెనుప్రమాదం తప్పింది.

**తరచూ ఇదే తరహా సంఘటనలు:** ఈ ప్రాంతంలో తరచూ ఇదే తరహా సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. గతంలో అనేక మార్లు తాటిపూడి పైపులైను పగిలిపోయి గ్యాలన్ల కొద్దీ త్రాగు నీరు వృధాగా మారింది. దిగువ ప్రాంతాలలోని అపార్ట్‌మెంట్ల సెల్లార్లలో నీరు చేరిపోయిన సంఘటనలు అనేకం. ఇక్కడి టెలికాం గోడ కూలిన ప్రమాదంలో ఒక కారు పూర్తిగా దెబ్బతినడం, సంబంధిత యాజమాని తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకోవడం వంటి దుర్ఘటనలు మరువక ముందే మరలా పైపులైను పగిలిపోవడం గమనార్హం.

**ఒత్తిడే కారణం:** నగరంలో ఎక్కడా లేని విధంగా గోపాలపట్నం పెట్రోల్‌బంకు ప్రాంతంలో తాటిపూడి పైపులైను పగిలిపోతుండడం బట్టి ఇక్కడ వెలిసిన ఆక్రమణలే కారణమన్నది స్పష్టమవుతుంది. సాధారణంగా ప్రభుత్వ పైపులైనుకు ప్రత్యేకంగా 20 అడుగుల వెడల్పున పైపులైను వున్నంత పొడవు మేరకు స్థలాన్ని ఖచ్చితంగా విడిచిపెట్టాల్సి వుంది. కనీసం రహదారిని కూడా నిర్మించకూడదు. అటువంటిది ఈ ప్రాంతంలో పైపులైను పైనే వాణిజ్య సముదాయాలు వెలిసాయి. వీటికి తోడు బోర్లను, మరుగుదొడ్లను నిర్మించడం గమనార్హం. ఇప్పుడు వీటి ఒత్తిడే పైపులైను తరచూ పగిలిపోవడానికి కారణం.

**భయం గుప్పిట్లో దిగువ ప్రాంతాలు:** కాగా తరచూ పైపులైను పగలిపోవడం, జాయింట్లు లీకవడం వంటి కారణాల వల్ల దిగువ ప్రాంతాల భూమి పొరల్లో నీరు ధారాలంగా వచ్చే పరిస్థితి వుంది. దీంతో తమ భవనాల పునాదులకు ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని ముఖ్యంగా వుడాకాలనీ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఏ నిమిషంలో ఏం ప్రమాదం ముంచుకొస్తుందోనన్న ఆంధోళన చెందుతున్నారు.

**ఆక్రమణలపై చర్యలు శూన్యం:** గతంలో పైపులైను ఆక్రమణలను తొలగించి మొత్తం స్థలాన్ని చదును చేసారు. ఆక్రమణదారులందరికి మానవతాధృక్పధంతో పద్మనాభనగర్‌లో స్థలాలను కూడా కేటాయించారు. అయితే రాజకీయ అండదండలతో మరలా అదే ఆక్రమణదారులు బరితెగించి పైపులైను స్థలాన్ని కబ్జా చేసి రెండు, మూడు అంతస్తుల భవనాలను నిర్మించేసి లక్షలాది రూపాయలకు అద్దెలకు ఇచ్చుకుని రెండు చేతులా ఆర్జించేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించాలని, పైపులైనుపై ఒత్తిడి పూర్తిగా తొలగేలా చర్యలు చేపట్టాలని, సదరు ప్రాంతాన్ని పార్కింగ్‌కు వినియోగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# తాళ్లూరు పుష్కరలిఫ్ట్‌కు శాశ్వత పరిష్కారం

## - అర్హులందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేయిస్తా

## - మాజీ మంత్రి తోట నరసింహం



**గండేపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త :** 2024లో జరిగే ఎన్నికల్లో మరోసారి వైఎస్ రాజశేఖరరెడ్డి తనయుడు వైఎస్ జగన్మోహనరెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయాల్సిన ఆవశ్యకత ప్రతీ ఒక్కరిపై ఉందని మాజీమంత్రి తోట నరసింహం అన్నారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మల్లేపల్లిలో రామకుర్తి బ్రహ్మజీ ఇంటి వద్ద ఏరాఏటు చేసిన ఆత్మీయ సమావేశానికి మాజీ మంత్రి తోట నరసింహం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ తాను నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరిగిందని దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలో మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో తోట వెంకటచలం పుష్కర ఎత్తిపోతల పథకంపై తాళ్లూరు లిఫ్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం ఆ లిఫ్ట్ సక్రమంగా పనిచేయక రైతులకు నీరందక పంట పోలాలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి శాశ్వత పరిష్కారం తీసుకు వస్తామని నరసింహం హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో పలు గ్రామాల్లో జగనన్న ఇళ్ల స్థలాలు పట్టాలు అందినా ఇళ్ల నిర్మాణానికి వీలుకాని ప్రదేశాల్లో స్థలాలు ఇవ్వడం వల్ల ఇళ్లు నిర్మించుకోలేదని ఈ విషయమై జగనన్నతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని నరసంహం హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో తోట రాంజీ, అత్తులూరి సాయిబాబు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎస్సీ సెల్ వైఎస్సార్‌సిపి కోఆర్డినేటర్ గుల్లా ఏడుకొండలు, రామకుర్తి మూర్తి, తోట అయ్యన్న, కోర్పు దుర్గాప్రసాద్, ఒబిణ్ణి సత్యనారాయణ, గపూర్, తులా రాము, తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధన త్రయోదశి సందర్భంగా మహాలక్ష్మియాగం

## దుర్గమ్మకు కళాకారిణుల నృత్యనీరాజనం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 10, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో ఈనెల 11న ధన త్రయోదశి తిథి సందర్భంగా శనివారం ఉదయం 8.30 గంటలకు శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**- కనకదుర్గప్రభ భక్తులకు మరింత చేరువ:** శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కనకదుర్గ ప్రభను ఆధునిక సాంకేతికను ఉపయోగించి భక్తులకు మరింత చేరువ చేయాలని ఇఓ కెఎస్ రామారావు అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన మాసపత్రిక కార్యాలయాన్ని సందర్శించి కనకదుర్గప్రభ కు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన పలు సూచనలు చేస్తూ ప్రపంచంలోని భక్తులందరికి కనకదుర్గ ప్రభను మరింత చేరువచేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. తదుపరి ఇఓ భక్తులు మొక్కులు తీర్చుకునే పాత మెట్ల మార్గాన్ని పరిశీలించారు. ఆ మార్గంలో భక్తులకు ఇబ్బందులు తొలగించి ఎటువంటి అసౌకర్యాన్ని లేకుండా చేసేలా సిబ్బందికి పలు సూచనలు చేశారు.

**- దిగ్విజయంగా ఉచిత వైద్య శిబిరం:** దుర్గమ్మ ఆలయంలో ఆయుర్వేద వైద్యులు డా రాజేశ్వరి నేతృత్వంలో భక్తులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విశ్వ ఆయుర్వేద పరిషత్, సురక్ష



ఆయుర్వేద చికిత్సాలయం సంయుక్తంగా ఉచితంగా భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులందజేశారు. ముందుగా ధన్వంతరి హోమాన్ని ఆలయ స్థానాచార్యులు విష్ణుభొట్ల శివప్రసాద్ శర్మ, వైదిక సిబ్బంది వేదమంత్రాల నడుమ నిర్వహించారు. అనంతరం దీప ప్రజ్వలన చేసి ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఇఓ, చైర్మన్, ఇంజనీర్లు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, ఎఇఓలు, ఆయుర్వేద వైద్య నిపుణులు డా సాహితి, డా భరణి కుమార్, డా సత్య ప్రశాంత్ లతో పాటు 10 మంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు. మహాగణపతిం... మనసా స్మరామి అంటూ మొదలైన నృత్యనీరాజనం ఆద్యంతం భక్తిపారవశ్యంతో భక్తులను ఓలలాడించింది. ధర్మపథంలో భాగంగా శుక్రవారం దుర్గమ్మ ఆలయంలో శ్రీ నాట్యతరంగిణి డ్యాన్స్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన పలువురు కళాకారులు పలు కీర్తనలకు అనుగుణంగా నృత్యరీతులు ప్రదర్శిస్తూ వీక్షకులను ఔరా అనిపించారు.

బ్రహ్మాంజలి, కృష్ణం కలయసః సుందరం, ముద్దుగారే యశోదా, కొలువైతివా, నారాయణా చ్యుత, జయజనార్ధన, కొండలలో, చక్కని తల్లికి చాంగుభళా అంటూ సాగిన భక్తిరస కీర్తనలకు రిత్విక, జాత్య, చందన, మన్విత, అనిసక, శరణ్య, హర్షిత, హారిణి, రిషిక, భవ్యంజలి, దీక్షిత, వర్షిత, హిమహారిక లు నర్తిస్తూ దుర్గమ్మకు నీరాజనాలు సమర్పించారు.

# మీరందించిన మనోధైర్యంతోనే ముఖ్యమంత్రిగా మీముందు నిలిచాను

## సిఎం జగన్

**వేంపల్లె, నవంబర్ 10, ప్రభాతవార్త :** దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చనిపోయాక, మీరంతా అందించిన ప్రోత్సాహం, సహకారం, మనధైర్యంతో ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీ ముందు నిలిచి మీ అందరి మేలు కోసం పాటుపడుతున్నానని సీఎం వైఎస్




సమావేశంలో మాట్లాడుతున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా జిల్లాకు వచ్చిన ఆయన శుక్రవారం ఇడుపులపాయలో పోలీసుస్టేషన్‌ను ప్రారంభించారు. అనంతరం నెమళ్ల పార్కు సమీపంలోని ప్రేయర్‌హాల్‌లో వేముల మండల ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం అలుపెరగకుండా శ్రమిస్తున్న వేముల మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులకు, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సహకారం అందిస్తున్న ప్రజలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. సొంత నియోజకవర్గ ప్రజలపై ఉన్న మమకారం, స్థానిక బంధువులు, స్నేహితులు, సన్నిహితులను ఒకేరోజు కలిసిన ఆనందంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గ నాయకులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. పాడా అభివృద్ధి పనుల పురోగతిపై రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టరు వి.విజయ్‌రామాజు క్లుప్తంగా వివరించారు. అనంతరం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అభివృద్ధి పనుల పురోగతిపై ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి వివరించారు. మండలాభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై పలువురు నాయకులు సలహాలు ఇవ్వగా, పలువురు వినతులు ఇచ్చారు. నాలుగున్నరేళ్ల కాలంలో వేముల మండల పరిధిలోని రోడ్లు, డ్రైనేజీల పనులు పూర్తయ్యాయని, నల్లచెరువుపల్లె దగ్గర బ్రిడ్జి పనులు త్వరితగతిన జరుగుతున్నాయని తెలిపారు. పెర్నపాడు దగ్గర వేర్‌హౌస్, ఐటీఐ, జూనియర్ కాలేజీలు నూతనంగా నిర్మించడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. వేములలోని తిరునాలగుట్ట బాగా అభివృద్ధి చెందిందని, 9 సచివాలయాలకు గాను 5 సచివాలయాలు పూర్తయ్యాయని, మిగతా అభివృద్ధి దశలో ఉన్నాయని తెలిపరారు. పీబీసీ కాలువలో మొక్కలు పెరిగాయని, డిస్ట్రిబ్యూటరీలను క్లీన్ చేయించాలని, సిమెంటు లైన్ నిర్మించాలని కోరారు. నల్లచెరువుపల్లె గ్రామం పరిధిలో 1600 ఎకరాలు ఉన్నాయని, అవి పైతట్టు ప్రాంతంలో ఉండడం వలన నీరు అందడం లేదని, లిఫ్ట్ చేయించాలని కోరారు. మండలంలో 76సంపులలో ఐదు శాతం పూర్తయ్యాయని, మొత్తం అభివృద్ధి చేస్తే 15వేల ఎకరాలను సాగునీటిని అనుకూలంగా ఉంటుందన్నారు. పెండ్లూరు చెరువుకు కుడి, ఎడమ కాలువను ఏర్పాటు చేస్తే 1100 ఎకరాలు ఆయకట్టు కిందకు వస్తాయని కోరారు. అలాగే గాలేరు-నగరి కాలువ నుండి నారేపల్లె చెరువుకు నీటిని లిఫ్ట్ చేస్తే మరికొన్ని ఎకరాలు సాగు చేయవచ్చని తెలిపారు. వేముల సమీపంలో మినరల్స్ ఉన్నాయని, బైరటీస్, లైమ్‌స్టోన్ వంటి ఖనిజాలకు సంబంధించి ఫ్యాక్ట రీలు ఏర్పాటు చేస్తే స్థానికంగా ఉపాధి లభిస్తుందన్నారు.



# శాంతిభద్రతలను గాలికొదిలేసిన సిఎం

## రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం

**అమరావతి, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రగిరి మండలం, భీమవరం గ్రామ టిడిపి అధ్యక్షుడు మునిరత్నం నాయుడుపై వైకాపా శ్రేణులు గూండాలమాదిరిగా దాడిచేశారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఖండించారు.. మద్యం, గంజాయి మత్తులో చెవిరెడినడ అనుచరులు కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి తన అనుచరులతో ఇష్టానుసారంగా దాడికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మోహిత్‌రెడ్డి తన చెంచాలను అందుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. ఓటమి అంచున వైకాపా వేలాడుతున్నందుకే దాడులకు పాల్పడతున్నారని మండిపడ్డారు. సిఎం గాల్లో తిరుగుతూ, శాంతి భద్రతలను గాలికొదిలేశారని , ఎన్ని దాడులు, బెదిరింపులకు దిగినా టిడిపి వెనుకడుగు వేయదనే విషయాని వైకాపానేతలు గుర్తుచుకోవాలన్నారు. పవిత్రమైన తిరుపతి పరిసర ప్రాంతాల్లో అలజడి సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. . మునిరత్నం నాయుడుపై దాడి చేసి నగదు, బంగారం కూడ లాక్కెళ్లి బందిపోటు ముఠాను తలపించారని అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.దాడిచేసిన వైకాపా నేతలపై ఎస్పీ పరమేశ్వరరెడ్డి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. వైకాపా దాడిలోమునిరత్నం తీవ్రంగా గాయపడ్డారని, మునిరత్నం కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# నేటి నుంచి దీపావళి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 10 ప్రభాతవార్త** దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ పండుగ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 11న శనివారం బీదర్ నుంచి యశ్వంతపూర్‌కుబయల్దేరే నెంబర్ 06506 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ వనివారం మధ్యాహ్నం 2:30 గంటలకు బీదర్ నుంచి బయల్దేరి ఆదివారం తెల్లవారుజామున 4:00 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. **యశ్వంతపూర్- బీదర్- యశ్వంతపూర్ మధ్య మరో రెండు సర్వీసులు :** యశ్వంతపూర్ నుంచి బీదర్ వెళ్లే నెంబర్ 06507 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 13న సోమవారం రాత్రి 11:15 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు మధ్యాహ్నం 12:15 గంటలకు బీదర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బీదర్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 06508 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఈ నెల 14న మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటలకు బీదర్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు తెల్లవారుజామున 4:00 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. ఈ రైళ్ల మార్గ మధ్యంలో హొమ్నాబాద్ కమలాపూర్, గుల్బర్గా, షహాబాద్, వాడి, యాద్గీర్, రాయచూర్ మంత్రాలయం రోడ్, గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, గౌరిబిదనూరు, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# అయిదేళ్ల అనుభవం ఉన్న అక్రెడిటెడ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో జర్నలిస్టుకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఇందుకు సంబంధించిన కొన్ని నియమనిబంధనలతో ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీలో ప్రతి జర్నలిస్టుకు 3సెంట్లు ఇళ్ళ స్థలం ఇచ్చేందుకు సిద్ధమైంది.ఉత్తర్వుల సమగ్ర పాఠం వెలువడాల్సి వుంది.అందుబాటులోకి వచ్చిన సమాచారం.అంటే 60:40శాతం చెల్లింపు పద్ధతిలో ఇళ్ళ స్థల కేటాయింపు ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.కనీసం అయిదేళ్ళ సర్వీసు కలిగి అక్రిడేషన్ నిబంధనలకు అనుగుణంగా అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల కేటాయింపుఉ జిల్లా ఇంచార్జ్ మంత్రి నేతృత్వంలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కేటాయింపునకు కమిటీలు ఏర్పాటు చెయాలని ప్రభుత్వ నిర్ణయించింది.

ఈ కమిటీలో జర్నలిస్టుల సభ్యులుగా అవకాశం కల్పించనుంది. జర్నలిస్టులు ఇళ్ళ స్థలాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేయాల్సి ఉంటుంది. ఇందు కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించింది.45 రోజుల్లోగా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

# ఇచ్ఛంపల్లి కేంద్రంగా గోదావరి కావేరి అనుసంధానం

## టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయం

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** గోదావరి ఎగువ రాష్ట్రాలు ఇచ్చంపల్లి కేంద్రంగా కావేరి నదితో అనుసంధానం చేసేందుకు చేసేందుకు ఎగువ రాష్ట్రాలు సమ్మతి తెలిపాయి. జాతీయ నదుల అనుసంధానం టాస్క్‌ఫోర్స్ కమిటీ చైర్మన్ వెదిర శ్రీరామ్ అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్ జలసౌధాలో సమావేశం జరిగింది.గోదావరి పరివాహక ప్రాంతాల రాష్ట్రాలు కావేరికి గోదావరి నది నీటిని తరలించేందుకు సుముఖతను వ్యక్తం చేశాయి. గోదావరి కావేరి నదుల అనుసం ధానంకు హైదరాబాద్ గడ్డపై నుంచి ఒక కీలక అడుగుపడింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కెరళ సహా భాగస్వామ్య రాష్ట్రాలు సమావేశంలో పాల్గొన్నాయి. గోదావరి నదిపై ఇచ్చంపల్లినుంచి నీటిని నాగార్జున సాగర్, సోమశిల,గ్రాండ్ అనికట్‌ద్వారా కావేరి నదికి తరలించే అంశంపై చర్చించారు. గత సమావేశంలో ఆయా రాష్ట్రాలు లేవనెత్తిన అభ్యంతరాలు అంశాలను టాస్క్‌ఫోర్స్ జాతీయ జల వనరుల అభివృద్ధి సంస్థ నివృత్తి చేసింది. ముసాయిదా ఒప్పం దంను అన్ని రాష్ట్రాలు సూత్రపాయంగా ఒప్పుకొన్నాయి. రానున్న 15,20రోజులలో మరింత ముందుకు వెళ్తామని వెదిర శ్రీరామ్ తెలిపారు.

# త్వరలో బిఆర్ఎస్ పార్టీని అంతమొందిస్తాం : ఈటల

**నర్సాపూర్, నవంబరు 10, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ మాటలకు చేతలకు పొంతన లేకుండా మాట్లాడుతున్నాడని త్వరలో బిఆర్ఎస్ పార్టీని లంతమొందిస్తామని బిజెపి పార్టీ చేరికల కమిటీ చైర్మన్,హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజెందర్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ బిజెపి ఎమ్మెల్యేఅభ్యర్థి ఎర్రగొల్ల మురళీయాదవ్ నామినేషన్‌లో బాగంగా నర్సాపూర్ పట్టణంలో బిజెపి పార్టీ అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించగా ఈర్యాలీకి హుజూరా బాద్ ఎమ్మెల్యే ఈటెల రాజెందర్, బిజెఇపి జాతీయ నాయకులు, అల్‌ఇండియా ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి కైలాస్‌రాంచందర్ లు హాజరయ్యారు ఈసందర్భంగా ఈటెల రాజెందర్ మాట్లాడుతూ మఖ్యమంత్రి కెసిఆర్ మాటలకు చేతలకు పొంతన లేదన్నారు. ఇప్పటి నుండి నీ ఆటలు చెల్లవని త్వరలో ఈఎన్నికల్లో ఓట్ల తో కెసిఆర్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన మండి పడ్డారు.

# స్వార్థ ప్రయోజనాలకే జనాన్ని రెచ్చగొట్టిన కెసిఆర్



-శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

## గాంధీ కుటుంబంపై అసత్యప్రచారం

## కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** చంద్రబాబునాయుడు తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రి పదవి ఇవ్వకపోవడంతో తెలంగాణ సెంటిమెంట్‌తో పార్టీ పెట్టుకున్న దిక్కుమాలిన చరిత్ర కెసిఆర్‌ది అని కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ దొంగనాటకాలు ప్రజలు నమ్మరు అని అన్నారు. తెలంగాణ చరిత్ర వక్రీకరణ చేస్తూ కెసిఆర్ చెప్పుతున్న అబద్ధాలను నమ్మడానికి తెలంగాణ ప్రజలు అవివేకులు కాదు అని ధీమా వ్యక్తం చేశారు. 2004లో తెలంగాణ సెంటిమెంట్‌ను బలపరచడానికి టిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకొంటే 26 సీట్లు గెలిచావు తెలంగాణ వాదాన్ని బలపరచడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో టిఆర్ఎస్‌ను కలుపుకున్నాం అని చరిత్రను కొదండరెడ్డి గుర్తు చేసుకున్నారు. కెసిఆర్ స్వార్థ ప్రయోజనాల కోసం తెలుగు దేశం ప్రభుత్వం నుంచివైదొలిగి ఉద్యమం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి తెలంగాణలో విద్యార్థులు అమరులవడానికి కారణమైనావు. ఇపుడు 10ఏళ్ళు అధికారంలో ఉండి తెలంగాణకి ఏమీ చేయలేక తిరిగి చరిత్రను వక్రీకరణ చేసూనత కాంగ్రెస్‌పైనా గాంధీకుటుంబం పైన అబద్ధం ప్రచారం చేస్తున్నాడని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీకి కెసిఆర్ చరిత్ర తెలియనిదికాదు. అక్రమాలకు పాల్పడితే యూత్ కాంగ్రెస్‌నుంచి సస్పెండ్ చేసేందుకు ప్రయత్నిస్తుంటే పార్టీ మారి టిడిపిలో చేరి నువ్వు కాంగ్రెస్ గురించి అవ కాకులు చెవాకులు మాట్లాడితే ఊరుకోం. తెలంగాణలో కెసిఆర్ బిఆర్ఎస్ బల హీనపడడంతో కాంగ్రెస్‌పై అసత్య ప్రచారంచేసి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారు టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిపై కెసిఆర్ మాట్లాడే ముందు ఆయన చరిత్ర తెలుసుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్ హితవు చెప్పారు. రేవంత్‌రెడ్డిపై అబద్ధపు ప్రచారం చేస్తే ఊరుకోం. తాండూర్ ఇబ్రహీం పట్నంలో కాంగ్రెస్ కార్యకర్తలపై బిఆర్ఎస్ నేతలు దాడు చేస్తున్నా పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించారని బిఆర్ఎస్ ఏజంట్లుగా పోలీసులు ఉంటున్నారని ఆరోపించారు. పోలీసులు ఒక పార్టీవైపు ఉండటం చట్ట వ్యతిరేకం. నామినేషన్ సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలపై బిఆర్ఎస్ చేసిన దౌర్జన్యాలపై ఇసికి ఫిర్యాదు చేస్తాం.

# రాక్రేజీ.. సిఎం గోల ఆపమని చెప్పండి

## బిసి డిక్లరేషన్ సభలో హన్మంతరావు వివాదాస్పద వ్యాఖ్య

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా కామారెడ్డిలో శుక్రవారం జరిగిన బిసి డిక్లరేషన్ బహిరంగసభలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి హనుమంతరావు మాట్లాడుతూ 'రాక్రేజీ.. ముందు ఈ సిఎం గోల ఆపమని చెప్పండి' అని వివాదాస్పద వ్యాఖ చేశారు. హన్మంతరావు ఆసక్తికరంగా మాట్లాడుతూ 'కాంగ్రెస్‌లో ఎవరికివారు నేనే సిఎం అంటున్నారు. కాంగ్రెస్ నేతలు నేనే సిఎం అనడం మానేయాలి. రాక్రేజీ నేతలందరికి ఈ సిఎం గోల ఆపమని చెప్పండి. కాంగ్రెస్‌లో సిఎంను అధిష్ఠానం నిర్ణయిస్తుంది. నాకు కూడా గతంలో సిఎం అవకాశం వచ్చి పోయింది. ముందు ఎన్నికల్లో గెలవండి తర్వాత సింఎం పంచాయతీ తేల్చుకుందాం' అని పార్టీ నేతలకు విహెచ్ చురకలంటించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని విహెచ్ ధీమా వ్యక్తం చేశారు.

**కెసిఆర్ పాలన చూసి గుండెలు మండుతున్నాయి : ప్రొఫెసర్ కోదండరామ్‌రెడ్డి**

కెసిఆర్ నిరంకుశ పాలన చూసి గుండెలు మండుతున్నాయ్ అని ప్రొఫెసర్ కోదండరామ్‌రెడ్డి ఆవేదన చెందారు. కాళేశ్వరం ద్వారా జేబులు నింపు కున్నారు. మీ దృష్టి ఇసుక దందాలు, కాంట్రాక్టులమీద ఉంది కానీ ప్రజా సంక్షేమం మీదలేదు. సర్కారు నడిపే పద్ధతి ఇదికాదని అన్నారు. తెలంగాణ ప్రజల తరపున న్యాయం చెప్పే అవకాశం కామారెడ్డి ప్రజలకు దక్కిందని, మేడిగడ్డ కూలినట్లు కెసిఆర్ సర్కార్‌ను కూల్చాలని ఆయన అన్నారు.

# ప్రజలను పాలకులను చేయడమే లక్ష్యం

## సిర్పూర్‌లో నామినేషన్ దాఖలు చేసిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

### మొత్తం 119 స్థానాలకు పోటీచేసిన బిఎస్‌పి

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలను పాలకులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బీఎస్‌పీ నుంచి రాష్ట్రంలోని 119 స్థానాలకు పోటీ చేయనున్నారు. శుక్రవారం ఉదయం 20 మందితో 5వ లిస్టును బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. అనంతరం మరికొద్ది సేపటికి పెండింగ్‌లో ఉన్న పటాన్‌చెర్వు అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్‌ను ప్రకటించడంతో మొత్తం 119 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్టు అయింది. శుక్రవారం సిర్పూర్ నియోజకవర్గం నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన జీవితంలో తొలి నామినేషన్ తొలి నియోజకవర్గమైన సిర్పూర్‌లో దాఖలు చేసినట్టు తెలిపారు. సిర్పూర్ గడ్డపై ఆంధ్ర వలస పాలన దోపిడీ పాలన పోవాలంటే భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ఫలితాల్లో కూడా సిర్పూర్ నుండి బీఎస్‌పీని మొదటి స్థానంలో నిలపాలని ప్రజలను కోరారు. తనను సిర్పూర్ ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే పాలనలో ప్రజలను భాగస్వామ్యం చేస్తామన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటానని.. బంగ్లాలు, గడీల పాలన ఉండదన్నారు. సిర్పూర్ యువతకు ఉద్యోగాల కల్పనకు జరిగే యుద్ధమే ఈ ఎన్నిక అని ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. ప్రస్తుత ఎమ్మెల్యే మూడుసార్లు ఎన్నికైనా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని విమర్శించారు.

# నామినేషన్ల చివరి రోజు చిత్రవిచిత్రాలు

## బరి నుంచి తప్పకున్న పలువురు సీనియర్లు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల చివరి రోజు చిత్రవిచిత్రాలు జరిగాయి. ఈ చిత్ర విచిత్రాలన్నీ కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ పార్టీల్లోనే చోటుచేసుకోవడం విశేషం. టికెట్లు ప్రకటించిన పలువురు అభ్యర్థులకు బి ఫామ్‌లు దక్కలేదు. టిక్కెట్లు దక్కినప్పటికి మరికొందరు అభ్యర్థులు బరిలో నుంచి తప్పు కున్నారు. సొంత పార్టీ టిక్కెట్లు దక్కని వారు అప్పటికప్పుడు ఇతర పార్టీల నుంచి బి ఫామ్‌లు తీసుకొని పోటీలో నిలబడటం ఇంకో విశేషం. టిక్కెట్లు దక్కుతాయనే భరోసా ఉన్నప్పటికీ రాకపోవడంతో పలువురు అభ్యర్థులు కంటతడిపెట్టారు. కాంగ్రెస్ సీనియర్ నేత పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు జి.చిన్నారెడ్డికి టికెట్ ప్రకటించి తూడి మేఘారెడ్డికి బీ ఫాం అందజేశారు. అలాగే, వనపర్తి బీజేపీ టికెట్ ఆర్టీసీ నేత అశ్వత్థామ రెడ్డికి ప్రకటించారు. కానీ చివరి క్షణంలో ఆయనను తప్పించి అనుగ్నా రెడ్డికి ఇచ్చారు.

అలంపూర్ బీజేపీ టికెట్‌ను తొలుత మేరమ్మకు ప్రకటించి ఆ తరువాత రాజగోపాల్‌కు బీ ఫాం ఇచ్చారు. బెల్లంపల్లి టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే శ్రీదేవికి కేటాయించారు. బీజేపీ అధిష్టానం ఏమనుకుందో ఏమో ఆమె పేరు మార్చి కొయ్యల ఏమాజీకి బీ ఫాం ఇచ్చారు. ఆ వెంటనే మళ్లీ శ్రీదేవినే పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. వేములవాడ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా తొలుత ఈటల రాజేందర్ వర్గానికి చెందిన తుల ఉమను ప్రకటించారు. కానీ, నామినేషన్ల దాఖలుకు చివరి రోజయిన మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు తనయుడు వికాస్ రావుకు బీ ఫాం అందించి ఖంగు తినిపించారు. అదే విధంగా సూర్యాపేట కాంగ్రెస్ టికెట్ దక్కుతుందని పటేల్ రమేశ్ రెడ్డి ఆశించారు. కానీ, అధిష్టానం మాజీ మంత్రి దామోదర్ రెడ్డికి కేటాయించడంతో రమేశ్ రెడ్డితో పాటు మొత్తం కుటుంబ సభ్యులు కూడా బోరున విలపించడం కదిలించింది. పటాన్‌చెరు కాంగ్రెస్ టికెట్‌ను నీలం మధుకు ప్రకటించారు. కానీ, అక్కడ బీ ఫాం మాత్రం కాట శ్రీనివాసగౌడ్‌కు ఇచ్చారు.

దీంతో నీలం మధు అప్పటికప్పుడు బీఎస్పీలో చేరి నామినేషన్ వేయడం విశేషం. మరోవైపు ఇందుకు భిన్నంగా టికెట్లు దక్కించుకుని స్వచ్ఛందంగా ఇతర నేతలకు బీ ఫాంలు ఇప్పించి సంచలనం సృష్టించారు. కాంగ్రెస్‌కు చెందిన మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్‌కు నారాయణ్‌ఖేడ్ టికెట్ ప్రకటించగా, ఆయన మాత్రం తనకు టికెట్ వద్దు బాబోయ్ అంటూ మరోనేత పట్లోళ్ల సంజీవరెడ్డికి బీ ఫాం ఇప్పించి త్యాగం చేశారు. అదే విధంగా ఇంకో త్యాగధనుడు కూడా ఉన్నారు. చాంద్రాయణగుట్ట బీజేపీ టికెట్ ఊరడి సత్యనారాయణకు ఇవ్వగా పలు కారణాల వల్ల ఆయన తప్పుకుని కె.మహేందర్‌కు టికెట్ ఇప్పించారు. సంగారెడ్డి టికెట్‌ను ముందుగా బీజేపీ నుంచి రాజేశ్వర్ దేశ్‌పాండేకు ప్రకటించారు. కానీ, బీ పాం మాత్రం పులిమామిడి రాజుకు కేటాయించారు. తనకు సీటు ఇచ్చి బీ ఫాం ఇవ్వకపోవడంతో పార్టీ అధిష్టానంపై దేశ్‌పాండే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆ నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

బరి నుంచి తప్పుకున్న సీనియర్లు...

రాష్ట్ర రాజకీయాల్లో ఉద్ధండులైన వారు నామినేషన్లు వేయకపోవడం ఈ సారి ఎన్నికల్లో చెప్పుకోదగ్గ విశేషం. మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నేత కె.జానారెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, గీతా రెడ్డి, నాగం జనార్ధనరెడ్డి, చిన్నారెడ్డి, మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఎన్నికల బరి నుంచి స్వచ్ఛందంగా తప్పుకున్నారు.

పార్టీల సారథులు పోటీ చేస్తున్న స్థానాలివే...

ఈసారి ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీల అధ్యక్షులు, సారథులు పోటీ చేస్తున్న స్థానాలివే...బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తన సొంత నియోజకవర్గమైన గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నుంచి టీ పీసీసీ చీఫ్ ఎ.రేవంత్ రెడ్డి కొడంగల్‌తో పాటు కామారెడ్డిలో కేసీఆర్‌ను ఢీకొంటున్నారు. బీఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సిర్పూర్ నుంచి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నుంచి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాలేరు నుంచి బరిలో ఉండగా, బీజేపీ సీనియర్ నేత ఈటల రాజేందర్ కేసీఆర్ పోటీలో ఉన్న గజ్వేల్‌తో పాటు హుజూరాబాద్ నుంచి రంగంలో ఉన్నారు.

# సింగపూర్‌లో ఓటు హక్కు.. హుస్నాబాద్‌కు మాత్రం ఎమ్మెల్యే!

## వొడితెల సతీష్‌కుమార్‌పై పొన్నం విసుర్లు

**హుస్నాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ్యుడు వొడితల సతీష్‌కుమార్‌కు సింగపూర్‌లో ఓటు హక్కు ఉందని, అయినా అతను మాత్రం హుస్నాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించడం ఏమిటో అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఎద్దేవా చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన సతీష్‌కుమార్ చేసిన అభివృద్ధిపై చార్జిషీట్ ప్రకటించారు. హుస్నాబాద్ ప్రజలకు ముందుగా తాను హుస్నాబాద్‌కు తన ఓటుహక్కును ఎందుకు మార్చుకోలేదో స్పష్టం చేయాలన్నారు. అనంతరం హుస్నాబాద్ అభివృద్ధి అంశాలపై చార్జిషీట్‌లో స్పష్టంగా ప్రశ్నించారు. రైతాంగం శ్రేయస్సు కోసం నిధులు ఖర్చు చేసినా సాగునీటిని ఇంతవరకు ఎందుకు అందించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక్కడ బిఆర్ఎస్ పార్టీ దేశంలోని బిజెపి పార్టీలు ఒక్కటేనని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేడం లింగమూర్తి, బొలిశెట్టి శివయ్య, జంగపల్లి అయిలయ్య, బంక చందు తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక పెండింగ్ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

## జిల్లా జడ్జిలకు హైకోర్టు సర్క్యులర్

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** కింది స్థాయికోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ముఖ్య ప్రధాన న్యాయమూర్తులకు హైకోర్టు సూచించింది. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సర్క్యులర్ శుక్రవారం జారీ చేశారు. పెండింగ్ కేసులకు సంబంధించి ప్రత్యేకంగా కాజ్ లిస్ట్ రూపొందించాలని ఆదేశించింది. కేసులపై లాయర్లు ,పార్టీలు, కక్షిదారులను చైతన్యం చేసేందుకు చర్యలు తీసుకోవాలని, తీర్పులను... ప్రకటించిన రోజు లేదా మరుసటి రోజు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొంది. నాన్ బెయిలబుల్ వారెంట్లు (ఎన్‌బిడబ్ల్యు) వారెంట్లుకు సంబంధించి పోలీస్ శాఖ నుంచి ప్రత్యేక అధికారి ఉండేలా ఆ శాఖకును ఆదేశించాలని కోరింది.

# కన్నకూతురినే కడతేర్చిన తండ్రి

## అల్లుడిపైనా దాడి.. పరిస్థితి విషమం

**వైరా,నవంబరు 10, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా వైరా మండలంలోని తాటిపూడి గ్రామంలో భూ ఆస్తి వివాదాల్లో తన కుమార్తెతో పాటు అల్లుడిపై ఓ తండ్రి విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డాడు. కూతురు, అల్లుడిపై ఆ తండ్రి గొడ్డలి కత్తితో దాడి చేయడంతో కూతురు అక్కడికక్కడే దుర్మరణం చెందింది. అల్లుడు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. తీవ్రంగా గాయపడిన అతనిని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కి తరలించారు. ఖమ్మం జిల్లా వైరా మండలం తాటిపూడి గ్రామంలో శుక్రవారం ఈ దారుణం ఘటన చోటు చేసుకుంది. వైరా మండలం తాటిపూడి గ్రామంలో ఆ గ్రామానికి చెందిన పిట్టల రాములు తన కూతురు, అల్లుడిపై గొడ్డలి కత్తితో నరికి హత్య యత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటనలో పరిసబోయిన ఉషశ్రీ అక్కడికక్కడే మృతి చెందింది.



ఉషశ్రీ, కృష్ణ (ఫైల్)

అల్లుడు కృష్ణ పరిస్థితి విషమించడంతో అంబులెన్స్‌లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని ఏసిపి రెహమాన్, సిఐ సాగర్, ఎస్సై మేడా ప్రసాద్ పరిశీలించి కేసు నమోదు చేశారు. తాటిపూడి గ్రామానికి చెందిన పిట్టల రాముడికి కుమార్తె ఉషశ్రీకి ఆస్తులు విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా వివాదం నెలకొంది. ఉషశ్రీ తాత మన్యం వెంకయ్యకు సంబంధించిన ఆస్తిని మనువరాలు ఉషశ్రీ పేరుతో రిజిస్టర్ చేయడంతో వివాదం ఏర్పడింది. గత వివాదంపై కొన్ని సంవత్సరాలుగా కోర్టు చుట్టూ ఇరు వర్గాలు తిరిగిన పరిష్కారం కాలేదు. శుక్రవారం ఉదయం ఉషశ్రీ ఇంటి వద్ద వాగ్వాదం జరిగింది. వివాదం తీవ్రం కావడంతో తండ్రి పిట్టల రాములుతో పాటు అతని కుమారులు నరేష్, వెంకటేష్ గొడ్డలి కత్తి తీసుకొని ఉషశ్రీ, అల్లుడు కృష్ణపై దాడి చేశారు. ఈ సంఘటనలో కూతురు అక్కడికక్కడే మృతి చెందింది. కృష్ణకు తీవ్ర గాయాలై విషమించడంతో స్థానికులు అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన వైరాలో చర్చనీయాంశమైంది.

# సినీడైరెక్టర్ రాఘవేందర్‌రావుకు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** సినీ పరిశ్రమ అభివృద్ధి నిమిత్తం కేటాయించిన భూమిని సొంత అవసరాలకు వాడుకుంటున్నారనే పిల్‌పై సినీ డైరక్టర్ కె రాఘవేందర్‌రావుకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. హైదరాబాద్ బంజారాహిల్‌న ప్రాంతంలోని షేక్‌పేట్‌లో 403/1లో 2 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సినీ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు రాఘవేందర్‌రావుకు కేటాయింపులు చేసింది. అయితే ఈ భూమిని రాఘవేందర్‌రావుతో సహా ఇతరులు సొంత అవసరాలకు వాడుకుంటున్నారని మెదక్‌కు చెందిన బాలకిషన్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య అవసరాలకు వినియో గిస్తున్నారని ఇందులో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన చీఫ్ జస్టిస్ అలోక్ అరథే, జస్టిస్ ఎన్వీ శ్రవణ్ కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. ఈ నేపథ్యంలో ప్రతివాదులైన రాఘవేందర్‌రావు, ఆయన బంధులు కృష్ణమోహన్‌రావు, చక్రవర్తి, విజయలక్ష్మి, అచలాండేశ్వరి, లాలసదేవికి నోటీసులు ఇచ్చింది. కాగా ఈ పిల్‌పై గత ఏడాది మార్చి నెలలోనే ఐకోర్టు ధర్మాసనం నోటీసులు ఇచ్చినా అందినట్లుగా రికార్డుల్లో లేకపోవడంతో తజాగా మళ్లీ నోటీసులను జారీ చేసింది. తదుపరి విచారణను జనవరి 18వ తేదీకి వాయిదా వేసింది.

# ప్రభుత్వ ఉద్యోగుల డిఎకు బ్రేక్

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల షాక్ తగిలింది. ప్రభుత్వ ఉద్యోగుల డీఏను విడుదల చేసే విషయమై ఎన్నికల కమిషన్ బ్రేక్ వేసింది. ఎన్నికల నోటిఫికేషన్‌కు మూడు నెలల ముందు ఉద్యోగుల డీఏపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

అయితే దీన్ని విడుదల చేయడంలో కాలయాపన జరిగింది. దీంతో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో డీఏ విడుదల అంశం అమలు కాలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం డీఏ విడుదలకు అనుమతి కోరుతూ ఎన్నికల కమిషన్‌కు లేఖ రాసింది.

నాలుగు రోజుల క్రితం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని ఉద్యోగ సంఘాల నేతలు వెళ్లి కలిశాయి. డీఏ విడుదలకు అనుమతి ఇవ్వాల్సిందిగా కోరాయి. దీనిపై నిర్ణయం తీసుకోకుండా హోల్డ్‌లో పెట్టడంతో మొత్తానికి డిఏ విడుదల విషయమై బ్రేక్ పడినట్లయింది.

# వానకాలం దిగుబడిపై మిల్లర్ల ఆందోళన

## ఇప్పటికే పేరుకుపోయిన ధాన్యం నిల్వలు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** త్వరలో మార్కెట్‌లోకి వానాకాలం ధాన్యం రాబోతున్న నేపథ్యంలో తెలంగాణలోని రైస్ మిల్లర్లు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ధాన్యం నిల్వలు పేరుకుపోవడంతో మిల్లర్ల పరిస్థితి అయోమయంలో పడింది. తెలంగాణ వ్యాప్తంగా గత యాసంగి, వానాకాలం సీజన్లకు సంబంధించి ధాన్యం నిల్వలు పెద్ద సమస్యగా తయారైంది.

రైతుల నుండి కొనుగోలు చేసిన యాసంగి ధాన్యాన్ని మిల్లర్లుకు ప్రభుత్వం కేటాయించింది. 66.85 లక్షల టన్నుల్లో అత్యధికంగా నల్లగొండ జిల్లా మిల్లర్ల దగ్గర 6.91 లక్షల టన్నులు ఉన్నాయి. అలాగే నిజామాబాద్ జిల్లా మిల్లుల్లో 6.35 లక్షల టన్నులు, జగిత్యాల జిల్లాలోని మిల్లుల్లో 4.21 లక్షల టన్నులు, భువనగిరి జిల్లా రైస్ మిల్లర్ల వద్ద 4.12 లక్షల టన్నుల గత యాసంగి ధాన్యం ఉంది. సీఎంఆర్ కింద సేకరించిన ధాన్యాన్ని మరాడించిన తదుపరి వాటిని భారత ఆహార సంస్థ, పౌరసరఫరాలకు అప్పగించాల్సి ఉండగా, అవన్నీ మిల్లుల్లోనే గుట్టలు గుట్టలుగా పేరుకుపోయాయి. నిల్వ చేసేందుకు గోదాములు లేక చాలా వరకూ ధాన్యం ఆరుబయట టార్పాలిన్లు కప్పిపెట్టారు. ఎక్కువ రోజులు నిల్వ ఉండడంతో పసుపు రంగులోకి మారిన బియ్యాన్ని భారత ఆహార సంస్థ తీసుకోవడం లేదని చెబుతున్నారు. దీనికి తగినట్లుగా తడిసిన పంట ఓ వైపు మొలకెత్తుతున్న తరుణంలో మళ్లీ వాకానాలం ధాన్యం రానున్న తరుణంలో మిల్లర్లు అయోమయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కాగా ఈ నిల్వల నుండి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల టన్నుల ధాన్యాన్ని గ్లోబల్ టెండర్ల ద్వారా అమ్మకానికి పెట్టింది. ఇప్పుడు ఈ టెండర్లను కూడా ఎన్నికల కమిషన్ నిలిపివేయడంతో వానాకాలం మార్కెట్ సీజన్‌లో ధాన్యం సేకరణపై మిల్లర్లు మల్లగుల్లాలు పడుతున్నారు.

# పోలింగ్ రోజు వేతనంతో కూడిన సెలవు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈ నెల 30వ తేదీన రాష్ట్రంలోని అన్ని ప్రభకుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు సెలవు ఉండనుంది.

దీనిపై జిల్లా కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ మేరకు దీనికి సంబంధించి జిల్లాల కలెక్టర్లకు ఉత్వర్వులు జారీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు అధికారికంగా సెలవు ఉంటుందని అందులో పేర్కొంది.

## హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థి ఎన్నికల్లో

# ఎస్ఎఫ్ఐ ప్యానల్ ఘన విజయం

**అధ్యక్షుడిగా అతీక్ అహ్మాద్.. ప్రధాన కార్యదర్శిగా దీపక్ కుమార్ ఆర్య**

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఉన్న యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్(హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం) విద్యార్థి ఎన్నికల్లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ఎఫ్ఐ) ప్యానల్ ఘన విజయం సాధించింది. ఎస్ఎఫ్ఐ నుంచి ప్రెసిడెంట్‌గా పీహెచ్‌డీ విద్యార్థి అయిన ఎండీ అతీఖ్ అహ్మద్ పోటీ చేయగా.. సమీప అఃిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) అభ్యర్థిపై విజయం సాధించారు. అలాగే జనరల్ సెక్రటరీగా దీపక్ కుమార్ ఆర్య కూడా విజయం సాధించారు. రాత్రి పొద్దుపోయే వరకు ఓట్ల లెక్కింపు కొనసాగింది. సెంట్రల్ యూనివర్సిటీ ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ విద్యార్థి సంఘాలు వేర్వేరు ప్యానల్స్‌గా ఎన్నికల్లో పోటీ చేశాయి. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ఈ రెండు సంఘాల ప్యానల్స్ ఎన్నికల్లో పోటీ చేశాయి. గురువారం ఎన్నికలు నిర్వహించగా.. శుక్రవారం రాత్రి పొద్దు పోయే వరకు ఓట్ల లెక్కింపు కొనసాగింది. ఎస్ఎఫ్ఐ నుంచి ప్రెసిడెంట్‌గా పీహెచ్‌డీ విద్యార్థి అయిన ఎండీ అతీఖ్ అహ్మద్, జనరల్ సెక్రటరీగా దీపక్ కుమార్ ఆర్య పోటీ చేసిన సంగతి తెలిసిందే. అలాగే వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ, కల్చరల్ సెక్రటరీ, స్పోర్ట్స్ సెక్రటరీ, ఐసీసీ జీఎస్- క్యాష్ స్థానాలకు కూడా పోటీ చేయగా లెక్కింపు కొనసాగుతుండటంతో గెలిచిన అభ్యర్థులను శనివారం ఉదయం ప్రకటించే అవకాశం ఉంది.

## రౌడీషీటర్లకు చెక్‌పెట్టడానికై వారి కుటుంబాలకు..

# మహిళా అధికారులతో కౌన్సెలింగ్

### కొత్వాల్ సందీప్ శాండిల్యా కొత్త ఎత్తుగడ

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల వేళ జంట నగరాలలో రౌడీషీటర్లు హల్‌చల్ చేయకుండా వుండేందుకు వారి కుటుంబాలకు నేరుగా కౌన్సిలి ంగ్ ఇచ్చేందుకు సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యా నిర్ణయించారు. ఇందుకుగానూ నగరంలోని ఏడు శాంతి భద్రతల జోన్లలో ఏడుగురు మహిళా అధికారులను ప్రత్యేకంగా నియమిస్తూ సందీప్ శాండిల్యా ఆదేశాలు జారీ చేశారు. సెంట్రల్ జోన్ పరిధిలో రౌడీషీటర్ల కుటుంబీకులకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో డిసిపి గా వున్న పుష్ప నియమితులుకాగా తూర్పు మండల పరిధిలో రౌడీషీటర్ల కుటుంబీకులకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు మహిళా భద్రతా విభాగం ఎసిపి ప్రసన్న లక్ష్మి నియమి తులయ్యారు. ఉత్తర మండల పరిధిలో రౌడీషీటర్ల కుటుంబీకులకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ఉత్తర మండల డిసిపి చందనా దీప్తి నియమితులయ్యారు. దక్షిణ మండల పరి ధిలో రౌడీషీటర్ల కుటుంబీకులకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు సిసిఎస్ డిసిపి శిల్పవల్లి నియమితులయ్యారు.

దక్షిణ, పశ్చిమ మండల పరిధిలో రౌడీషీటర్ల కుటుంబీకులకు కౌ న్సిలింగ్ ఇచ్చేందుకు టాస్క్‌ఫోర్స్ డిసిపి నితికా పంత్ నియమితులయ్యారు. దక్షిణ, తూర్పు మండల పరిధిలో రౌడీషీటర్ల కుటుంబీకులకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు మహి ళా భద్రతా విభాగం డిసిపి కవిత నియమితులయ్యారు. పశ్చిమ మండల పరిధిలో రౌడీషీటర్ల కుటుంబీకులకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు టి.నాబ్ డిసిపి సునీతా రెడ్డి నియమితులయ్యారు. కాగా రౌడీషీటర్ల కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇచ్చే ప్రక్రియ అప్పుడే మొదలయ్యింది. ఆయా ప్రాంతాలలోని రౌడీషీటర్ల ఇంటికి డిసిపిలు తమ బృందాల తో వెళ్లి కుటుంబ సభ్యులకు ఎన్నికల సమయంలో ఎలా వుండాలనే దానిపై నచ్చచెబుతున్నారు. రౌడీలుగా వున్న మీ ఇంట్లోని పెద్దలను మంచిగా వుండమని చెప్పండి ...ఎన్నికలు ముగిసే వరకు బుద్ధిగా వుండకుంటే చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించాల్సి వస్తోందని డిసిపిలు హెచ్చరించసాగారు. డిసిపిల సూచనలను రౌడీల కుటుం బీకులు బుద్ధిగా వినడంతో పాటు మీరు చెప్పినట్లు నడచుకుంటామని హామీ ఇవ్వడం విశేషం. కొన్నిచోట్ల కుటుంబాలకు కౌన్సిలింగ్ జరుగుతున్న సమయంలో రౌడీలు కూడా అక్కడే వుండడం గమనార్హం,

# రాష్ట్రంలో రెండు రోజులపాటు వర్షాలు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణలో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈశాన్య రుతుపవనాల రాకతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. హైదరాబాద్ తోపాటు, రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, మెదక్, మల్కాజిగిరి, జగిత్యాల, గద్వాల, కామారెడ్డి, ఖమ్మం, నాగర్‌కర్నూల్, నల్లగొండ, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట్, నారాయణపేట్, వికారాబాద్, వనపర్తి జిల్లాల్లో వర్షాలు పడతాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఉరుములు, మెరుపులతో పాటు, గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.

# సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించిన కమల్‌హాసన్



లెజెండరీ నటుడు, సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఉలగ నాయగన్ 'పద్మశ్రీ' పురస్కార గ్రహీత కమల్‌హాసన్ శుక్రవారం ఉదయం విజయవాడలో ఆవిష్కరించారు.. భారతీయ సినిమాలో చెరగని ముద్ర వేసిన దిగ్గజ వ్యక్తికి ఇది గొప్ప నివాళి అనొచ్చు.. సూపర్‌స్టార్ కృష్ణ పట్ల సాంస్కృతిక అభిమానాన్ని ప్రతిబిం బిస్తూ కమల్‌హాసన్ పాల్గొనటం ఈ వేడుక కు ప్రతిష్టను జోడించింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో దేవినేని అవినాష్ తదితరులు పాల్గొన్నారు.. కృష్ణ అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్దఎత్తున పాల్గొన్నారు..

# రిలీజ్‌కు రెడీ అవుతున్న 'ది ట్రయల్'

స్పందన పవల్లి, యుగ్‌రామ్, వంశీ కోటు లీడ్ రోల్స్‌లోనటిస్తున్నచిత్రం ద్రి ట్రయల్. ఈసినిమాను ఎస్ఎస్‌ఫిలింస్, కామన్‌మ్యాన్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ది ట్రయల్ చిత్రాన్ని టాలీవుడ్ ఫస్ట్ ఇంటరాగేటివ్‌ఫిల్మ్‌గా దర్శకుడు రామ్ గన్ని రూపొందించారు. స్మృతి సాగి, శ్రీనివాస నాయుడు కిల్లాడ నిర్మించారు.. సుదర్శన్‌రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా



వ్యవహరిస్తున్నారు.. ది‌ట్రయల్ మూవీ నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. థియేటర్లలోసినిమాకు ఇదే పాజిటివ్ స్పందన వస్తుందని యూనిట్ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 24న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. ఇప్పటి దాకా తెలుగుతెరపైచూడిని కంప్లీట్ ఇంటరాగేటవ్ కథతో ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని యూనిట్‌నమ్మకంతో చెబుతోంది.

# సమాజంలో ఆడవాళ్ల పరిస్థితులు : ఓంకార్ శ్రీనివాస్

హన్సిక లీడ్‌రోల్‌లో ఓంకార్ శ్రీనివాస్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం మై నేమ్ ఈజ్ శృతి... వైష్ణవి ఆర్ట్స్ పతాకంపై బురుగు రమ్య ప్రభాకర్ నిర్మిస్తున్నారు. నవంబర్ 17న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా దర్శకుడు ఓంకార్ శ్రీనివాస్ సినిమా విశేషాలను పంచుకున్నారు. ఆయన మాటల్లోనే.. పలుచిత్రాలకు రైటర్‌గా పనిచేసిన నేను ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాను.. కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఒక సోషల్ ఇష్యూని ప్రేక్షకులకు తెలియజేసే ప్రయత్నమే మైనేమ్ ఈజ్ శృతి... కంప్లీట్ స్క్రీన్‌ప్లే బేస్డ్ సినిమా ఇది... ప్రతి ఒక్కరి జీవితం ఆడవారితో ముడిపడి ఉంటుంది.. అలాంటి ఆడవారికి సమాజంలో జరుగు తున్న పరిస్థితులను కళ్లకుకట్టినట్టు చూపించాం.. ఆర్గాన్ మాపియా కిడ్నీ మాఫియా, లాంటి చూస్తుంటాం.. కానీ ఇందులో స్కిన్‌కు సంబంధించిన అంశాన్ని తీసుకున్నాం.. దీని కోసం నాలుగు సంవత్సరాలపాటు రీసెర్చ్‌చేశాం.. బ్లడ్‌బ్యాంకులు ఎలా ఉన్నాయో స్కిన్‌కు సంబంధించిన బెంగళూరు కూడ దేశంలోఉన్నాయి.. అందులో నేపాల్‌లోచాలా పెద్దది.. స్కిన్ మాఫియా ట్రాప్‌లో పడకుండా తనను తాను కాపాడుకునే పాత్రలో హన్సిక కన్పిస్తారు. హన్సిక వాల్ల అమ్మ రియల్‌గా స్కిల్ డాక్టర్ కావటంతో హన్సిక ఈస్టోరీకి బాగా కనెక్ట్ అయ్యారు. విలేజ్ నుంచి తన డ్రీమ్‌ను నెరవేర్చుకోవటానికి సిటీకి వచ్చేఅమ్మాయిగా ఆమె కన్పిస్తుంది.. హ్యాపీగా గడుస్తున్న జీవితంలోకి అనుకోని సంఘటన జరుగుతుంది. ఆ ఘటనకు హన్సిక ఎలా రియాక్ట్ అయ్యిందనేది సినిమాలోచూడాల్సిందే.. ఆడవాళ్లు మగవారికంటే చాలా స్ట్రాంగ్‌గా ఉంటారనేది ఈసినిమా సారాంశం.. మంచి టీం, టెక్నీషియన్లు దొరకటం నా అదృష్టం..నిర్మాతలు సపోర్ట్ మర్చిపోలేను..కాన్సెప్ట్‌నచ్చి ట్రైలర్‌నుహీరోరామ్ విడుదలచేశారు. ఒక్క కట్ చెప్పకుండా సెన్సార్ అభినందించటం ఆనందంగా ఉంది.



# 30 మిలియన్ వ్యూస్.

కోట బొమ్మాళి పిఎస్ చిత్రం నుంచి విడుదలైన లింగి లింగి లింగిడి ..అంటూ సాగిన శ్రీకాకుళం మాస్ జానపద పాటకు కొన్ని కోట్ల వ్యూస్ లభించటంతో పాటు సోషల్ మీడియాలో వైరల్‌గా మారి, ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది.. ఇటీవల ఈ పాట 30 మిలియన్ వ్యూస్‌ను పూర్తిచేసుకున్న సందర్భంగా యూనిట్ సెలబ్రేషన్ నిర్వహించింది.. 30మిలియన్ వ్యూస్ కేక్‌ను కటన చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేసింది..గీతా ఆర్ట్స్2 సంస్థ, జిఎ2 పిక్చర్స్ బ్యానర్ మలయాళ సూపర్‌హిట్ నాయాట్టు చిత్రానికి రీమేక్‌గా కోట బొమ్మాళి పిఎస్‌ను నిర్మించింది..



ఈసినిమాకు నిర్మాతలుగా బన్నీవాస్, విద్యా కొప్పినీడి వ్యవహరిస్తున్నారు. తేజ మార్ని దర్శకడు.. శ్రీకాంత్ మేక ప్రధాన పాత్రలో నటించారు. ఈచిత్రంలో వరలక్ష్మిశరత్‌కుమార్ ప్రత్యేక పాత్రలో నటిస్తున్నారు.. రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. ఈ 30 మిలియన్ సెలబ్రేషన్ వేడుకలో బన్నీ వాస్ మాట్లాడారు. లింగి లింగి లింగిడి..పాటకు వచ్చిన స్పందన ఆనూహ్యమన్నారు.. సోషల్‌మీడియాలో వైరల్‌గా ఉన్న ఈ పాట భవిష్యత్‌లో మరింత ఆదరణ నోచుకుంటుందని అన్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. తప్పకుండా మా చిత్రానికి ప్రేక్షకులు విజయాన్ని అందిస్తారనే నమ్మకం ఉందన్నారు పాట 30 మిలియన్ వ్యూస్ సాధించటం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. హీరో రాహుల్ విజయ్, హీరోయిన్ శివాని, నిర్మాత బన్నీవాస్, విద్యా కొప్పినీడి, దర్శకుడు తేజ మార్ని తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రేక్షకులకు తమ థాంక్స్ తెలిపారు. నవంబర్ 24న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.



లేటెస్ట్ ఫోటో షూట్
జాన్వీకపూర్, ఖుషీకపూర్

# 'కన్నప్ప'లో మోహన్‌బాబు, శరత్‌కుమార్

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప మూవీపై జాతీయస్థాయిలో భారీ అంచనాలు నెలకొన్నాయి.. ప్రభాస్, మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్ వంటి వారు ఈచిత్రంలోకి రావటం ఈమూవీ స్థాయి పెరిగింది.. ఇపుడు ఈ భారీ తారాగణంలోకి నటుడు శరత్‌కుమార్, కలెక్షన్‌కింగ్ మోహన్‌బాబు కూడ వచ్చారు.. దక్షిణాదిలో శరత్‌కుమార్‌కు హీరోగా, నటుడిగా క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే.. హీరోగా ప్రముఖ పాత్రల్లో ఎంతో విలక్షణంగా నటించి ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు. ఆయన ఇపుడు కన్నప్పలోనటించేందుకు సిద్ధమయ్యారు. కొన్ని దశాబ్దాలుగా ప్రేక్షకులను తన నటనతోమెప్పిస్తూ వస్తున్న శరత్ కుమార్ ఈసారి అందరినీ ఆశ్చర్యపర్చ నున్నారు.. శివభక్తుడైన కన్నప్ప జీవిత చరిత్రచుట్టూ ఈ సినిమా కథ ఉంటుంది. అతని భక్తిని, ఆయన భక్తికి ఉన్న శక్తిని ఇప్పటికీ అందరూ తలచకుంటారు. శ్రీకాళహస్తిలోని గుడిలో ఈచిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ముఖేష్‌కుమార్ సింగ్ ఈచిత్రాన్నిభారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు.



# చియాన్ విక్రమ్ 'ధృవ నక్షత్రం' ట్రైలర్

వర్సటైల్ హీరో చియాన్ విక్రమ్ నటిస్తు్న పాన్ఇండియా మూవీ ధృవనక్షత్రం.. రితూ వర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈసినిమాను గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఒండ్రగ ఎంటర్‌టైన్‌మెంట్, ఒరుపూరిలియోరు ఫిల్మ్ బ్యానర్లపైనిర్మిస్తూ రూపొందిస్తున్నారు. రెండు భాగాలుగా తెరపైకి రానున్న ఈసినిమా ఫస్ట్‌లుక్ పార్ట్ ధృవనక్షత్రం చాప్టర్ 1 యుద్ధ కాండం ఈనెల24న థియేటర్లలోగ్రాండ్‌గా విడుదలయ్యేం దుకు సిద్ధమవుతోంది.. ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు. ముంబైపై టెర్రిస్టు దాడి జరిగినపుడు అప్పటి ఎన్ఎస్‌జి టీమ్‌లో ఉన్న ఓసీనియర్ అధికారి తమ వృత్తిలోని సవాళ్లను



గురించి మరో వ్యక్తికి చెబుతుం టాడు.. చట్టంలోని రూల్స్ రెగ్యులేషన్స్ ఉగ్రవాదులను ఎదుర్కోవటంలో తమకు అడ్డుగా మారుతున్నాయని అందుకే చట్టంతో పనిలేని బేస్‌మెంట్ అనే ఓ కోవర్ట టీంను తయారుచేసినట్టు ఆ సీనియర్ అధికారి వెల్లడి స్తారు. 11 మంది ఉండే బేస్‌మెంట్ కోవర్ట్ టీంలోకి స్పెషలిస్టు ఆఫీసర్‌గా జాన్ వస్తాడు.. ఈ కోవర్ట్ టీం తరపున టెర్రరిస్టుతోజాన్ చేసే పోరాటాన్ని ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు. జాన్‌క్యారెక్టర్ విక్రమ్ కూల్ అండ్ స్టైలిష్‌గా కన్పించారు. ఈసినిమాలోడైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఓ కీరోల్‌లో నటించారు.

# 'బూట్ కట్ బాలరాజు' పాట

బిగ్‌బాస్ ఫేమ్ సోహెల్ టైటిల్‌రోల్‌లో శ్రీ కోనేటి దర్శకత్వంలో గ్లోబల్ ఫిలిమ్స్, కథ వేరుంటాది బ్యానర్లపై ఎండి పాషా నిర్మిస్తున్న చిత్రం బూట్ కట్ బాలరాజు.. మేఘ లేఖ, సునీల్, సిరిహన్మంత్, ఇంద్రజ నటిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. బీమ్స్ సిసిరోలియో ఈచిత్రం కోసం చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను కంపోజ్ చేశారు. ఇప్పటికే విడుదలైనరాజు నా బాలరాజు, తాగుదాం తాగి ఆగుదాం.. పాటలకు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం టైటిల్ సాంగన రింగు రింగు బిళ్ల ..ను విడుదల చేశారు. మాస్ అండన ఎనర్జిటిక్‌గా ఉంది..బోలే షావలి,రఘురామ్ అద్భుతంగా ఆలపించారు. దేవ్ పవార్ లిరిక్స్ అందించారు. ప్రేమ్‌రక్షిత్‌మాస్టర్ కొరియోగ్రఫీ అందిం చారు. సోనాల్ మాస్ డ్యాన్స్ మూమెంట్స్ గ్రేస్‌ఫుల్‌గా ఉన్నాయి.



# 'భగవంత్ కేసరి' చిరస్థాయిగా నిలిచిపోతుంది: బాలకృష్ణ

నందమూరి బాలకృష్ణ 'భగవంత్ కేసరిన చిత్రం బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుని బాక్సాఫీస్‌కా షేర్‌గా నిలిచింది.. అనిల్ రావిపూడి దర్శకత్వంలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా, శ్రీలీల కీలకపాత్రలో నటించిన చిత్రమిది..షైన్ స్క్రీన్స్ పతాకంపై దసరా కానుకగా అక్టోబర్ 19న విడుదలై ప్రపంచ వ్యాప్తంగా అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది. రికార్డు బ్రేకింగ్



కలెక్షన్లతో దూసుకుపోతోది. ఈనేపథ్యంలో యూనిట్ గ్రాండ్‌గా బాక్సాఫీస్‌కా షేర్ సెలబ్రేషన్ నిర్వహించారు. ప్రముఖ దర్శకుడు కె.రాఘవేంద్రరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన యూనిట్ సిబ్బందిని షీల్డులు అందించారు.

# యూనిక్ క్యారెక్టర్ బేస్డ్ మూవీ జపాన్: రాజు మురుగన్

హీరో కార్తీ తన 25వ చిత్రం జపాన్‌తో ప్రేక్షకులకు ముందుకు వచ్చారు.. రాజు మురుగన్ దర్శకత్వం వహించారు. శుక్రవారం విడుదలైన ఈచిత్రం సూపర్‌హిట్ బ్లాక్‌బస్టర్ అందుకుంది.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్‌ప్రభునిర్మించారు. అనుఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటించింది. ఈసందర్భంగా దర్శకుడు రాజు మురుగన్ మీడియాతోమాట్లాడారు.ఆయన మాటల్లోనే. జర్నిలిస్టుగా, రచయితగా పనిచేశాక నేను సినిమాల్లోకి రావటానికి చార్లీచాప్లిన్ గొప్ప స్ఫూర్తి.. అవార్డులు కోసం చిత్రాలు తీయాలనే ఆలోచన ఉండదు.. ప్రేక్షకులు ఇచ్చే గుర్తింపే ముఖ్యం.. అవార్డులను అదనపుబోనస్‌గా భావిస్తాను. ప్రేక్షకుల ప్రేమ, అభిమానం, ఆప్యాయత నాకుచాలా ముఖ్యం. వారి అభిమానంతోజోకర్‌చిత్రానికి అవార్డు తీసుకోవటం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. ఫిల్మ్‌మేకింగ్‌ను లింగుస్వామి గారి వద్ద నేర్చుకున్నాను.. ఆయన చిత్రాలుయాక్షన్ జోనర్‌లో ఉంటూనే మంచి రొమాంటిక్‌గా ఉంటాయి. నేను ఇంతకు ముందు చేసిన సినిమాల్లో పెద్ద హీరోలు లేరు.. కార్తి మంచి స్నేహితుడు. ఆయనంటే నాకు చాలా ఇష్టం.. సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తి. ఆయన్ని కలిసినపుడు హ్యూమర్‌తో కూడిన మంచి కథ రాస్తే ప్రాజెక్టు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కథ చేయటానికి కార్తీ గారే నన్ను మోటివేట్ చేశారు. కార్తిగారులాంటి పెద్ద హీరోలతో సినిమా చేసినపుడు సందేశం భారీస్థాయిలో ప్రేక్షకులకు చేరుతుంది. కార్తీ, నిర్మాతలు ప్రభు, ప్రకాష్‌గారి సహకారంతో ఈచిత్రం ఇంత గ్రాండ్‌గా వచ్చి విజయం సాధించింది.. కార్తీగారు మేకింగ్‌లో సలహాలు, కొన్ని ఆలోచనలు పంచుకున్నారు.. ఆయన సపోర్ట్‌తోనే ఈసినిమా ఇంత పెద్దగా మారింది. కథ, కథనాలు చెప్పినపుడు సినిమా టేకింగ్ సమయంలోకార్తీగారు చాలా ప్రశ్నలు అడుగుతారు.. ఎందుకు ఇన్ని ప్రశ్నలు వేస్తున్నారో అని మనం ఆశ్చర్యపోతాం.. అతని ప్రశ్నలుమనలోచాలా కొత్త ఆలోచనలను రేకెత్తిస్తాయి.. కార్తీగారితో పనిచేయటం మంచి ఎక్స్‌పీరియన్స్. ముందుగా నిర్మాతలను అభినందించాలి.. సినిమాకు కావాల్సిన ఫ్రీడమ్, మంచి బడ్జెట్‌ను ఇచ్చారు. ఎక్కడా రాజీపడలేదు.. నిర్మాత ప్రభుగారు నాతో మరో సినిమా చేయాలని ఉందని చెప్పటం చాలా ఆనం దాన్ని కల్గించింది. చిన్నా,పెద్దా అనే తేడాలు లేకుండా అన్ని రకాల సినిమాలుచేయాలని ఉంది.. ముందుగా మనకు నచ్చిన సినిమాచేస్తే, ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని నమ్ముతాను.. నా సినిమాలన్నీ ప్యాషన్‌తో చేసినవే.. జపాన్ మమ్మల్ని నెక్స్ట్‌లెవల్‌కు తీసుకెళ్లిందని కచ్చితంగా చెప్పగలను.



# అందరూ కనెక్ట్ అవుతారు: నిర్మాత కొమ్మాలపాటి

ఫీల్ గుడ్ లవ్ కాన్సెప్ట్‌తో దినేష్ తేజ్, హెబ్బాపటేల్, పాయల్ రాధాకృష్ణ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం అలా నిన్నుచేరి.. విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పించారు. కొమ్మాలపాటి సాయిసుధాకర్ నిర్మించారు. ఈమూవీని మారేష్ శివన్ తెరకెక్కించారు.. ఆస్కార్ విజేత చంద్రబోస్ పాటలు అందించారు.. సుభాష్ ఆనంద్ సంగీతం అందించారు.. ఈచిత్రం నవంబర్ 10న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈసందర్భంగా నిర్మాత సాయి సుధాకర్ మీడియాతోమాట్లాడారు. ఆయన మాటల్లోనే.. ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తోంది.. మరీ ముఖ్యంగా విలేజ్ నుంచి ఎక్కువగాస్పందన వస్తోంది.. వారంతా కూడా ఫస్ట్‌హాఫ్‌కి ఎక్కువగా కనెక్ట్ అయ్యారు. ప్రీరిలీజ్ వేడుకలో మా నాన్నగారు మాట్లాడారు.. ఆల్‌రెడీ మా నాన్న సినిమాను చూశారు.. ప్రేమ, లక్ష్యం మధ్య ఉండే సంఘర్షణ అనేది అందరి జీవితాల్లో కామన్‌గా ఉంటుంది. సినిమా చూసిన చాలా మంది తమ జీవితాన్ని చూసుకున్నట్టుగా ఉందని అన్నారు. సినిమా బాగా తీశానని మా నాన్నమెచ్చుకున్నారు. ఈచిత్రానికి సుభాష్ ఆనంద్ సంగీతం ప్రధాన బలం.. ఆయనకు చంద్రబోస్ సాహిత్యం మరింత బలాన్ని ఇచ్చింది. ఈ టీంలో అందరూ కొత్తవాళ్లే.. మాలాంటి వాళ్లకు సీనియర్ కెమెరామెన్ ఆండ్రూగారు దొరకటం మా అదృష్టం..కథ, కాన్సెప్ట్ నచ్చితే ఏ జానర్‌లో అయినా సినిమా తీస్తాం. కథకు ఎవరు సెట్ అయితే అప్రోచ్ అవుతాం.. టాలెంట్ ఎవరి దగ్గర ఉంటుందో చెప్పలేం.. ఇపుడు యూట్యూబ్‌లో కూడ ఎంతో మంది వండర్స్ క్రియేట్ చేస్తున్నారు.. అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా సినిమా తీసేందుకు ప్రయత్నిస్తుంటాను.. థ్రిల్లర్ జార్‌లో ఓ కథను విన్నాను.



# 'గీతశంకరం' ఫస్ట్‌లుక్



ఎస్ఎస్ఎంజి ప్రొడక్షన్స్ పతాకంపై ముఖేష్ గౌడ్, ప్రియాంక శర్మ జంటగా నూతన దర్శకుడు రుద్ర దర్శకత్వంలో ప్రముఖ వ్యాపారవేత్త కె.దేవానంద్ నిర్మిస్తున్న ప్రేమకథా కావ్యం గీతా శంకరం.. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను దీపావళి సందర్భంగా శుక్రవారం సంస్థ కార్యాలయంలో ఆవిష్కరించారు.. నిర్మాత దేవానంద్ మాట్లాడుతూ, మా ఇష్టదైవమైన శ్రీ సెల్వమహాగణపతి పేరుపై ఆయన దీవెనలతో స్థాపించిన మా ఎస్ఎస్ఎంజి సంస్థ పేరున ప్రారంబించిన ప్రతి పని విజయవంతంగా పూర్తి చేశామన్నారు.. తొలిసారిగా చిత్ర నిర్మాణంలోకి అడుగుపెట్టామన్నారు.. ఇక్కడ కూడ తప్పకుండా విజయం సాధిస్తామనే నమ్మకం ఉందన్నారు. ఇదొక మంచి ప్రేమకథా దృశ్యకావ్యం అన్నారు.. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉందన్నారు. ఈనెల 14 నుంచి కొత్త షెడ్యూల్ ప్రారంభం అవుతుందని తెలిపారు. దర్శకుడు రుద్ర చెప్పిన పాయింట్ బాగా నచ్చిందన్నారు. యూనిట్ కష్టపడి పనిచేయటం చాలా హ్యాపీగా ఉందన్నారు. కార్యక్రమంలో నటుడు మురళీధరన్, దర్శకుడు రుద్ర, హీరో ముఖేష్ గౌడ్, హీరోయిన్ ప్రియాంక శర్మ తదితరులు మాట్లాడారు.

# పర్యావరణహిత పండుగ ఉత్పత్తులు..

**మన సంస్కృతిలో భాగమైన పూజలు, పండగలు పర్యావరణహితంగా జరిగితే? అంతకుమించి పండగ పరమార్థం ఇంకేముంటుంది? గోమయం, పూల వ్యర్థాలు వంటివాటిని వాడి పర్యావరణహిత పండగ ఉత్పత్తులు తయారుచేస్తూ శభాష్ అనిపించుకుంటున్నారీ మహిళలు.**



**పూల వ్యర్థాలతో...** పర్యావరణాన్ని రక్షించటంతో పాటు.. మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో పూల వ్యర్థాలతో పండగ ఉత్పత్తులు తయారీ మొదలుపెట్టారు ఢిల్లీకి చెందిన పూనమ్.. నదులను దేవతలుగా పూజించే క్రమంలో పూలను నీటిలో వదులుతుంటాం. నదులను గౌరవించడం మంచి సంప్రదాయమే అయినా పూలవ్యర్థాలు నదుల్లో పెద్దమొత్తంలో పేరుకుని నీటిని కలుషితం చేస్తున్నాయి. అలా కాకుండా వాటితో ఉత్పత్తులు తయారు చేయడం ద్వారా పర్యావరణానికి మేలు చేయొచ్చు అంటున్నారు పూనమ్. ఢిల్లీలోని వివిధ దేవాలయాల నుంచి వాడిన పూలను సేకరించి ఫ్లవర్ సైక్లింగ్ పద్ధతి ద్వారా శుభ్రం చేస్తున్నారు. తర్వాత రసాయనాలు వాడకుండా ఆర్గానిక్ ధూపం, ఎయిర్ ఫ్రెష్‌నర్స్, డెకరేటివ్ ఐటమ్స్ వంటివి తయారుచేస్తారు. ఇవన్నీ మహిళలే తయారు చేస్తారు. మనం చేసే చిన్న చిన్న ప్రయత్నాలే పర్యావరణానికి మలే చేస్తాయంటారు పూనమ్.



**గోబర్ దియా వెలుగులు..** గ్రామీణ మహిళలకి ఆవుపేడతో పిడకలు చేయడం కొత్తేం కాదు. మరో అడుగు ముందుకేసి వాటితో దివ్వెలు తయారు చేసి ఉపాధి పొందే మార్గం చూపించారు ఉత్తర్ ప్రదేశ్‌కి చెందిన ఐఎఎస్ అధికారిణి దుర్గాశక్తి నాగ్‌పాల్.. గ్రామీణ మహిళల జీవితాల్లో నిజమైన పండగ సంతోషాలు నింపాలనుకున్నారు దుర్గాశక్తి. ఇందుకోసం 'గోబర్ దియా' ఆలోచన చేశారామె. అజీవిక మిషన్ ప్రారంభించి.. ప్లాస్టిక్, ఎలక్ట్రికల్ దీపాలకు ప్రత్యామ్నాయంగా ఆవుపేడతో చేసిన గోబర్ దియాల తయారీలో మహిళలకు శిక్షణ ఇప్పించారు. ఇందులో భాగంగా స్థానిక మహిళలు ఆవు, గేదె పేడను సేకరించి వాటిని పిడకలుగా మార్చి ఎండబెడతారు. వాటిని పొడిచేసి, బంకమట్టితో కలిపి మెషిన్ సాయంతో చిన్న దీపాలుగా తయారు చేసి వాటిని విక్రయిస్తున్నారు. అన్నట్టు దీపాలని ఉపయోగించిన తర్వాత చివరికి బూడిద మాత్రమే వ్యర్థంగా మిగులుతుంది. దీన్ని కూడా పంటలకు, మొక్కలకు చక్కని ఎరువుగా వాడుకుంటున్నారు. ఆదాయం.. ఆరోగ్యం రెండూ సొంతం అని స్థానిక మహిళలు అంటుంటే ఈ ఉద్పత్తుల అమ్మకాల ద్వారా ఆడవాళ్లు స్వయం ఉపాధి బాట పడుతున్నారని అంటున్నారు దుర్గాశక్తి.



**గంగానది కోసం..** గంగా నది మన కెంత పవిత్రమైనదో తెలిసిందే కాదా! కానీ కళ్లముందే ఈ నది కలుషితం కావడం చూసి తట్టుకోలేక పోయారు స్నేహ ధనూక, రక్షిత జాన్‌జిరేలు. వీళ్ల శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ విద్యార్థినులు. పండగలప్పుడు, వేడుకలప్పుడు.. వాడిన పూలను ట్రక్కులతో తీసుకు వచ్చి నదిలో కలపడాన్ని కళ్లారా చూసిన వీరు దీనికి పరిష్కారంగా ఏమైనా చేయాలనుకున్నారు. కనెక్టింగ్ డ్రీమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ పూలతో ధూప్ స్టిక్స్, కోన్స్ తయారీ ప్రారంభించారు. వాటిని ఇన్‌స్టాలో 'ఎసెంట్' పేరుతో విక్రయానికి ఉంచారు. 'మన భక్తి ఎప్పుడూ పర్యావరణాన్ని కలుషితం చేసేవిధంగా ఉండకూడదు' అంటారు వీరు.



**ప్లాస్టిక్ వద్దని..** మన జీవనశైలి నుంచి ప్లాస్టిక్‌ని దూరం పెడదాం అన్న నినాదంతో మొదలుపెట్టి.. ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయాలు అందిస్తున్నారు శ్రీరామ్‌సమృద్ధి సంస్థ ప్రతినిధులు శైలజ, రాధికలు.. నేనే పుట్టి, పెరిగింది విజయవాడ. మా అమ్మమ్మ కాశీభట్ల సుబ్బమ్మ జీవనశైలి నన్ను బాగా ప్రభావితం చేసింది. ఏ వస్తువైనా సరే పదిరకాలుగా ఉపయోగించే వారామె. అలాగే మా ఇంట్లో ప్లాస్టిక్ వినియోగం చాలా తక్కువ. దానికి దులుగా ప్రత్యామ్నాయాల కోసం అన్వేషిస్తున్న క్రమంలోనే శ్రీరామ్ సమృద్ధి ఆలోచన వచ్చింది. మన జీవనశైలిలో ఉపయోగించే ఎన్నో వస్తువులని పర్యావరణహితంగా తయారుచేయడం మొదలు పెట్టాం. ప్రస్తుతం వట్టిపోయిన గోవులని సంరక్షించాలనే లక్ష్యంతో.. ఆధారిత ఉత్పత్తులను తయారు చేస్తున్నాం. అంటున్నారు శైలజ.



గోమయంతో తయారుచేసిన దీపాలని రెండు సార్లు ఉపయోగించు కోవచ్చు. ఈ దీపాలు వాతావరణాన్ని శుద్ధి చేస్తాయి. కేవలం దీపాలే కాదు పంచగవ్యతో సాంబ్రాణీ, అగరవత్తులు, సబ్బులు కూడా చేస్తున్నాం. ఆన్‌లైన్లో శ్రీరామ్ సమృద్ధి పేరుతో ఈ ఉత్పత్తులను విక్రయిస్తు న్నాం. పెద్దవాళ్లు కూడా పిల్లలకు పర్యావరణహిత ఉత్పత్తుల గురించి అవగాహన కలిగిస్తే మంచిది. ఇవన్నీ మహిళల ఆధ్వర్యంలోనే చేయిస్తున్నాం అంటున్నారు రాధిక. ❑

# దీపావళికి డ్రై ఫ్రూట్స్‌ని గిఫ్ట్‌గా..



**ఇటీవల కాలంలో ఇతరులకు గిఫ్ట్ ఇవ్వడంలో ట్రెండ్ మారిందనే చెప్పాలి.** చాలా విభిన్నంగా ఇవ్వాలనే చూస్తున్నారు. అందులోనూ ఆరోగ్య దృష్ట్యా మంచివి ఖరీదైన వాటిని ఇచ్చేందుకు చూస్తుంటారు కొందరూ. ఇటీవల పండుగకి స్వీట్స్ బదులు ఆరోగ్యానికి ఎంతో మంచివైన డ్రైఫ్రూట్ వంటివి గిఫ్ట్‌గా ఇచ్చే ట్రెండ్ బాగా వచ్చింది. ఈసారి దీపావళి పండుగకి డ్రై ఫ్రైట్స్‌ని గిఫ్ట్‌గా ఇవ్వాలనుకుంటే కచ్చితంగా ఇవి గుర్తుంచుకోండి. డ్రైఫ్రూట్స్‌ను కొనేటప్పుడు కచ్చితంగా ఇవి గమనించాలి..

- నట్స్ రంగు ఎలా ఉందో చూడాలి. సహజంగా ఉండాల్సిన దానికంటే మరింత ముదురు రంగులో ఉంటే అవి పాడైనట్టు, రుచిగా కూఐడా ఉండవు. కాబట్టి తీసుకోకూడదు. చాలా షాపులు తినడానికి శాంపిల్స్ ఇవ్వవు. ఇలాంటప్పుడు ఆ డ్రైఫ్రూట్స్‌ను తక్కువ పరిమాణంలో కొనుక్కుని పరిశీలించాలి.
- నట్స్‌ని వాసన చూడాలి. ఘాటైన వాసన వస్తే అవి చాలా పాతవి. వీటికి కొద్దిగా తేమ తగిలితే వెంటనే బూజు పట్టి త్వరగా పాడవుతాయి. ఇవి తినడం ఆరోగ్యానికి మంచిది కాదు నట్స్ ప్యాకెట్ మీద ఎఫ్ఎస్ఎస్ఏఐ ముద్ర, నిబంధనలకు అనుగుణంగా ఉందో లేదో చూడాలి. ఎప్పుడు ప్యాకింగ్ అయ్యింది? ఎప్పటిలోగా తినాలో సూచించే డేట్స్‌ను సరిగా చూసుకోవాలి. ఈ డేట్స్ ముద్రించని ప్యాకెట్స్ కొనకూడదు.
- ప్యాకెట్ మీద ముద్రించిన సమాచారాన్ని జాగ్రత్తగా చదవాలి. ఫ్రిజర్వేటివ్‌లు కలిపిన నట్స్‌ను కొనకపోవడమే మంచిది. ❑

# పిల్లల్లో ఏడుపు



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

పుట్టగానే శిశువు ఏడ్వవడం సహజం. పిల్లల అభివృద్ధిలో నార్మల్ పార్ట్ ఏడుపు అని చెప్పవచ్చు అందుకే బాలానాం రోదనం బలమ్ అంటారు. పరిసరాలకి, భావోద్వేగ ప్రతిస్పందనకు, శారీరక, మానసిక రుగ్మతలకి కారణం ఏడుపు ఇది పిల్లల్లో ఆటోమేటిక్ నేచురల్ ప్రాసెస్ అని చెప్పవచ్చు. తమ భావాల్ని వ్యక్తం చేయడానికి అవసరాలకి అనుగుణంగా పిల్లలు వ్యక్తం చేసే ప్రతి స్పందనే ఏడుపు. ఇది పిల్లలకి కమ్యూనికేషన్ లాంటిదని చెప్పవచ్చు. వారికేమి కావాలో తెలియచేసే అవసరమే ఏడుపు. చాలామంది తల్లిదండ్రులు పిల్లలు ఎందుకు ఏడుస్తున్నారో కారణం తెలియక కంగారు పడుతుంటారు. అబ్బాయిలు అమ్మాయిల కంటే తక్కువగా ఏడుస్తారు. మధ్యాహ్నం, సాయంత్రాలు ఎక్కువగా పిల్లలు ఏడుస్తుంటారని పిల్లల సైకాజిస్టులు చెపుతున్నారు. శివువుల సైకాలజీ ఒక్కొక్కరిలో ఒక్కో విధంగా ఉంటుంది.

**కారణాలు :** 95% పిల్లల్లో ఎటువంటి కారణం లేదు. 5% మంది పిల్లల్లో గ్యాస్ట్రోఈసోఫేజియల్ రిఫ్లెక్స్, చెవి ఇన్ఫెక్షన్స్, ఆనల్ ఫిషర్, ఇన్ఫెక్షన్స్, ముక్కు, చెవి, గొంతు వ్యాధులు, ప్రేగులు మడత పడడం, మెనింజైటిస్, హార్ట్ ఫెయిల్యూర్, తలకు దెబ్బ తగలడం, యూరిన్ ఇన్ఫెక్షన్స్. నర్వస్ సిస్టమ్ అబ్‌నార్మ లిటీస్, కార్నియల్ గాయాలు, కంట్లో నలుసు పడినా, ఆవుపాలు పడకపోయినా, లాక్టోజ్ ఇంటాలిరెన్స్, ఎలర్జీల వల్ల కూడా 3 గంటలపైనా, కంటిన్యూగా ఏడుస్తారు.



**రకాలు.....** మొదటి 3 నెలల్లో పాలు చాలకపోయినా, పాలు పట్టడం ఆలస్యమైనా, పాలు త్రాగిన తర్వాత బర్పింగ్ సరిగా చేయకపోయినా, గ్యాస్ వల్ల, ఆకలి వల్ల పిల్లలు ఏడవడాన్ని హంగర్ ఏడుపు అంటారు. వాతావరణంలో వేడిగా ఉండి దాహం వేసినా ఏడుస్తారు. పిల్లలకి ఎండాకాలం కాచి చల్లార్చిన నీళ్ళు కొద్ది కొద్దిగా త్రాగించడం అవసరం. ఐటి వాతావరణం చలిగా ఉన్నా, ఏసిలో ఎక్కువ సేపు ఉంచినా ఏడుస్తుంటారు. బైటి వాతావరణంలోని శబ్దాలు, వెలుతురు, ప్రయాణాలు చేసేటప్పుడు, టెన్షన్‌కి ఏడవడాన్ని ఓవర్ స్టిములేషన్ ఏడుపు అంటారు. మూత్ర విసర్జన తర్వాత పక్క తడిస్తే కెవ్వున ఏడుస్తారు. బట్టలు మార్చితే ఏడుపు మానేస్తారు. మలవిసర్జన తర్వాత డయాపర్స్ సరిగా, గట్టిగా క్లీన్ చేయడం వల్ల డయాపర్ రాష్ వల్ల, అపరిశుభ్రత వల్ల కూడా ఏడుస్తుంటారు. అలాగే స్నానం చేయించేటప్పుడు షాంపూలు, సబ్బుల ఘాటికి ఏడుస్తుంటారు. కోపం వచ్చినా, ఎవరూ కనిపించకపోయినా, ఎవరూ పట్టిం చుకోకపోయినా వేదనతో ఏడుస్తుంటారు. అప్పుడు వారిని ఎత్తుకుంటే సరిపోతుంది. దీన్నే ఆంగ్రీ ఏడుపు అంటారు. ❑

ఆరోగ్య భాగ్యం

# నరకం నుంచి విముక్తి

ఆధ్యాత్మికం

**చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు.** దీపాలు లేకుండా దీపావళి పండుగ అసంపూర్ణమనే చెప్పాలి. దీపావళినాడు దీపాలను వెలిగించడమనేదది సాంప్రదయంగా వస్తోంది.



దీపాలు ఇంటికి వెలుగులు ఇవ్వటమే కాదు మనసుకు ఆహ్లాదాన్ని కూడా కలిగిస్తాయి. కొన్ని రాష్ట్రాల్లో దీపావళి పండుగ ఐదు రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. దీపావళి పండుగకి వెలిగించే దీపాల వల్ల నరకం నుండి విముక్తి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. నరక చతుర్దశి రోజున వస్తువులను దానం చేయడం సాంప్రదాయంగా వస్తోంది. చాలామంది ఆరోజు యమధర్మరాజు పూజలు కూడా చేస్తారు. ఈ పూజా కార్యక్రమంలో భాగంగా ఇంటి ప్రధాన ద్వారాల వద్ద పిండితో తయారు చేసిన దీపాలను వెలిగిస్తారు. ఇలా చేయడం వల్ల యమధర్మరాజు అనుగ్రహం లభించి ఆకాల మరణాలు సంభవించకుండా కాపాడుతాడని జ్యోతిష్య శాస్త్రం చెబుతున్నారు. అందుకే ఈ పూజాలో భాగంగా పిండితో తయారు చేసిన దీపాలను వెలిగిస్తారు. దక్షణం దిక్కున అభిముఖంగా ఈ పిండి దీపాలను వెలిగించి యమునికి ప్రీతికమైన శ్లోకాలను పాటిస్తే మంచి జరుగుతుందని అంటారు. ఇలా చేయడం వల్ల అనుగ్రహంతో పాటు యమధర్మరాజు అనుగ్రహం కూడా లభిస్తుంది అని పురాణాలు చెబుతున్నాయి. ముందుగా ఈ దీపాలను తయారు చేసుకోవడానికి ఒక కప్పుగోధుమ పిండిని తీసుకుని అందులో తగినంత నీటిని వేసుకొని బాగా కలపుకోవాలి. ఇలా కలుపుకున్న తర్వాత మిశ్రమాన్ని తీసుకొని చిన్న ఉండలుగా తయారు చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని దీపాల ఆకారంగా మార్చుకోవాలి ఉంటుంది. ఇలా తయారు చేసిన దీపాలతో నూనె చేసి వెలింగిచుకోవాలి. ఈ దీపాలను వెలిగించడం వల్ల చనిపోయిన తర్వాత నరకం నుంచి కూడా విముక్తి లభిస్తుందని అంటారు. దీపంతో దోషం పరిహారం. .



జాతకంలో రాహు-కేతు దోషాలు తొలగిపోవాలంటే పూజగదిలో పిండి దీపం వెలిగించాలని పండితులు చెబుతున్నారు.

పిండి దీపం వెలిగించడ ద్వారా మీ కోరిక నెరవేరుండట. ఆర్థిక సమస్యలతో ఇబ్బంది వల్ల అష్ట ఐశ్వర్యాలు చేకూరుతాయని నమ్మకం. ❑

# పండుగకి కాజు పిస్తా రోల్స్

**కావలసినవి :** జీడిపప్పు-ఒకటిన్నర కప్పులు, పిస్తా పప్పు-ఒకటిన్నర కప్పులు, కండెన్స్‌డ్ మిల్క్ - ఒకటింబావు కప్పులు, గ్రీన్ ఫుడ్ కలర్ - ఐది చేక్కలు, బటర్ - రెండు టేబుల్ స్పూన్లు, పంచదార పొడి - కప్పు, యాలకులపొడి - పావు టీ స్పూను.



**తయారీ విధానం :** జీడిపప్పును దోరగా వేయించి, మెత్తగా గ్రైండ్ చేయాలి. గ్రైండ్ అయిన తరువాత జల్లెడపట్టి పొడిని తీసుకోవాలి. బాణలిలో వెన్న వేసి వేడెక్కనివ్వాలి. కరిగిన బటర్‌లో కండెన్స్‌డ్ మిల్క్ పోయాలి. నిమిషం పాటు పాలను కలుపుతూ ఉండాలి. తరువాత జీడిపప్పు పొడి చేయాలి. సన్నని మంటమీద తిప్పుతూ ఐదునిమిషాలు వేయించాలి. తరువాత దించేసి చల్లారనివ్వాలి. చేతులకు కొద్దిగా నెయ్యి రాసుకుని జీడిపప్పు మిశ్రమాన్ని ముద్దలా కలిపి పెట్టుకోవాలి. ఇప్పుడు పిస్తాపప్పుని దోరగా వేయించి మెత్తగా గ్రైండ్ చేయాలి. గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని జల్లెడపట్టి మెత్తటి పొడిని తీసుకోవాలి. పిస్తా పొడిలో పంచదార పొడి, యాకలుల పొడి, ఫుడ్ కలర్ కొద్దిగా వేడి నీళ్లు చల్లుకుంటూ ముద్దలా కలపాలి. ఇప్పుడు జిడాపప్పు ముద్దను రెండు ముద్దలుగా చేసి, ఒక్కో ముద్దను మందపాటి చపాతీలా వత్తుకుని, కాస్త వెడల్పుగా ఉండేలా ముక్కలు కోయాలి. పిస్తా ముద్దను చిన్న ఉండలుగా చేసి, వీటిని పొడవాటి రోల్స్‌లా చుట్టుకోవాలి. కాస్త వెడల్పుగా ఉండేలా ముక్కలు కోయాలి. పిస్తా మద్దను చిన్న ఉండులుగా చేసి వీటిని పొడవాటి రోల్స్‌ల చుట్టు కోవాలి. జీడిపప్పు ముక్కపైన పిస్తా రోల్‌ను పెట్టి, జీడిపప్పు ముక్కను రోల్ చేయాలి. పిండి ముద్దను మొత్తాన్ని ఇలా రోల్ చేసి, పైన కుంకుమ పువ్వు, సిల్వర్ పేపర్‌తో గార్నిష్ చేస్తే కాజుపిస్తా రోల్స్ రెడీ. ❑

# బంగారం కొనే ముందు !


**దీపావళి.. అనగానే ఎంతో కొంత బంగారం కొనాలి అనుకునేవారు చాలామందే అయితే ఇప్పుడే కాదు. పసిడి ఎప్పుడు కొన్నా తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటంటే...**

- బంగారు ఆభరణాలు కొంటున్నప్పుడు వాటి స్వచ్ఛతను సూచించే హాల్‌మార్క్ గుర్తు వాటి మీద ఉంటుంది. అది ఉందో లేదో గమనించాలి.
- వీలైనంతవరకూ అచ్చంగా బంగారంతో చేసిన నగలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ఎప్పుడు మార్చుకున్నా పూర్తిస్థాయిలో నష్టం ఉండదు. రాళ్ల నగలు కొంటుంటే.. రాళ్లు, బంగారం విలువను వేర్వేరుగా చూపిస్తున్నారో లేదో గమనించుకోండి. సాధారణ రాళ్లకు అసలు విలువ ఉండదు. కానీ కొన్ని దుకాణాలు వీటికీ ధర ఎక్కువగా వేస్తుంటాయి. అందుకే బిల్లు వేసేటప్పుడే దానికి విలువ కట్టకుండా మాట్లాడుకోవాలి. పగడాలు, కెంపులు, అన్‌కట్స్‌కి కాస్త రీసేల్ వాల్యూ ఉంటుంది.
- నగలు కొన్నప్పుడు తెల్ల కాగితం మీద రాసి ఇచ్చన బిల్లును తీసుకోవద్దు. ఎప్పుడైనా సరే.. దుకారణం వివరాలు, రిజిస్ట్రేషన్ ఉన్న ఇన్‌వాయిస మాత్రమే తీసుకోవాలి. కంప్యూటర్ బిల్లు అయితే ఇబ్బంది ఉండదు. అందుకే అరగ్రాము బంగారం కొన్నా సరే దానికి వచ్చే బిల్లును తప్పనిసరిగా దాచుకోవాలి. ఒకవేళ బంగారం నాణ్యత విషయంలోఏ మోసపోతే వినియోగదారుల కోర్టును ఆశ్రయించవచ్చు. అలాగే బిఐఎస్ కేర్ యాప్ ద్వారా బంగారం స్వచ్ఛత గురించి స్వయంగా తనిఖీ చేసుకోవచ్చు.
- ఒకేసారి బంగారం కొనుగోలు చేయలేం అనుకునేవారు. వివిధ స్కీముల్లో డబ్బులు కడు తుంటారు. నమ్మకమైన సంస్థల్లో కట్టినప్పుడు మాత్రమే మీ డబ్బుకు, బంగారానికి భద్రత ఉంటుంది. బంగారం అప్పటికప్పుడు కొనుక్కోవలసిన అవసరం లేకపోతే కడ్డీలు, నాణేల రూపంలో కొనుక్కోవచ్చు. బ్యాంకులూ బంగారం అమ్ముతాయి.. కాస్త ఖరీదు ఎక్కువైనా నాణ్యత విషయంలో పూర్తి హామీ ఉంటుంది.
- బంగారాన్ని డిజటల్ రూపంలోనూ కొనుగోలు చేయచ్చు. దీనిని 'డిజటల్ గోల్డ్'గా పిలుస్తుంటరాఉ. వీటి ధరలు అంతర్జాతీయ మార్కెట్‌తో అనుసంధానమై ఉంటాయి. ఒకవేళ ధరలు పెరిగినప్పుడు దీన్ని అమ్ముకోవచ్చు కూడా ! ఆయా సంస్థల నుంచి కొన్న బంగారాన్ని డిజిటల్ వాల్ట్‌లో నిల్వ చేస్తారు. నామమాత్రపు ఛార్జీలు చెల్లించి ఈ బంగారాన్ని కావాల్సినప్పుడు భౌతికంగా పొందచ్చు. ఈ బంగారం వంద శాతం స్వచ్ఛమైనదే కాకుండా సురక్షితంగా భద్రపరచుకోవచ్చు.



- కొన్ని పెద్ద పెద్ద దుకాణాల్లో తరుగు, మజూరీ కలిపి అదనపు ఛార్జీ వేస్తుంటరాఉ. ఇది ఆరు శాతం నుంచి మొదలై నగను బట్టి ముప్పై శాతం వరకు ఉంటుంది. దీనికి అదనంగా జీఎస్టీ చెల్లించాలి. ఇవన్నీ లెక్కేస్తే.. కొన్నిసార్లు తీసుకున్న నగ కంటే అదనంగా బిల్లు చెల్లించాల్సి వస్తుంది. కొనే ముందు ఇవన్నీ పక్కాగా అర్థం చేసుకోగలిగితే డబ్బు వృథా కాదు. ❑


# అలంకరణ అవసరం లేదిక !



దీపావళికి ఇల్లంతా రంగవల్లికలు, పూలతో అలంకరించి వాటిల్లో దీపాలను ఉంచుతాం. ఇల్లంతా తీర్చిదిద్దడం ఎంత శ్రమ! వీటిని తెచ్చేసుకోండి. దియా స్టాండ్‌లుగా దొరకే వీటిల్లో దీపాలను వెలిగిస్తే చాలు. మరే అలంకరణ అవసరం లేకుండానే అందంగా కనిపిస్తాయి. బాగున్నాయి కదూ!





# అఫ్ఘాన్‌పై 5 వికెట్ల తేడాతో సఫారీలు ఘన విజయం

## ఆఖరి లీగ్ మ్యాచ్‌లో 244 పరుగులకు అఫ్ఘానిస్తాన్ ఆలౌట్




**అమ్మదాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** అఫ్ఘాన్‌పై 5 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. అమ్మదాబాద్ వేదికగా శుక్రవారం వన్డే వరల్డ్ కప్‌లో ఇంకా 15 బంతులు మిగిలి ఉండగా 47.3 ఓవర్లలో 247 పరుగులు చేసి దక్షిణాఫ్రికా గెలుపును కైవసం చేసుకుంది. సెమీస్ చేరే అవకాశాలు లేనప్పటికీ విజయం కోసం ఆఖరి వరకూ అఫ్ఘాన్ జట్టు పోరాడింది. అఫ్ఘాన్లు నిర్దేశించిన 245 పరుగుల స్వల్ప ఛేదనలోనూ సఫరీలు తడబడ్డారు. ఒకానొక దశలో 130 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన వాండర్ డస్సెన్ (76 నాటౌట్) నిలకడగా ఆడుతూ దక్షిణాఫ్రికా జట్టును విజయతీరాలకు చేర్చారు. క్వింటన్ డికాక్ 41 పరుగులు, డెంబ బవుమా 23 పరుగులు, ఐడెన్ మార్క్రమ్ 25 పరుగులు, హెన్రిచ్ క్లాసెన్ 10 పరుగులు, డేవిడ్ మిల్లెర్‌క 24 పరుగులు, ఆండిలే ఫెహ్లుక్వాయో నాటౌట్‌గా 39 పరుగులు చేశారు. ఇక వన్డే వరల్డ్ కప్‌లో సెమీస్ ఆశలు సజీవంగా ఉండాలంటే భారీ తేడాతో నెగ్గాల్సిన మ్యాచ్‌లో అఫ్ఘాన్ చేతులెత్తేసింది. తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన అఫ్ఘాన్ మరో ఆలోచన లేకుండా మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే ఆఫ్ఘానిస్తాన్ నిర్ణీత 50 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ అయింది. టోర్నీ ఆసాంతం నిలకడగా రాణిస్తున్న టాపార్డర్ బ్యాటర్లు విఫలమయ్యారు. ఆల్ రౌండర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ 107 బంతుల్లో 97 పరుగులు చేసి నాటౌట్‌తో 7 ఫోర్లు, 3సిక్సర్లు చేసి తృటిలో సెంచరీని కోల్పోయాడు. ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్ 22 బంతుల్లో 25 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్సర్ చేయగా, ఇబ్రహీం జద్రాన్ 30 బంతుల్లో 15 పరుగులు, 3 ఫోర్లు చేసి తొలి వికెట్‌కు 41 పరుగులు జోడించారు. కానీ నాలుగు పరుగుల వ్యవధిలో అఫ్ఘాన్ ఓపెనర్లతో పాటు, కెప్టెన్ హష్మతుల్లా షాహిది (2) వికెట్లను కోల్పోయారు. 45 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన అఫ్ఘాన్ రెహ్మత్ షా 46 బంతుల్లో 26 పరుగులు, 2 ఫోర్లు, అజ్మతుల్లా ఆదుకునే ప్రయత్నం చేశారు. ఈ జోడీ నాలుగో వికెట్‌కు 49 పరుగులు జోడించింది. అర్ధ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన ఈ జోడీని లుంగి ఎంగిడి విడదీశాడు. ఆ తర్వాత అఫ్ఘాన్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది.

ఇక్రామ్ అలిచల్ 12 పరుగులు, మహ్మద్ నబీ 2 పరుగులు, రషీద్ ఖాన్ 14 పరుగులతో విఫలమయ్యారు. ఒక వైపు వికెట్లు పడుతున్నా అజ్మతుల్లా మాత్రం పట్టుదలతో బ్యాటింగ్ చేసి 71 బంతులోనఅర్థ సెంచరీకి చేరుకున్నాడు ఈ వరల్డ్‌కప్‌లో అజ్మతుల్లాకు ఇది మూడో హాఫ్ సెంచరీ. రషీద్ ఖాన్ నిష్క్రమించగానే అఫ్ఘాన్ ఇన్నింగ్స్ త్వరగానే ముగుస్తుందని భావించినా లోయరార్డర్‌లో నూర్ అహ్మద్ 32 బంతుల్లో 26 పరుగులు, 4ఫోర్లు చేసి కొద్దిసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకున్నాడు.

అజ్మతుల్లా, నూర్‌లు 8వ వికెట్‌కు 44 పరుగులు జోడించగా, ఈ జోడీని కొయెట్జ్ విడదీశాడు. ఇక ఎంగిడి వేసుకున్న 47వ ఓర్లో 4, 6 తో 80 పరుగుల్లోకి వచ్చిన అజ్మతుల్లా అతడే వేసిన 49వ ఓవర్లో సిక్సర్ బాది 90 పరుగుల్లోకి రావడంతో అందరి కళ్లూ అతడి సెంచరీ మీద పడ్డాయి. రబాడా వేసిన చివరి ఓవర్లో నవీన్ ఉల్ హక్ తొలి బంతికి సింగిల్ తీశాడు.అజ్మతుల్లా రెండో బాల్‌కు సింగిల్‌కు రాగా మూడో బంతికి నవీన్ ఒక్క పరుగు తీసి అజ్మత్‌కు స్ట్రైక్ ఇచ్చాడు కానీ 4, 5 బంతికి పరుగు రాలేదు. ఆఖరి బందికి నవీన్ ఉల్ హాఖ్ రనౌట్ అవడంతో అఫ్ఘాన్ ఇన్నింగ్స్ ముగిసింది. సఫారీ బౌలర్లలో కొయెట్జ్ నాలుగు వికెట్లు తీయగా, ఎంగిడి, మహారాజ్‌లు తలా రెండు వికెట్లు పడగొట్టారు.

## ఏషియన్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో

# భారత్‌కు మూడు స్వర్ణాలు

న్యూఢిల్లీ: ఏషియన్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు ఒకే రోజు మూడు స్వర్ణాలు, ఒక రజతం, ఒక కాంస్యం దక్కింది. భారత స్టార్ ఆర్చర్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెన్నం జ్యోతి సురేఖ అంతర్జాతీయ వేదికపై మరోసారి సత్తా చాటింది. థాయిలాండ్‌లో జరుగుతున్న ఏషియన్ అర్చరీ చాంపియన్‌షిప్‌లో టీమ్ ఈవెంట్‌లో స్వర్ణం, వ్యక్తిగత ఈవెంట్‌లో రజతం గెలుచుకుంది. మహిళల కాంపౌండ్ ఈవెంట్‌లో జ్యోతి, పర్ణీత్ కౌర్, అదితి స్వామిలతో కూడిన భారత జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్‌లో భారత జట్టు 234-233 తేడాతో చైనీస్ తైపీకి చెందినవాంగ్‌లు యున్, చెన్ యి హ్సువాన్, హువాంగ్ జో త్రయాన్ని ఓడించి గోల్డ్ మెడల్ సాధించింది.

మహిళల కాంపౌండ్ వ్యక్తిగత ఈవెంట్‌లో పర్ణీత్ కౌర్ ఆసియా చాంపియన్‌గా అవతరించింది. ఫైనల్‌లో పర్ణీత్ కౌర్ 145(9)-145(8) తేడాతో జ్యోతి సురేఖపై గెలిచింది. మొదటి మూడో గేములు ముగిసే సరికి 87-85తో జ్యోతిని లీడ్‌లో ఉండగా, ఆ తర్వాత పర్ణీత్ పుంజుకుంది. గాలుగో గేమ్‌లో పైచేయి సాధించి, ఐదో గేమ్‌ను గ్రా చేసుకున మ్యాచ్‌ను టై బ్రేకర్‌కు మళ్లించి మరీ విజయం సాధించింది. అంతర్జాతీయ స్థాయిలో పర్ణీత్ కౌర్‌కు ఇదే తొలి స్వర్ణం. మరోవైపు జ్యోతి రజతంతో సరిపెట్టి టోర్నీలో రెండో పతకం గెలుచుకుంది. అలాగే అదితి స్వామి, ప్రియాన్స్‌లతో కూడి భారత ద్వయం 156-151 తేడాతో థాయిలాండ్ జంటను ఓడించింది.

అలాగే పురుషుల కాంపౌండ్ కేటగిరీలో అభిషేక్ శర్మ 147-146 తేడాతో కొరియాకు చెందిన జూ జైహున్‌పై నెగ్గి కాంస్య పతకం సాధించాడు. దాంతో ఒక్క రోజునే భారత్ మూడు స్వర్ణాలు, ఒక రజతం, ఒక కాంస్యం గెలుచుకుంది. దాంతో టోర్నీలో పతకాల సంఖ్య 7కు చేరింది.

# శ్రీలంకకు షాకిచ్చిన ఐసిసి

## సభ్యత్వం సస్పెండ్ చేస్తూ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ:** వరల్డ్ కప్‌లో వరుస ఓటములతో పాటు, క్రికెట్ బోర్డు సభ్యులందరినీ తొలగిస్తూ ఆ దేశ ప్రభుత్వం తీసుకున్న నిర్ణంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న శ్రీలంక క్రికెట్ బోర్డు (ఎస్ఎల్‌సీ)కు మరో భారీ షాక్ తగిలింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)లో ప్రస్తుతం ఉన్న ఫుల్ మెంబర్‌షిప్ హోదా కలిగిన శ్రీలంక జట్టు సభ్యత్వాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు శుక్రవారంనసంచలన ప్రకటన చేసింది. నశ్రీలంక క్రికెట్ స్వయం ప్రతిపత్తితో వ్యవహరించలేకపోతుందని, బోర్డులో ప్రభుత్వం జోక్యం చేసుకోవడంపై ఐసీసీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. సభ్యత్వాన్ని సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపింది.

# నేడు పెరేడ్ గ్రౌండ్స్‌లో బిజెపి ఆధ్వర్యంలో మాదిగల విశ్వరూప సభ

## ప్రధాని మోడీ రాక సందర్భగా భారీ బందోబస్తు, పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, నవంబర్ 10, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనవారం నాడు బిజెపి ఆధ్వర్యంలో జరగనున్న మాదిగల విశ్వరూప సభకు ప్రధాని నరేం ద్ర మోది సహా బిజెపి ప్రముఖులు హాజరు కానుండడంతో పరేడ్ గ్రౌండ్స్‌తో పాటు పరిసర ప్రాంతాలలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికే పరేడ్ గ్రౌండ్స్‌ను ఎస్‌పిజి కమెండోలు తమ స్వాధీనంలోకి తీసుకోగా వారికి సహకరించేందుకు సిటీ పోలీసులు రంగంలో దిగారు. భద్రతా ఏర్పాట్లను కొత్వాల్ సందీప్ శాండి ల్యాతో పాటు శాంతి భద్రతల అదనపు కొత్వాల్ విక్రం సింగ్ మాన్ సహా ఇతర అధికారులు స్వయంగా పర్యవేక్షించ సాగారు. సభా వేదికపై ముందుగా నిర్ణయించిన వారు మినహా ఇతరులను అనుమతించబోమని పోలీసు అధికారులు తెలిపారు. మోది పాల్గొననున్న వేదిక సహా మొత్తం పరేడ్ గ్రౌండ్స్‌ను ఎస్‌పిజి కమెండోలు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

**ప్రధాని మోడీ సభ నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు**

కాగా, ప్రధాని మోది పాల్గొననున్న మాదిగల విశ్వరూప సభ నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలలో శనివారంవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ మేరకు సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్, టివోలి జంక్షన్, పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలలో ట్రాఫిక్ రద్దీ వుండే వీలున్నందున ఈ మార్గాలలో రాకపోకలు సాగించే వారు ఇతర మార్గాలను ఎంచుకోవాలని సుధీర్ బాబు కోరారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జెబిఎస్‌కు వచ్చే ప్రయాణీకులు ముందుగానే బయలు దేరాలని ఆయన కోరారు. ఇదే సమయంలో చిలకలగూడ చౌరస్తా, ఆలుగడ్డ బావి చౌరస్తా, సంగీత్ చౌరస్తా, వెఎంసిఎ చౌరస్తా, ప్యాట్నీ చౌరస్తా, ఎస్‌బిహెచ్ చౌరస్తా, ప్లాజా, సిటిఓ జంక్షన్, బ్రూక్‌బాండ్ జంక్షన్, టివోలి జంక్షన్, స్వీకార్, ఉప కార్ జంక్షన్, సికింద్రాబాద్ క్లబ్, తిరుమల్ గిరి చౌరస్తా, తాడ్‌బంద్ చౌరస్తా, సెంటర్ పాయింట్, డై మండ్ పాయింట్, బోయిన్‌పల్లి చౌరస్తా, రసూల్‌పురా, బేగంపేట్ లలో ట్రాఫిక్ ఇబ్బందులు వుంటాయని గుర్తించారు. ఈ ప్రాంతాల గుండా రాకపోకలు సాగించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ చీఫ్ కోరారు.

**ట్రాఫిక్ మళ్లింపు వివరాలు**

1. బోయిన్‌పల్లి తాడ్‌బంద్ నుంచి టివోలి వైపు వచ్చే వాహనాలను బ్రూక్‌బాండ్, రాణీగంజ్ వైపు మళ్లిస్తారు. 2. సంగీత్ చౌరస్తా నుంచి బేగంపేట్ వచ్చే వాహనాలను వైఎంసిఎ నుంచి బాలంరాయి వైపు మళ్లిస్తారు.3. బేగంపేట్ నుంచి సంగీత్ చౌరస్తా వైపు వచ్చే వాహనాలను స్వీకార్ ఉపకార్ మీదుగా బాలంరాయి వైపు మళ్లిస్తారు. 4 కార్ఖానా నుంచి ప్యాట్నీ వైపు వచ్చే వాహనాలను క్లాక్ టవర్ వైపు మళ్లిస్తారు. 5. సికింద్రాబాద్ ఎస్‌బిహెచ్ నుంచి స్వీకార్ ఉపకార్ వైపు వచ్చే వాహనాలను వైఎంసిఎ వైపు మళ్లిస్తారు.6. ఆర్‌టిఎ తిరుమల్‌గిరి నుంచి ప్లాజా వైపు వచ్చే వాహనాలను బాలంరాయి వైపు మళ్లిస్తారు. 7. టివోలి చౌరస్తా నుంచి ప్లాజా వైపు వచ్చే మార్గాన్ని ఇరువైపులా మూసివేస్తారు. 8. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి బేగంపేట్ వైపు వచ్చే వాహనాలను పంజాగుట్ట నుంచి ఖైరతాబాద్ వైపు మళ్లిస్తారు.

# బైజూస్‌కు షాకిచ్చిన కోర్టు!

**వాషింగ్టన్, నవంబరు 10:** ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌కు మరో షాక్ తగిలింది. కంపెనీకి చెందిన ఓ యూనిట్‌ను రుణదాతల గ్రూప్ తమ అధీనంలోకి తీసుకోవడాన్ని డెలావెర్ ఛాన్స్‌రీ కోర్టు సమర్థించింది. బైజూస్ పలుసార్లు రుణ చెల్లింపు నిబంధనలను ఉల్లంఘించిందని నిర్ధారించింది. బైజూస్‌కు రెడ్‌వుడ్ ఇన్వెస్ట్‌మెంట్స్, సిల్వర్ పాయింట్ కేపిటల్ సహా మరికొన్ని సంస్థలు 1.2 బిలియన్ డాలర్ల రుణాన్ని అందచేశాయి. కానీ కొవిడ్ తర్వాత ఎడ్‌టెక్ బిజినెస్ దెబ్బ తినడంతో కష్టాల్లో కూరుకుపోయిన బైజూస్ వాయిదాలను సకాలంలో చెల్లించలేకపోయింది. ఇది రుణ ఎగవేతకు దారితీసింది. ఫలితంగా నిబంధనల ప్రకారం, రుణదాతలు ఎంపిక చేసిన టిమోతీ పోల్ అనే వ్యక్తి కంపెనీకి చెందిన 'బైజూస్ ఆల్ఫా'లో ఏకైక డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నియామకం రుణ షరతుల ప్రకారమే జరిగినట్లు తాజాగా కోర్టు తేల్చింది. ఆయన




నియామకాన్ని సవాల్ చేస్తూ బైజూస్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. రోజురోజుకీ బైజూస్ ఆర్థిక కష్టాలు పెరిగిపోతున్న నేపథ్యంలో 1.2 బిలియన్ డాలర్ల రుణాన్ని వసూలు చేసుకోవడం కోసం రుణదాతలు తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. ఈ క్రమంలో కంపెనీ రుణ అవసరాల నిమిత్తం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'స్పెషల్ పర్పస్ వెహికల్' బైజూస్ ఆల్ఫాను తమ ప్రయోజనాలను రక్షించేలా హోల్డింగ్ కంపెనీలా మార్చినట్లు రుణదాతల తరపు న్యాయవాది తెలిపారు. ఎడ్‌టెక్ కంపెనీని పూర్తిగా టేకోవర్ చేయడం తమ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు.

# చైనా బ్యాంకు ఐసిబిసిపై సైబర్ దాడి

**బీజింగ్, నవంబరు 10:** చైనాకు చెందిన అతిపెద్ద బ్యాంకు 'ఇండ స్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంకు ఆఫ్ చైనా లిమిటెడ్ (ఐసిబిసి)' వేరుచేయడం వల్లే ట్రేడ్‌లను నిలిపివేయాల్సి వచ్చిందని కంపెనీ వివరించింది. వీటిని తర్వాత ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సెటిల్ చేసినట్లు వెల్లడించింది. ఈ వారంలోనే ఈ ఘటన జరిగినట్లు తెలిపింది. న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీ తాజా సైబర్‌దాడిపై విచారణ చేపట్టినట్లు ఐసిబిసి వెల్లడించింది. అలాగే దర్యాప్తు సంస్థలకూ సమాచారం

అమెరికా యూనిట్‌పై సైబర్‌దాడి జరి ఇచ్చినట్లు తెలిపింది. కంపెనీ బ్యాంకింగ్, మెయిల్ సహా ఇతర ఏ వ్యవస్థలపై దాడి ప్రభావం లేదని స్పష్టం చేసింది. దీనిపై సంస్థ ఇంతకుమించి ఎలాంటి విషయాలను బహిర్గతం




గింది. దీంతో ఈ సంస్థ కొన్ని యూఎస్ ట్రెజరీ ట్రేడ్‌లను నిర్వహించలేక పోయింది. దాడి ప్రభావం మరింత విస్తరించకుండా కొన్ని వ్యవస్థలను చేయలేదు. అయితే రష్యన్ మాట్లాడే ర్యాన్సమ్‌వేర్ సిండికేట్ అయిన లాక్‌బిట్ గ్రూప్ ఈ దాడి వెనకాల ఉన్నట్లు కొన్ని నివేదికలు వెల్లడించాయి. పాత సోవియట్ యూనియన్‌లో లేని దేశాలపై ఈ గ్రూప్ సైబర్ దాడులకు పాల్పడుతుంటుందని తెలిపాయి. 2019 నుంచి ఇది క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు వేలాది సంస్థలపై ఇది సైబర్‌దాడులకు పాల్పడ్డట్లు తెలుస్తోంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల మధ్య ఉదయం నష్టాలతో ప్రారంభించిన సూచీలు చివరలో ఒక్కసారిగా వచ్చిన కొనుగోళ్ల మద్దతు లభించడంతో లాభాల్లో ముగిసాయి. రాబోయే రోజుల్లో మరిన్ని రేట్ల పెంపులు తప్పకపోవచ్చని అమెరికా ఫెడ్ చైర్మన్ పావెల్ చేసిన వ్యాఖ్యలతో పాటు రూపాయి బల హీనతలు కూడా సూచీలపై ప్రతికూల ప్రభావం చూపాయి. చివరికి సెన్సెక్స్ 72.48 పాయింట్లు పెరిగి 64,904.68 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 30.05 పాయింట్లు పెరిగి 19,425.35 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్, టిసిఎస్, విప్రో, ఏసియన్ పెయింట్స్, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో హిండాల్కో ఇండస్ట్రీస్ ఏకీకృత ఆదాయం వార్షిక ప్రాతిపదికన 3.6 శాతం తగ్గి రూ.54,169 కోట్లకు చేరింది. ఏకీకృత లాభం 0.4శాతం తగ్గి రూ.2,196 కోట్లుగా నమోదైంది. కంపెనీ షేరు శుక్రవారం 0.71 శాతం నష్టపోయి రూ.481 వద్ద నిలిచింది.



# ఎం అండ్ ఎం లాభం రూ.3,451 కోట్లు

# వాణిజ్యం

**ముంబై, నవంబరు 10:** మహీంద్రా అండ్ మహీంద్రా శుక్రవారం తన రెండవ త్రైమాసికం ఫలితాలు విడుదల చేసింది. రూ.3,451.88 కోట్ల స్టాండ్‌లోన్ నికర లాభాన్ని నివేదించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో రూ.2,068 కోట్ల నుంచి 66.9శాతం తీవ్ర వృద్ధిని నమోదు చేసింది. 2024లో కార్యకలాపాల ద్వారా ఆటోమొబైల్ మేజర్ స్వతంత్ర రాబడి 15.7శాతం పెరిగి రూ.21,010.13 కోట్ల నుంచి రూ.24,చ309.89 కోట్లకు చేరుకుంది. ఆపరేటింగ్ స్థాయిలో సెప్టెంబర్ 2023తో ముగిసిన త్రైమాసికంలో వడ్డీ, పన్ను, తరుగుదల, రుణ విమోచనకు ముందు ఆదాయాలు 20శాతం పెరిగి రూ.2,443 కోట్ల నుంచి రూ.2,935 కోట్లకు చేరింది. ఎబిటా మార్జిన్ 11.6శాతం నుంచి 12.1శాతానికి పెరిగింది. ఏకీకృత ప్రాతిపదికన మహీంద్రా అండ్ మహీంద్రా ఆదాయం 15శాతం పెరిగి 34,436కోట్లకు చేరుకుంది. నికర లాభం 6శాతం పెరిగి రూ.2,348కోట్లకు చేరుకుంది. రెండవ త్రైమాసికంలో ఆటో, ఫార్మ్, సర్వీసెస్ అంతటా నిర్వహణ పనితీరు బలంగా ఉంది. ఆటో వేగంగా వృద్ధి చెంది దాని నిర్వహణ లాభాలను రెట్టింపు చేసింది. కఠినమైన మార్కెట్ పరిస్థితులు ఉన్నప్పటికీ వ్యవసాయం నిలకడగా కొనసాగుతోంది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో ఆటోమోటివ్ సెగ్మెంట్ సంవత్సరానికి 22శాతం విలువైన ఆదాయ వృద్ధిని సాధించి రూ.18,405.46 కోట్లకు చేరుకుంది. సెగ్మెంట్ లాభం రూ.883.11 కోట్ల నుంచి 88శాతం పెరిగి రూ.1,662.35 కోట్లకు చేరుకుంది. ఆటో సెగ్మెంట్ 18శాతం వృద్ధితో 22.078 యూనిట్ల వద్ద అత్యధిక త్రైమాసిక వాల్యూమ్‌లను నమోదు చేసింది. ట్రాక్టర్ మార్కెట్ వాటా 150 బిపిఎస్ పెరిగి 41.6శాతానికి చేరుకుంది. ఇది ఒక దశాబ్దంలో దాని అత్యధిక రెండవ త్రైమాసిక మార్కెట్ వాటాగా ఉంది. 'మేము బలమైన హెచ్1 ఎఫ్24 ఆపరేటింగ్ పనితీరును ఇపిఎస్‌తో రూ.52.4కి అందించాము. 18శాతం పెరిగింది. మా మూలధన కేటాయింపు చర్యల ద్వారా కార్యాచరణ కొలమానాలు మరియు విలువ సృష్టిపై దృష్టిసారించాం. మేము 18శాతం కంటే ఎక్కువ ఆర్ఒఇని అందించడం కొనసాగిస్తునాం' అని మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మనోజ్ భట్ అన్నారు. రెండవ త్రైమాసికంలో ఆటో, ఫార్మ్, సర్వీసెస్‌లో నిర్వహణ పనితీరు పటిష్టంగా ఉందని మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సిఇఒ డాక్టర్ అనీష్ షా తెలిపారు. ఆర్థిక ఫలితాలు విశ్లేషకుల అంచనాలను మించిపోయాయి. ఐదు బ్రోకరేజ్ సంస్థల సగటు అంచనా ప్రకారం కంపెనీ పిఎటి సంవత్సరానికి 37 శాతం పెరిగి రూ.2,844 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు.

# పవన్ ముంజాల్ ఆస్తులు జప్తు

**న్యూఢిల్లీ, నవంబరు 10:** ప్రముఖ వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ ముంజాల్‌కు చెందిన రూ.24.95 కోట్ల విలువ చేసే ఆస్తులను జప్తు చేసినట్లు ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ తెలిపింది. ఆయనపై నమోదైన మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగానే ఈ చర్యలు చేపట్టినట్లు శుక్రవారం వెల్లడించింది. భారత్ నుంచి విదేశీకరెన్సీని అక్రమంగా తరలించారంటూ పవన్‌ముంజాల్ సహా మరికొందరిపై 'డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్' ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగానే దర్యాప్తు చేపట్టినట్లు ఇడి తెలిపింది. 54 కోట్ల విలువ చేసే విదేశీ కరెన్సీని పవన్ ముంజాల్ భారత్ నుంచి బయటకు తరలించారని డిఆర్ఐ తమ ఫిర్యాదులో ఆరోపించింది. దీనిపై దర్యాప్తు జరపగా పవన్ ముంజాల్ ఈ కరెన్సీని ఇతరుల పేరు మీద జారీచేసి, తర్వాత దాన్ని ఆయన విదేశాల్లో తన వ్యక్తిగత ఖర్చులకు వాడుకున్నట్లు ఇడి తెలిపింది. ఈ విదేశీ నిధులను ఓ ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ తమ ఉద్యోగుల పేరు మీద వివిధ డీలర్లనుంచి విత్‌డ్రాచేసినట్లు పేర్కొంది. సదరుకంపెనీ ఈమొత్తాన్ని పవన్ ముంజాల్ రిలేషన్‌షిప్ మేనేజర్‌కు ఇచ్చినట్లు తెలిపింది. ఆయన దీన్ని పలు బిజినెస్ ట్రిప్పుల్లో విదేశాలకు వెళ్లినప్పుడు సీక్రెట్‌గా తీసుకెళ్లినట్లు వివరించింది. రెమిటెన్స్ స్కీమ్ ప్రకారం ఒక వ్యక్తి ఒక యేడాదిలో 2.5 లక్షల డాలర్లు మాత్రమే తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది.

# ఉద్యోగులకు ఇపిఎఫ్ఒ గుడ్‌న్యూస్

**ముంబై, నవంబరు 10:** ఉద్యోగ భవిష్యనిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) ఉద్యోగులకుగుడ్‌న్యూస్ అందించింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పిఎఫ్ నిల్వలపై వడ్డీ మొత్తానికి పిఎఫ్ ఖాతాదారుల ఖాతాల్లో జమ చేస్తోంది. ఇప్పటికే కొందరి ఖాతాల్లో వడ్డీ మొత్తాలు జమఅవ్వగా, ఇంకా పలువురి ఖాతాల్లో జమకావాల్సి ఉంది. అకౌంట్లలో కనిపించడానికి కాస్త సమయం పడుతుందని ఇపిఎఫ్ఒ ఓ ఎక్స్ యూజర్‌కు ఇచ్చిన సమాధానంలో పేర్కొంది. 2022-23ఆర్థిక సంవత్సరానికి ఇపిఎఫ్ నిల్వలపై 8.15 శాతం వడ్డీ చెల్లించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో ఇపిఎఫ్ఒ వడ్డీని ఆయా ఖాతాల్లో జమ చేస్తోంది. ఇపిఎఫ్ వడ్డీ మొత్తం జమా అయ్యిందో లేదో ఇపిఎఫ్ఒ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు. ఇపిఎఫ్ఒ వెబ్‌సైట్‌లో సర్వీసెస్ విభాగంలోకి వెళ్లి 'ఫర్ ఎంప్లాయీస్' సెక్షన్ ఎంచుకోవాలి. అందులో మెంబర్ పాస్‌బుక్‌ను ఎంచుకోవాలి. తర్వాత లాగిన్‌పేజీలో యుఎఎన్, పాస్‌వర్డ్‌తో లాగిన్ అవ్వడం ద్వారా ఇపిఎఫ్ బ్యాలెన్స్‌ను చెక్ చేసుకోవచ్చు. కేంద్రం తీసుకొచ్చిన ఉమాంగ్ యాప్ ద్వారా కూడా పిఎఫ్ వడ్డీ మొత్తం జమ అయ్యిందో లేదో చూసుకోవచ్చు. ఉమాంగ్ యాప్‌లో ఇపిఎఫ్ సెక్షన్‌లోకి వెళ్లి వ్యూ పాస్‌బుక్ ఆప్షన్ ఎంచుకోవాలి. ఆ తర్వాత యుఎఎన్ నంబర్ ఎంటర్ చేసి గెట్ ఒటిపి ఆప్షన్ ఎంచుకోవాలి. తర్వాత మొబైల్ నంబర్‌కు వచ్చే ఒటిపిని ఎంటర్ చేయాలి. అప్పుడు ఇపిఎఫ్ అకౌంట్ వివరాలు కనిపిస్తాయి. కావాలంటే ఇ-పాస్ బుక్‌ను పిడిఎఫ్ రూపంలో డౌన్ లోడ్ కూడా చేసుకోవచ్చు.

# క్షీణించిన భారత్ రూపాయి

**న్యూఢిల్లీ, నవంబరు 10:** భారత రూపాయి రికార్డుస్థాయిలో పడిపోయింది. యుఎస్ ట్రెజరీ దిగుబడుల పెరుగుదల మధ్య ఆసియా దేశాల మార్కెట్ల బలహీనతతో యుఎస్ డాలర్‌తో పోలిస్తే భారత్ రూపాయి రికార్డు స్థాయికి పడిపోయింది. స్థానిక కరెన్సీ దాని మునుపటి ముగింపు 83.28తో పోలిస్తే డాలర్‌కి జీవితకాల కనిష్టస్థాయి 83.3050కి చేరుకుంది. రూపాయి శుక్రవారం సెషన్ ఫ్లాట్‌గా 83.28 వద్ద ప్రారంభమైంది. రూపాయి గతంలో జీవిత కాల కనిష్టస్థాయి 83.2950 ఆరు కరెన్సీల బుట్టకు వ్యతిరేకంగా గ్రీన్‌బ్యాక్ బలాన్ని అంచనా వేసే డాలర్ ఇండెక్స్ 0.02శాతం తగ్గి 105.89 వద్ద ట్రేడవుతోంది. గురువారం అమెరికా కరెన్సీతో రూపాయి ఒక పైసలు తగ్గి 83.28 వద్ద ముగిసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.